

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక

పోలీసు అమరవీరుల

హైదరాబాద్ | సోమవారం 21 | అక్టోబర్- 2024 దినోత్సవ ప్రత్యేకం 14

పోలీసు అమర వీరుల త్యాగాలు అజరామరం

వారికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది-హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. దేశవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, 21 అక్టోబర్, 1959 లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద పొరుగు దేశం సేనల ఆకస్మిక దాడిలో ప్రాణాలు అర్పించిన పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల స్మారకార్థం దేశవ్యాప్తంగా పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సంస్మరణ దినోత్సవాన్ని పోలీసు పతాక దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారన్నారు. నగరంలో పోలీసుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసు సిబ్బందికి, కుటుంబ ఆరోగ్య పరీక్షల శిబిరాలతోపాటు తదితర అనేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీస్ అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని



విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, వివిధ స్థాయిలోని పోలీస్ అధికారులకు సైతం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు, ఉర్దూ భాషల్లో వ్యాస రచన పోటీలుంటాయన్నారు.

పోలీస్ ఫ్లాగ్ డే పేరుతో సంస్మరణ దినోత్సవాలు ప్రజలముందుకు పోలీసుల సేవలు

పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ ఫ్లాగ్ డే పేరుతో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని గోషా మహల్ స్టేడియంలో 21, (నేడు) పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌ను నిర్వహిస్తున్నారు. పోలీసుల సేవలు, వారి విధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తారు. ఈ నెల 21 నుంచి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే పేరుతో సంస్మరణ దినోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ పది రోజులలో పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు, విధినిర్వహణలో వారు ఎదుర్కొంటున్నసమస్యలు, పోలీసులనుండి ప్రజలు మరే ఇతర సేవలను ఆశిస్తున్నారో తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. రాష్ట్రంలోని ప్రతీ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి, పోలీస్ శాఖ చేస్తున్న కృషిని, సేవలను యువతకు, పౌరులకు తెలియజేస్తారు.

ఏ కష్టం వచ్చినా ముందుగా వచ్చేది పోలీసే

పోలీస్ స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుందని ప్రజలు భావిస్తారు

- జాతి సేవకు పునరంకితం కావాలి
- రాచకొండ సీపీ, ఐజీ సుధీర్‌బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (అక్టోబర్ 21, 2022) సందర్భంగా అమరవీరుల సేవలను స్మరిస్తూ రాచకొండ సీపీ, ఐజీ సుధీర్‌బాబు మాట్లాడారు. 'పోలీసులు జాతి సేవకు పునరంకితం కావాలి. సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల భవిష్యత్తు మంచి కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసుల త్యాగాలను నిత్యం స్మరించుకోవడం అందరి బాధ్యత. దేశ భద్రత చూసుకునే బాధ్యత సైనికులదైతే, దేశంలోని అంతర్గత భద్రత చూసుకునే బాధ్యత పోలీసులదే. సమాజంలో ఎవరికి ఏ కష్టం, నష్టం, వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడేందుకు తన ప్రాణాలను సైతం పణంగా పెడతానని ప్రతి పోలీస్ విధుల్లో చేరినప్పుడే ప్రమాణం చేస్తారు. పోలీస్ స్టేషన్‌కి



వెళ్తే న్యాయం జరుగుతుందని ప్రజలు భావిస్తారు. అందుకు తగ్గట్టుగానే విధులు నిర్వర్తించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందిన వారున్నారు. ప్రజలకు పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం కలిగే విధంగా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజల కోసం చేస్తున్న కృషి అమోఘం. పోలీసుల అత్యున్నత త్యాగాలను ప్రజలు గుర్తించాలి, సమాజాన్ని నేరరహితంగా ఉంచేందుకు పౌరులు సహకరించాలి' సీపీ కోరారు. ప్రతి ఏటా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలీసు పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్‌లో పోలీసు పతాక దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల తరహాలోనే 2024 అక్టోబరు 21 నుండి పోలీసులు, విద్యార్థులకు వివిధ సామాజిక అంశాల మీద ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు, పోలీసు సంబంధిత అంశాలతో షార్ట్ ఫిల్మ్ పోటీలు, ఆన్‌లైన్ ఫోటోగ్రఫీ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమీషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పౌరులు చురుకుగా పాల్గొనాలని సీపీ సూచించారు. పోటీలకు సంబంధించిన వివరాలను రాచకొండ సోషల్ మీడియా అకౌంట్లలో అందుబాటులో ఉంచనున్నట్లు, ఎంట్రీలను పంపడానికి ఈ నెల 27 ఆఖరి తారీఖుగా పేర్కొన్నారు.

పోలీస్... సలామ్

- 16వేల అడుగుల ఎత్తు .. రక్తం గడ్డకట్టే మంచు పర్వతాలు
- దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాటం
- నేడే పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ (రత్నాకర్)

16వేల అడుగుల ఎత్తున .. రక్తం గడ్డకట్టే మంచు పర్వతాలల్లో సైతం విధులు నిర్వహిస్తూ సేవలో తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అధికారులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21. వారి త్యాగాలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం ఈ రోజును జాతీయ పోలీస్ సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటారు. భారత్ చైనా సరిహద్దులో ఉన్న లడక్‌లోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో 16వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల వద్ద, కేంద్ర రిజర్వు పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్) సరిహద్దు రక్షణలో ఉన్నారు. 1959, అక్టోబరు 21న విపరీతమైన చలిలో పది మంది సీ.ఆర్.పీ.ఎఫ్ పోలీసులు విధులు నిర్వహి స్తుండగా, చైనాకు చెందిన సైనికులు భారీ సంఖ్యలో మన దేశ



సరిహద్దులోకి చొచ్చుకు వచ్చారు. వారిని ఈ పది మంది పోలీసులు ధైర్యంతో ఎదిరించి, చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం అసువులు బాశారు. భారత దేశ రక్షణ కోసం పోలీసులు ప్రాణాలు వదిలిన తొలి సంఘటన అది. ఆ తర్వాత చైనా చివరకు నవంబర్ 13, 1959న 10మంది భారతీయ అమరవీరుల



మృతదేహాలను తిరిగి ఇచ్చేసింది. అమరులైన వారిని హాట్ స్ప్రింగ్స్‌లో పోలీస్ గౌరవాలతో దహనం చేశారు. ఆ తర్వాత అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశమై 'అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా' పాటించాలని నిర్ణయించారు. ఆనాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. అమర పోలీసుల వీర త్యాగాన్ని స్మరించుకుని, వారి కుటుంబాలకు సానుభూతినీ, సహకారాన్ని ప్రకటించి, వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నారు.

నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా..

సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతఅత్వంలో 21 మంది సభ్యుల బఅందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది.

ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బఅందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

ప్రాణాలను సైతం

లెక్క చేయకుండా..

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకవైపు ఆధునీకరణ దిశగా పోలీసింగ్‌లో సరికొత్త విధానాలు ఉపయోగించుకుంటూ మెరుగైన సేవలను పౌరులకు అందిస్తూనే మరో వైపు సరికొత్త ఆలోచనలతో నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను మరింత సమర్థవంతంగా అణచివేసేందుకు పోలీస్ శాఖ నిర్విరామకృషి చేస్తోంది. ఈ ప్రయాణంలో పోలీసులు వారి ప్రాణాలను లెక్క చేయకుండా, తమ కుటుంబ సభ్యుల భవి ష్యత్తు ఆలోచించకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా నిర్విరామంగా విధులు చేపడుతున్నారు. విధులు నిర్వర్తిస్తు పోరాడుతూ అసువులు బాసిన అమర పోలీసులకు హైదరాబాద్ యావత్తు ప్రజానీకం నివాళులు అర్పిస్తోంది. ప్రజల భద్రత, శాంతి పరిరక్షణ కై నిస్వార్థ సేవలందించిన ఈ అమర



పోలీసులకు మొత్తం దేశ ప్రజలు అక్టోబర్ 21 న నివాళులు అర్పిస్తున్నారు.

మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు నూతన భవనం ఎప్పుడు



● 150 సంవత్సరాల చరిత్ర

నవతెలంగాణ కంటోన్మెంట్

రాష్ట్రాలు, ప్రభుత్వాలు మారిన మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ దశతిరగటం లేదు.. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు నిర్మాణం చేసినప్పటికీ మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కి ఇప్పటివరకు ఆదనాతిక భావన లేకపోవడం గమనార్హం. నార్త్ జోన్ పోలీస్ కాకుండా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల కంటే ముందు నుండి మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏర్పాటైయింది. 1877లో బ్రిటిష్ కాలంలో ఈ పోలీస్ స్టేషన్ నిర్మించబడింది. అప్పటినుండి ఇప్పటివరకు మారేడ్‌పల్లి పోలీసులు ఇదే భవనంలో విధులు భవనంలో విధులు నిర్వహిస్తున్నారు.. నగరంలో ఉన్న పోలీస్ స్టేషన్ అన్నిట్లో అతి పురాతనమైనది ఈ మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ బ్రిటిష్ కాలంలో ఈ స్టేషన్ భవనం నిర్మాణమైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత హైదరాబాద్ అనేక పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు నిర్మాణమైనప్పటికీ కంటోన్మెంట్ నియోజకవర్గం లోని మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇప్పటివరకు నూతన భవనం నోచుకోవటం లేదు చాలీచాలని అరకొర సౌకర్యాలతో పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. కనీసం పోలీసులు సిబ్బంది వాహనాలు పెట్టుకునేందుకు కూడా స్థలం లేదు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అధికారులు ఇబ్బందులు ఇంతా అంతా కాదు అయినప్పటికీ పరిస్థితులను తట్టుకుంటూ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారంటే గర్వించదగ్గ విషయం. తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోని మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన భవనం నిర్మాణం చేపట్టాల్సిన పరిస్థితి ఉంది. దాదాపు 155 సంవత్సరాల ఈ పురాతన కూలిపోయిన పరిస్థితులు లేకపోలేదు.



ప్రపంచమంతా నిద్రపోయిన మేల్కొని ఉండే

ఒకే ఒక్కడు పోలీస్





- నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం
- ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు గౌరవం చూపడం మనందరి బాధ్యత
- సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు సాయం కోరేది పోలీసులనే
- ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల వీధులు భిన్నం
- అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న విధులను మరువని పోలీసులు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీస్ మేల్కొని, శాంతి, భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు.ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ, పబ్బాలను మరిచి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు గౌరవం చూపించడం మనందరి బాధ్యత, పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడానికి ప్రధాన ఉద్దేశం.

పోలీస్ విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది.ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయ్యేది కాదని, 24 గంటల ఉద్యోగం ఒక పోలీస్ ఉద్యోగమేనని, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో, వేళల్లో పోలీసులే ముందుంటారు.సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను రక్షించేది పోలీసులే, శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీస్ కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. నిద్రాహారాలు మానీ డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు ఇటు సమాజానికి చిన్న చూపే, సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు ఇలా ఎన్నో సమస్యల ను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్న ఎవరు గుర్తించడం లేదని చాలా మంది పోలీసులు వాపోతున్నారు. పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు భిన్నం

పోలీసులకు పని గంటలతో సంబంధం ఉండదు, నిత్యం అప్రమత్తంగా ఉండవలసిందే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలి యక ప్రతిక్షణం ఆలోచించాల్సిందే

దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోలీసులు అందరినీ పరిగణలోకి తీసుకుంటే 70 శాతం మంది తలనొప్పి, బీపీ, మధుమేహం, మెడ, వెన్ను నొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. హోంగార్డ్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ళ పరిస్థితి మరి దారుణం. డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పని చేయవలసిందే, బందోబస్తు డ్యూటీల్లో పాల్గొనే వారి పరిస్థితి మరి దారుణం, సిబ్బంది కొరత కారణంగా సెలవులు మంజూరు కాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రోజు 40 మంది సిబ్బంది అనారోగ్యంతోనే విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది అనారోగ్యకర వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం వారికి అదనపు వేతనం చెల్లిస్తున్న సరైన ఆరోగ్య పరీక్షలు లేని కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు.ఇన్ని సమస్యల మధ్య సమాజానికి ఇంత సేవా చేస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత.











ప్రజల భద్రతే ధ్యేయంగా పని చేసేది

పోలీస్ శాఖ మాత్రమే

● నారాయణగూడ సీఐ యు.చంద్రశేఖర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

24 గంటలు ప్రజల భద్రతే ధ్యేయంగా పని చేసేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమేనని, అట్టి విషయాన్ని ప్రజలు గుర్తెరిగి పోలీసులకు, మన దేశ సైనికుల వలే గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణగూడ పోలీస్ స్టేషన్ సీఐ యు.చంద్రశేఖర్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని ఆయన నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల ఆస్తి, ప్రాణ, మాన రక్షణ కోసం పని చేసే ఒకే ఒక్క వ్యవస్థ పోలీస్ శాఖ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. తమ ఆరోగ్యం లెక్క చేయకుండా కుటుంబం, భార్య పిల్లలను వదిలి సమాజ రక్షణ కోసం రాత్రనక, పగలనకా అనేక సేవలందిస్తూ తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు ఇదేనా జోహార్లు అని తెలిపారు. సమాజం నిద్రలో ఉండగా ప్రజల కోసం మేల్కొని ఉండే ఏకైక ఉద్యోగి పోలీస్ అని తెలిపారు. విధి నిర్వహణలో శత్రువులతో పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను ప్రజలు, దేశ సంరక్షణ కోసం త్యాగం చేయటంలో ఒక తెలియని అనుభూతి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటూ వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.

ట్రాఫిక్ నియమ నిబంధనలు

ప్రతి ఒక్కరూ పాటించాలి

● అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మద్యం సేవించి వాహనాలు డ్రైవ్ చేస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తప్పవని ట్రాఫిక్, మోటార్ వాహన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రవికుమార్ అన్నారు. అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. అత్యవసర ఫోన్ వస్తే తమ వాహనాలను పక్కకు నిలుపుకొని ఎవరికి ఇబ్బంది లేకుండా సెల్ ఫోన్ మాట్లాడాలని, డ్రైవ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడితే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి పట్టుపడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. వాహనదారులు బాధ్యతతో వాహనాల ధ్రువ పత్రాలు వాహన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఆర్సీ వెంట ఉంచుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
పోలీసు అమరవీరుల దినోత్సవ ప్రత్యేకం 4
హైదరాబాద్ సోమవారం 21 అక్టోబర్- 2024

ప్రజల కోసం జీవించి, మరణించే

పోలీసులకు గౌరవం చూపడం మనందరి బాధ్యత



- నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం
- ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు భిన్నం
- అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న విధులను మరువని పోలీసులు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు గౌరవం చూపడం మనందరి బాధ్యత.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీస్ మేల్కొని, శాంతి, భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు.ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ, పబ్బాలను మరిచి, ప్రజల కోసం జీవించి, తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించే ఒకే ఒక వ్యక్తి పోలీస్.పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడానికి ప్రధాన ఉద్దేశం. పోలీస్ విధి నిర్వహణ చాలా శ్రమతో కూడు కున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయ్యేది కాదని, 24 గంటల ఉద్యోగం ఒక పోలీస్ ఉద్యోగమేనని, పోలీసులు లేని సమాజాన్ని ఊహించు కోలేం, ప్రతిఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో, వేళల్లో పోలీసులే ముందుంటారు.సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతిఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను రక్షించేది పోలీసులే.శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీస్ కర్తవ్యం.అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. నిద్రాహారాలు మానీ డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్న చూపే, సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో చీత్కారాలు ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు.అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్న ఎవరు గుర్తించడం లేదని చాలా మంది పోలీసులు వాపోతున్నారు.పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు.

ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పోలీసులు

పోలీసులకు పని గంటలతో సంబంధం ఉండదు, నిత్యం అప్రమత్తంగా ఉండవలసిందే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించవలసిందే దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోలీసులు అందరినీ పరిగణలోకి తీసుకుంటే 70 శాతం మంది తల నొప్పి, బీపీ, మధుమేహం, మెడ, వెన్ను నొప్పి ఇలా ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. హెూంగార్డ్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ళ పరిస్థితి మరి దారుణం. డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే బందోబస్తు డ్యూటీల్లో పాల్గొనే వారి పరిస్థితి మరి దారుణం, సిబ్బంది కొరత కారణంగా సెలవులు మంజూరు కాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రోజు 40 మంది సిబ్బంది అనారోగ్యంతోనే విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది అనారోగ్యకర వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నందున వారికి అదనపు వేతనం చెల్లిస్తున్న సరైన ఆరోగ్య పరీక్షలు లేని కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్ని సమస్యల మధ్య సేవా చేస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత.

పోలీసు అమరవీరులకు జోహార్లు

- నేడు పోలీసు అమరవీరుల దినోత్సవం

నవతెలంగాణ-మెహదీపట్నం

శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోలీసులు విధులు నిర్వర్తిస్తుంటారు. తమ విధి నిర్వహణలో వారు ఎన్నో కష్టనష్టాలు అటుపోట్లు ఎదుర్కొంటారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మాత్రం మేల్కొని ఉండి ఎండ, వాన, చలి, పగలు రాత్రి అనే తేడా లేకుండా శాంతి శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తారు. ప్రజల కోసం జీవించి ప్రజల కోసం మరణించే పోలీసుల త్యాగాన్ని గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తమ విధి నిర్వహణ లో భాగంగా తీవ్రవాదం, ఉగ్రవాదం, సమాజంలోని అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటాలలో ఎంతో మంది పోలీసులు, పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. అలా అమరులైన పోలీసుల త్యాగనిరతిని స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించడం, పోలీసులు, పోలీసు ఉద్యోగానికి రాబోతున్న వారిలో నూతన ఉత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీస్ అమరవీరుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం.

అక్టోబర్ 21, దేశంలోని అన్ని పోలీసు విభాగాలకు ఎంతో ముఖ్యమైన రోజు. ఈరోజును పోలీస్ అమరవీరుల దినోత్సవంగా పోలీసుల త్యాగాలను స్మరించుకునే రోజు. సముద్ర మట్టా నికి 16 వేల అడుగుల ఎత్తులో ఉన్నటువంటి ఆక్సాయ్ చిన్ ప్రాంతంలోని రక్తం గడ్డకట్టించే మంచు పర్వతాలు మధ్యన ఉండే ఒక వేడి నీటి బుగ్గ పోలీసు అమరవీరుల త్యాగానికి గుర్తుగా నిలిచి ఉంది. అది 1959 అక్టోబర్ 20, ఆరోజు ఇండియా చైనా సరిహద్దు ప్రాంతంలో లడక్ ప్రాంతంలో సిఆర్పిఎఫ్ మూడవ బెటాలియన్‌కు చెందిన మూడు యూనిట్ల పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. సముద్ర మట్టానికి 16 అడుగుల ఎత్తులో ఆక్సైచిన్ ప్రాంతంలోని రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన వారు విధులు నిర్వహిస్తున్నారు. సరిహద్దు ప్రాంతంలోని చైనా సైన్యం కదలికలపై ఒక కన్నేసి ఉంచడం కోసం వారిని ప్రత్యేకంగా నియమించారు. అప్పటికి ఇంకా సరిహద్దు భద్రతా దళం, ఇండోటి బేట్ సరిహద్దు భద్రత దళాలు ఏర్పడలేదు. సరిహద్దుల్లోని గస్తీని సిఆర్పిఎఫ్ దళాలే నిర్వహించేవి. అప్పటికే సరిహద్దుల్లో భారత చైనా మధ్యన ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. కాగా ఆరోజు గస్తీకి వెళ్లిన మూడు యూనిట్లలో రెండు యూనిట్లు తిరిగి వచ్చాయి. కానీ ఒక యూనిట్ మాత్రం తిరిగి రాలేదు. దాంతో ఆ యూనిట్‌ను వెతకడానికి డిప్యూటీ కమాండెంట్ కరమ్ సింగ్ నాయకత్వంలో ఇంటెలిజెన్స్ బ్యూరో, సిఆర్పిఎఫ్ దళాలతో కూడిన 20 మంది సభ్యులతో ఒక యూనిట్ బయలుదేరింది. వారు మంచు పర్వతాల మధ్యలోని వేడి నీటి బుగ్గ ప్రాంతానికి రాగానే సమీపంలోని చైనా సైనికులు అప్రమత్తంగా లేని భారతీయ జవాన్లపై కాల్పులు జరిపి గ్రనైట్లు విసిరినారు. దీంతో వారు చైనా సైనికులకు ఎదురొడ్డి పోరాటం జరిపారు. ఆ ఘర్షణలో పదిమంది పోలీసులు చనిపోయారు. ఏడుగురు పోలీసులను చైనా సైనికులు బందీలుగా పట్టుకున్నారు. ముగ్గురు సభ్యులు అక్కడి నుండి తప్పించుకున్నారు. మూడు వారాల తర్వాత చైనా సైన్యం భారతీయ పోలీసుల మృతదేహాలను అప్పగించింది. ఆ అమరవీరుల మృతదేహాలకు ఆ వేడి నీటి బుగ్గ ప్రాంతం లోనే అంత్యక్రియలు నిర్వహించారు. ఆరోజు భారతీయ పోలీసులు చైనా సైనికులతో జరిపిన వీరోచిత పోరాటానికి ఆ వేడి నీటి బుగ్గ ప్రాంతం సాక్ష్యంగా నిలిచింది. ఆ వేడి నీటి బుగ్గ భారతీయ జవాన్ల రక్తంతో తడిసి నెత్తుటి బుగ్గగా మారి ఒక పవిత్ర స్థలంగా రూపుదిద్దుకుంది. ఈ సంఘటన తర్వాత 1960వ సంవత్సరం జనవరి నెలలో దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ సమావేశంలో అక్టోబర్ 21ని పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పోలీసులు మృతి చెందిన ఆక్సయ్ చిన్ వేడి నీటీ బుగ్గ ప్రాంతంలో ఒక స్మారక కట్టడాన్ని నిర్మించారు. ఆ తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులతో ఏర్పడిన బృందం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న ఆ ప్రాంతాన్ని



అధిరోహించి, ఆ వేడినీటి బుగ్గ ప్రాంతాన్ని చేరుకొని అక్కడ అమరులైన పోలీసుల గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళులు అర్పించడం సాంప్రదాయంగా మారింది.

-పులి కంటి మల్లికార్జున్

పోలీసుల్లేని సమాజాన్ని ఊహించుకోలేం

- భద్రత, సమాజ పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం
- వ్యక్తిగత కార్యక్రమాలు, శుభకార్యాలు, పండుగలను వదులుకుని జనం కోసం పని
- నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం

నవతెలంగాణ-సిటీబ్యూరో

విధుల నిర్వహణలో వారి సేవలు ఎనలేనివి జనంకోసం ప్రాణాలర్పించిన వారి త్యాగాలు మరువలేనివి. నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా మరోసారి సేవలను. త్యాగాలను గుర్తుచేసుకొని అమర వీరులైన పోలీసులకు నివాళులర్పించాల్సిన సందర్భమిది. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మెక్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, వేగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండలను, వివిధ శుభకార్యాలను కూడా వదులుకొని ప్రజలకోసం విధుల్లో ఉంటారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తారు. ప్రజల కోసం పోలీసు చేస్తున్న సేవలకు, గాంపట్ల సానుభలి గౌరవం చూపించడం మనందరి బాధ్యత పోలీసులుగా బాధ్య త నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహ ణలో నూతనోత్తేజాన్ని స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్కరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం వీరోచితంగా పోరాడి... అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినోత్సవం 1900 చైనా మరాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు అది. అక్టోబర్ 21వ బర్దాల్లో గల హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో చైనా సైన్యం ఆభస్మిక దాడికి దిగింది.ఈ సమరంలో పది మంది సీఆర్పీఎఫ్ జవాను వీరోచితంగా పోరాడి అమరులయ్యా రు. సరిహద్దులో శాపలాగా ఉన్న ఇవాదుల త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నాం.

ఇతర ఉద్యోగుల్లా పరిమితమైంది కాదు

పోలీసు విధులు ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైనవి కావు. పోలీసు ఉద్యోగమంటే ఇరవై నాలుగు గంటలు పనిచేయాల్సి ఉంటుంది. వారి భాధ్యత ఎంతో గొప్పది. ఏ ఆపద వచ్చినా జనం ఆశ్రయించేది పోలీసులనే ప్రభుత్వం అంటే కూడా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే పోలీస్ అంటే.. ఓ ధైర్యం, పోలీస్ అంటే ఓ భరోసా.. పోలీస్ అంటే నమ్మకం ఏ ఆపద వచ్చినా పోలీసులు ఉన్నారనే నమ్మకం, ధైర్యం మనన్ని నడిపిస్తోంది. సిటీలోఅర్ధరాత్రిపూట కూడా ధైర్యంగా తిరగలుగుతున్నామంటే. ఉద్యోగాలకు, పనులకు వెళ్లి దర్జాగా ఇంటికి చేరుతున్నామంటే పోలీసులు ఉండటంవల్లే, వారు ఉన్నారన్న ధైర్యతోనే.. గొడవలు. దౌర్జన్యాలు పెచ్చరిల్లినా పోలీస్ రంగంలోకి దిగిండంటే అంతా పరార్. అందుకే ఓ పోలీసున్నా నీకు సలాం అంటోంది ఈ సమాజం. ఓ సీవీ ఆనంద్, ఓ మహేశ్ భగవత్, స్టీఫెన్ రవీంద్ర వంటి మెరికల్లాంటి

నిజాయితీగల పోలీస్ కమిషనర్లు, పోలీసుల కావాలి

అన్ని పరిస్థితుల్లోనూ, అన్ని వేళల్లోనూ క్రిములే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ, ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులే.

శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.

అనారోగ్యాలను సైతం ఎదుర్కొంటూ..

ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు విభిన్నం వీరికి పని గంటలతో సంబంధం ఉండదు. నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించాల్సిందే. దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

ఈ ఒత్తిడి కారణంగా ఆనారోగ్య సమస్యలు కూడా వారిని వెంటాడుతుంటాయి. అధిక సంఖ్యలో తలనొప్పి, బీపీ, మధుమేహం, మెడ, వెన్ను నొప్పి ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే వెలుతున్నాయి.

ఇన్ని సమస్యల మధ్య సమాజానికి సేవలు అందిస్తున్న పోలీసులను గౌరవించడం. వారికి సహకరించడం మనందరి బాధ్యత.





పోలీసుల - సేవలు, త్యాగాలు

నేటి సమాజంలో సవాళ్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన, దేశవ్యాప్తంగా పోలీస్ సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ ప్రత్యేక రోజు పోలీసు సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తు చేయడానికి, వారి సేవలకు గౌరవం అర్పించడానికి అంకితం చేయబడింది. ఈ సందర్భంగా, పోలీసులు సమాజానికి అందిస్తున్న సేవలు, వారు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలు, నేటి సమాజంలో వారి పాత్రపై చర్చించాలి.

సమాజ సేవలో కీలకమైన పాత్ర

పోలీసులు సమాజంలో శాంతి, భద్రత, న్యాయం నిర్వహణలో కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, మరియు వివిధ ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచే బాధ్యతను వహిస్తారు. ఈ క్రమంలో, వారు తమ కుటుంబాల నుండి దూరంగా ఉంటూ, విపరీతమైన పని ఒత్తిడిలోనూ నిరంతరం సేవలు అందిస్తారు.

అమరుల త్యాగం - దేశానికి మహోన్నతమైన పాఠం

పోలీసులు వారి విధుల్లో ప్రాణాలు అర్పించడం, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో చేసే త్యాగం మనకు ఎంతో గొప్ప పాఠాన్ని నేర్పుతుంది. పోలీసులు చేసిన ఈ త్యాగం వల్ల మనం ప్రశాంతంగా జీవించగలుగుతున్నాం. ఈ త్యాగాలను గుర్తుంచుకోవడం, అమరుల సేవలకు గౌరవం తెలపడం ప్రతి పౌరుడి బాధ్యత.

నిరంతర ఒత్తిడి మరియు అధిక పని భారం

పోలీసుల జీవితంలో పనిభారం చాలా ఎక్కువగా ఉంటుంది. రోజుకు 12-14 గంటల కంటే ఎక్కువగా పనిచేయడం, విశ్రాంతి లేకుండా ఎమర్జెన్సీ పరిస్థితుల్లో పనిచేయడం వలన వారి మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. వీటివల్ల, వారు కుటుంబానికి దూరంగా ఉండే పరిస్థితులు కలుగుతాయి, ఈ ఒత్తిడి వారి పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

సాంకేతికతలో మార్పులు - సైబర్ నేరాలు

సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు మరియు టెర్రరిజం, అశాంఘిక శక్తుల కట్టడి వంటి సమస్యలు నేటి సమాజంలో పెద్ద సవాలుగా మారాయి. ఈ సవాళ్ల ను ఎదుర్కోవడానికి, పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానం, కొత్త తరహా శిక్షణలు, ఆధునిక పరికరాల అవసరం ఎక్కువగా ఉంది. దాంతో ఎమర్జెన్సీ పరిస్థితుల్లో సమర్థవంతమైన సేవలు అందించడం కష్టమవుతుంది. పోలీసులు సమయాను కూలంగా ప్రజలకు సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నారు.

న్యాయ వ్యవస్థలో సమస్యలు

కొన్ని కారణాల వల్ల కేసుల విచారణకు ఎక్కువ సమయం పట్టడం, నేరస్తులకు తక్షణ శిక్షలు పడకపోవడం వంటి సమస్యలు 'పోలీసుల ఎఫెక్ట్' వృథా అయ్యేలా చేస్తాయి. పోలీస్ మరియు న్యాయవ్యవస్థల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం చాలా అవసరం.

సాంకేతిక శిక్షణలు అవసరం

సైబర్ నేరాలు, స్మగ్లింగ్, మాదకద్రవ్యాల నియంత్రణలో కీలకమైన సాంకేతిక పరిజ్ఞానం మీద పోలీసులకు శిక్షణ ఇవ్వాలి. ఇందువల్ల వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా వినియోగించి, నేరాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండగలుగుతారు.

సిబ్బందికి ప్రోత్సాహకాలు అవసరం

కొత్త సిబ్బంది నియామకాలు, ప్రోత్సాహకాలు మరియు శిక్షణా కార్యక్రమాలను పెంపొందించడం ద్వారా పోలీసు విభాగం సమర్థవంతంగా పనిచేయగలుగుతుంది. వీటి వలన, వారికి పని ఒత్తిడి తగ్గి, నేర నియంత్రణలో మరింత సమర్థత పెరుగుతుంది.

పౌర పోలీసింగ్ - ప్రజలతో సంబంధాలు

ప్రజలతో సమానమైన సంబంధాలు ఏర్పరచడం ద్వారా, వారు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయగలరు. పౌర పోలీసింగ్ కార్యక్రమాలు పోలీసులకు ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

వారి త్యాగాలు ఎంతో విలువైనవి



పోలీసులు సమాజానికి అందించే సేవలు, వారి త్యాగాలు ఎంతో విలువైనవి. ఈ సేవలను గుర్తిస్తూ, వారి సవాళ్లను అర్థం చేసుకోవడం మన బాధ్యత. పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా, పోలీసులు చేసిన త్యాగాలను స్మరించడమే కాదు, వారికి కావాల్సిన మద్దతు, సౌకర్యాలను అందించడంలో మనం ముందుండాలి. అప్పుడు మాత్రమే, వారు సమాజంలో శాంతి, భద్రతలను సమర్థవంతంగా కాపాడగలుగుతారు. సాంకేతిక పరిజ్ఞానంలో అభివద్ధి, తగిన వనరుల సమీకరణ, ప్రజలతో 'పోలీస్ రిలేషన్స్' మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకోవాలి. ఇటువంటి చర్యలతోనే దేశం మరియు రాష్ట్రంలో శాంతి, భద్రత కాపాడటానికి పోలీస్ డిపార్టుమెంట్ మరింత సమర్థంగా పనిచేయగలుగుతుంది.

- ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, రాచకొండ, పోలీస్ కమిషనరేట్.





దేశానికే మార్గదర్శకం..

- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్

- హైదరాబాద్ ఐకానిక్ ల్యాండ్‌మార్క్
- రాష్ట్రవ్యాప్తంగా నిఘా
- రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఏం జరిగినా తెలిసే విధంగా టెక్నాలేజీ ఐసీసీసీ
- ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో గుర్తించడానికి అవకాశం కల్పిస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటం "(ఐసీసీసీ) ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌గా ప్రాచుర్యం పొందింది. ప్రజా భద్రతే ధ్యేయంగా ఈ ఐకాన్‌ను నిర్మించారు. అత్యాధునికి టెక్నాలజీతో అభివృద్ధి చెందిన దేశాలలో ఉన్న పోలీస్ వ్యవస్థకు ధీటుగా హైదరాబాద్‌లో హైదరాబాద్ కమిషనరేట్ భవంతి, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌లో 2015 నవంబర్ 22న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. మొత్తం 6 లక్షల 42వేల చదరపు అడుగులతో రూ. 500 కోట్లతో ఏర్పాటు చేసిన ఐసీసీసీని 2022 ఆగస్టు 4న ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు దవాఖానలు, అన్ని అంబులెన్సులు, ఫైర్ స్టేషన్లు, పోలీస్ స్టేషన్లు, అన్ని ప్రధాన లోకేషన్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు ప్రధాన కూడళ్ల, మార్కెట్లు ఇలా ప్రతి సమాచారాన్ని సీసీసీలోని హైఎండ్ డాటా ఎనాలసిస్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా అనుమానాస్పదంగా కనిపిస్తే, సీసీటీవీల్లోని ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా కెమెరాయే నేరుగా సీసీసీకి అలర్ట్ పంపుతుంది. అక్కడ పాప్‌అప్ స్క్రీన్‌పై వస్తుంది. దీంతో వెంటనే సిబ్బంది అలర్ట్ అవుతారు.



న్యాయం జరుగుతుందనే పూర్తి భరోసా..

అవినీతి రహితంగా పోలీసు సేవలు ఉండాలనే ప్రభుత్వ ఆశయాన్ని నెరవేరుస్తూ పోలీసులు సేవలు అందిస్తున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థలను పటిష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారికి మర్యాద పూర్వకంగా పలుకరించడం, వారు చెప్పే విషయాన్ని శ్రద్ధగా వింటూ బాధితులకు న్యాయం చేసే దిశగా పోలీస్ స్టేషన్లను అత్యాధునికంగా అధునీకరించారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ వ్యవస్థను పటిష్టం చేసి అభివృద్ధి చెందిన దేశాలకు ధీటుగా బాధితులకు న్యాయం చేస్తూ వారికి న్యాయం జరుగుతుందనే పూర్తి భరోసాను ఇస్తున్నారు. కేసుల దర్యాప్తు శాస్త్రీయంగా ఉండాలని బాధితులు చెప్పే విషయాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకోకుండా సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి దర్యాప్తు చేసి స్థానికులను కూడా అడిగి కేసుల దర్యాప్తు ఉండాలనే కేసు విచారణకు సంబంధించిన ఒక ఫార్మాట్(నమూనా)ను కూడా ప్రతి పోలీస్‌స్టేషన్‌కు అందజేశారు.

టెక్నాలజీ ఓ కవచం... మహిళల భద్రతకు పెద్దపీఠ..

తప్పు చేసిన వారికి తప్పకుండా శిక్ష పడాలని, తప్పు చేయని వారికి టెక్నాలజీ అనేది ఒక కవచంగా ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. 10 ఎకరాల స్థలంలో అధునిక పోలీస్ కమిషనరేట్ భవనం, కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటుచేశారు. నగరంలో ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. దేశంలోనే మొదటి సారిగా నగర కమిషనరేట్‌లో ప్రతి పోలీస్‌స్టేషన్‌కు వీడియో కన్ఫరెన్స్ సదుపాయాన్ని కల్పించారు. సిబ్బందికి బాధ్యతలను పెంచారు. స్టేషన్లలో పని విభజన చేసి అధికారులకు బాధ్యతలను అప్పగించి ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు.

ఒకే గొడుగుకింద సేవలు..

ఒకే గొడుగుకింద అన్ని సేవలను అందించే విధంగా ఈ సెంటర్‌ను మొత్తం ఐదు బ్లాక్లుగా నిర్మించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వరంగంలోని అన్ని వ్యవస్థలను సమన్వయం చేసుకొంటూ విపత్తుల సమయంలో ప్రజలను సకాలంలో కాపాడటం, నష్టాన్ని తగ్గించడం దీని లక్ష్యం. టవర్ 'ఏ'లో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 19 అంతస్తులు, టవర్ 'బీ'లో రెండు బేస్మెంట్లు గ్రౌండ్ ఫ్లోర్, 15 అంతస్తులు, టవర్ 'సీ'లో ఆడిటోరియం గ్రౌండ్ ఫ్లోర్, రెండు అంతస్తులు, టవర్ 'డీ'లో గ్రౌండ్ ప్లస్ మొదటి అంతస్తు, టవర్ 'ఈ'లో సీసీసీని 4 నుంచి 7 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు. అన్ని టవర్లలో 'ఏ' టవర్ ఎత్తయినది. దీనిలో మొత్తం 20 అంతస్తులు ఉన్నాయి. నాలుగో అంతస్తులో డీజీపీ చాంబర్, 18వ అంతస్తులో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ చాంబర్ ఉంటాయి. 7వ అంతస్తులో ప్రముఖుల చాంబర్లు ఉన్నాయి.

- నైరుతివైపు ఉన్న టవర్‌పైన హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. వీవీఐపీ మూవెంట్స్ కోసం హెలికాప్టర్ సేవలను వాడుకోవచ్చు.
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక డాటా సెంటర్ కోసం బెల్జియం, జర్మనీ నుంచి సర్వర్లు తెప్పించారు. దాదాపు 30 పెటా బైట్ల సామర్థ్యం ఉన్న స్టోరేజీ ఉన్నది. అంటే 10 లక్షల సీసీటీవీ కెమెరాల ఫీడ్ ఇందులో నిక్షిప్తం అవుతుంది.
- ఒకేసారి లక్ష సీసీటీవీ కెమెరాల పీడ్ చూసే సామర్థ్యంతో భారీ స్క్రీన్ కూడా ఉంది.
- తెలంగాణలోని అన్ని జిల్లాల సీసీటీవీల ఫీడ్, ఇతర సమాచారం కూడా హైదరాబాద్‌లోని సీసీసీకి అనుసంధానమవుతుంది.
- నిరంతర పర్యవేక్షణతో రాష్ట్రంలో నేరాలను నియంత్రించడం కోసం పనిచేస్తుంది.
- ఈ సెంటర్‌లో పోలీస్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఆరోగ్యశాఖ, ప్రకృతివిపత్తుల నిర్వహణశాఖ సహా ముఖ్యమైన అన్ని ప్రభుత్వ విభాగాల కేంద్రాలు
- ఏదైనా విపత్తు, ప్రమాదం జరిగినప్పుడు అన్ని శాఖల సమన్వయంతో సమస్యను పరిష్కరిస్తారు.





మెరుగైన సమాజం కోసం కృషి చేసే వారే పోలీస్



- భవిష్యత్‌లో పోలీస్ విధులు నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి, నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం
- కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ.. ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పాటించడం జరుగుతుంది. చైనా సరిహద్దులోని భారత భూభాగాలైన లడఖ్, సియాచిన్ ప్రాంతాల్లో. సరిహద్దు భద్రతాదళం, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు, సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్) బలగాలు నిర్వర్తించేవి, 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21 మంది సభ్యుల బృందం, సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్, భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో, సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది.

ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఖాకి డ్రస్ కరకుగా ఉన్న, వారూ మనుషులే కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రతి నిత్యం నేర నియంత్రణలో, పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహసాలను చూస్తూనే ఉన్నాం, వీరందరూ తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి, దేశంలోని ప్రజల కోసం తమ విధి నిర్వహణలో జీవితాలు అంకిత చేసిన వారందరికీ వందనం అభివందనం, నగర ప్రజలందరూ నిద్రలో ఉంటే, పోలీసులు మాత్రం మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ సమయాన్ని వెచ్చిస్తుంటారు. పగలు ,రాత్రి,ఎండా, వాన, చలి అని తేడాలు లేకుండా, కుటుంబంతో కలిసి జరుపుకోవాల్సిన పండుగలు, వేడుకలు సైతం త్యాగం చేసి, ప్రజల కోసం జీవించే పోలీసులకు వందనం, ప్రాణాలని ఫణంగా పెట్టి ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం అందరి బాధ్యత.

పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ముత్తు..

పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, అమరులైన వారి త్యాగాలు సమాజం మరువలేనిదని,ప్రజా రక్షణలో బాగంగా ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు, నేర పరిశోధన, ప్రజల సంరక్షణలో బాగంగా నేర పరిశోధనలు చేసే సమయంలో, వారికి ఎదురయ్యే కష్టాలను గడ్డి పోచలా తీసేస్తూ, నేరస్తులను పట్టుకుని, వారికి శిక్ష పడేలా చేసి మెరుగైన సమాజం కోసం ప్రతి నిత్యం కృషి చేసే ఒకే ఒక్కడు పోలీస్ అని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశం అని ఇన్‌స్పెక్టర్ ముత్తు తెలిపారు.

ప్రజాస్వామ్య మరియు సహజ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడి ప్రాణాలు కోల్పోయిన పోలీసు త్యాగ నిరతికి..
-ఇవే మా జోహర్లు




ప్రజలను కంటికి రెప్పలా రక్షించే వారే రక్షకభటులు

- జగద్గిరిగుట్ట సీఐ కేతూరి నరసింహ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట


ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ వారికి రక్షణ కవచంల అవిశ్రాంతంగా శ్రమించే వారే రక్షక భటులని జగద్గిరిగుట్ట సీఐ కేతూరి నరసింహ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో కుటుంబాలను సైతం లెక్కచేయకుండా నేరాల అదుపులో నిరంతరం నిమగ్నంపై పనిచేసే వారు పోలీసులు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసులు భాగం గా ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెరుగు తున్న సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా ఆధునిక టెక్నాలజీ విధానంతో నేరాల ను నియంత్రించగలుగుతున్నామన్నారు. పోలీసులంటే భయం వీడి ప్రజలు కూడా తమకు అన్ని విధాలుగా సహకరించాలని పేర్కొన్నారు. విధి నిర్వహ ణలో అమరులైన పోలీసులకు ఆశయాల కనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తామన్నారు. ఉన్నతాధికారుల స్ఫూర్తితో వారి సూచనల మేరకు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు నిత్యం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ తరపున జోహార్.. జోహార్.. జోహార్లు....













సమాజ శ్రేయస్సే ఊపిరిగా ప్రజల కోరకు మీ ప్రాణాలనే పాణంగా పెట్టిన పోలీస్ యోధులారా.. వేలకట్టలేని మీ త్యాగానికి ఇదే మా వందనం..



పోలీసు అమరవీరులకు

ఏది అసలైన నివాళి..!



● పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ..

నవతెలంగాణ-బాలానగర్

అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం. 1959న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పది మంది సీఆర్పీఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. అమరులైన సైనికులతోపాటు విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను అక్టోబర్ 21న స్మరించుకుని, నివాళు లర్పిస్తారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అనునిత్యం పోరాడుతున్నారు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉంటు న్నారంటే పోలీసులే కారణం. తీవ్రవాదం, అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు కొంత మంది పోలీసులు ప్రాణాలను త్యాగం చేశారు. అమరులను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

ప్రజల ధన-మాన-ప్రాణాలను రక్షించడంతోపాటు అరాచక శక్తులను అణచివేసి, సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రాణాలను సైతం లెక్కచేయక అనుక్షణం విధినిర్వహణకే అంకితమని ప్రతిజ్ఞ చేస్తున్నాము. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రతి పోలీసు విధిగా చేసే ప్రతిజ్ఞ ఇది. అక్టోబర్ 21 పోలీసు మృతవీరుల సంస్మరణ దినోత్సవం. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు జ్ఞప్తికి తెచ్చుకునే రోజు. విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు సిబ్బందిని ఒక్క పోలీసు యంత్రాంగమే కాదు జాతి యావత్తు వినమ్రతతో తలచుకొంటూ వారికి నివాళులు అర్పించాల్సిన సమయం. ఈ సందర్భంగా చేసే ప్రతిజ్ఞను కేవలం మాటకే పరిమితం చేయక చేతల్లో చూపిస్తూ పోలీసు యంత్రాంగమంతా పని చేసిననాడు ఈ సమాజం మొత్తం వారికి అండగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. విధినిర్వహణలో మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా...? లేదా...? అని పోలీస్ కానిస్టేబుల్ మొదలుకొని ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరూ గుండెపై చేయి వేసుకొని ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన తరుణం కూడా ఇదే. సమాజం శ్రేయస్సు కోసం పోలీసు సిబ్బంది చేస్తున్న త్యాగం అపురూపమయినది. ఒక పరదేశినాయుడు, ఒక ఉమేష్చంద్ర, ఒక కె.ఎస్.వ్యాస్, ఒక బుచ్చిరెడ్డి, ఒక కృష్ణప్రసాద్.. ఇలా చెప్పుకుంటూ పోతే వేలాదిమంది పోలీసు అమరవీరులు మన ముందు సాక్షాత్కరిస్తారు. నిండు నూరేండ్లు జీవించంటూ... పెద్దలు చిన్నలను మనస్ఫూర్తిగా దీవిస్తుంటారు. సామాజిక బాధ్యతతో పాటు, కుటుంబ పోషణ నిమిత్తం పోలీసు యంత్రాంగంలో చేరుతున్న అమాయకులు జీవితం మధ్యలోనే విధినిర్వహణలో తమ ప్రాణాలను ఎందుకు పోగొట్టుకోవాలి. ఈ పరిస్థితికి అంతం లేదా..? మన సమాజం ఎలా ఉండాలి. పోలీసులు, పౌరులు నిజంగా అనుక్షణం బాధ్యతతో వ్యవహరిస్తారా..? అని తర్కించి ఈ ప్రశ్నలకు సమాధానాలు వెదుక్కోవలసిన సమయం కూడా ఈ సమాజంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాలు విశేషంగా అభివృద్ధి చెందుతున్నాయి. మారుతున్న సమాజం తోపాటు నేరాల సంఖ్య గణనీయంగా పెరగడమే కాక, నేరగాళ్ళుసైతం ఆధునిక ఆయుధ సంపత్తితో పాటు సమాచార సంపత్తిని సమకూర్చు కుంటూ పోలీసులకు పెనుసవాళ్ళు విసురుతున్నారు. ఈ పరిస్థితిలో పోలీసు యంత్రంగంపై భారం అధికమయ్యింది. ఒకవైపు రౌడీలు, గుండాలు, బంది పోట్లు, ముఠానాయకులు, వైట్కాలర్ నేరగాళ్ళు తదితరులవల్ల సమాజంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. వీరి ఆగడాలను అరికడుతూ, అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తూ, సమాజంలో శాంతిని నెలకొల్పడంతో పాటు సామాన్య ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగం పైనే ఉంది. ఇదిలా ఉండగా నక్సలైట్ల సమస్య ప్రధాన అడ్డంకిగా మారింది. పెత్తందార్ల ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న బడుగు వర్గాలకు స్వేచ్ఛను ప్రసాదించేందుకు బెంగాల్లో ప్రారంభమైన నక్సలిజం రూపురేఖలు ఈనాడు మారిపోయాయి.



సిద్ధాంతాలను సైతం అర్థం చేసుకోలేని కొంతమంది వ్యక్తులు నక్సలిజంలో చేరడంతో ఉద్యమం రూపురేఖలు మారిపోయాయి. పోలీసులను శత్రువులుగా భావించి అంతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తోస్తోంది. దీంతో పోలీసు సిబ్బంది ప్రాణాలకు ముప్పువాటిల్లుతోంది. మన రాష్ట్రం వరకు పరిశీలించినా ప్రతిఏట ప్రాణాలు కోల్పోతున్న సిబ్బందిలో ఎనభై శాతానికి పైగా నక్సల్స్ మందుపాతరలకు, తుపాకి గుళ్లకునేలకొరుగుతున్నట్లు ప్రభుత్వ సర్వేలు తెలుపుతున్నాయి. ఇదే సమయంలో నక్సలైట్లతో పాటు నక్సల్స్ ముద్రతో పోలీసు తూటాలకు బలవుతున్న అమాయకుల సంఖ్య కూడా తక్కువేమీ కాదన్నది జగమెరిగిన సత్యం. మొత్తానికి ఈ పరిస్థితిలో ఎప్పుడైనా మార్పువస్తుందా..? అని సామాన్య ప్రజానీకం ఆశతో ఎదురుచూస్తున్నారు.



పోలీసులు, నక్సలైట్లు ఇరువురు కూడా సామాన్య ప్రజానీకం వలె ఈ సమాజంలో భాగస్వాములే కనుక సామాజిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బాధ్యతతో మెలగాల్సి ఉంది. ఒక జర్నలిస్టు నీతిగా ఉంటాడని, ఒక డాక్టర్ ఆరోగ్యానికి హాని కలిగించే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సేవ చేస్తుంటాడని, ఒక న్యాయమూర్తి న్యాయాన్ని రక్షిస్తాడని... సామాన్య ప్రజానీకం ఏవిధంగా విశ్వసిస్తున్నారో అదే విధంగా సమాజంలో శాంతిస్థాపనకు, అరాచక శక్తులను అణచివేసేందుకు పోలీసులు కూడా చిత్తశుద్ధితో పనిచేయాలనివారు కోరుకుంటున్నారు. అందులో తప్పులేదు. అత్యాశ అంతకన్నా లేదు. అయితే అందుకు భిన్నంగా జరిగితేనే సమస్యలు ఉత్పన్నమవుతాయి. గతంలో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఓ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఓ దొంగల ముఠాకు నాయకుడిగా వ్యవహరిస్తుండగా, నాగర్కర్నూల్ సబ్-జైల్లో ఉండే ఓ పర్యవేక్షకుడు సైతం సదరు జైళ్లో ఉండే నేరస్తులతో కలసి దొంగతనాలు చేయడం, కనకదుర్గమ్మ ఆభరణాలు చోరీకి గురయితే స్వయానా పోలీసులే నకిలీ ఆభరణాలు చేయించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అదేవిధంగా ఓ మహిళపై పోలీసులే అత్యాచారానికి పాల్పడ్డారు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలు.. ఇలాంటి సంఘటనలపై సమగ్రమైన విచారణ జరిపి నిందితులకు శిక్ష(పడేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మామూలు ప్రజానీకం తప్పులకు పాల్పడితే చట్టం ప్రకారం కేసులు పెట్టి శిక్ష పడేలా చూస్తారో... పోలీసు సిబ్బందిలో సైతం ఏ స్థాయి వారు తప్పు చేసినా ఉపేక్షించకుండా అదే చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షించాల్సిన అవసరముంది. ఇలాంటి పరిస్థితిలోనే పోలీసు శాఖ పరువు ప్రతిష్ఠలు పెరిగి సామాన్య ప్రజానీకం మన్ననలు లభిస్తాయి. పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలూ







తక్కువేంకాదు. సవాలక్ష సమస్యలు పోలీసు సిబ్బందిని మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా చుట్టుముడుతున్నాయి. అన్నిటికి మించి రాజకీయపరమైన ఒత్తిడి వీరిని సామాన్య ప్రజానీకం ముందు చులకన చేస్తోంది. ఏ రకమైన ఒత్తిడి లేకుండా తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించుకునే పరిస్థితిలేదు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా పోలీసు వ్యవస్థపై తాము పెత్తనం చెలాయించాలనే కోరుకుం టారు. కావున దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఇదే పంథాను కొనసాగిస్తూ ఆధిపత్యం కోసం ఆరాట పడుతున్నాయి. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఇందుకు మినహాయింపు కాదనడంలో అతిశయోక్తి లేదు. ఈ విధానమే పోలీసుల విధినిర్వహణకు ప్రధాన అడ్డంకిగా మారుతోంది. దీంతో పోలీసులు తమ విద్యుక్త ధర్మాన్ని కొన్ని సందర్భాల్లో బలవంతంగానైనా బలిచేయక తప్పడంలేదు. రాజకీయ నాయకుల అండదండల పుష్కలంగా ఉండటం వల్లనే అరాచక శక్తులు, అల్లరిమూకలు, సంఘవిద్రోహకులు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారు. నేరస్థు లకు రాజకీయాల్లో స్థానం లేకుండా చూడాలని అన్ని రాజకీయ పక్షలు భావిస్తున్నాయి. కానీ ఆచరణలో మాత్రం కొన్ని పార్టీలు విఫలమవుతున్నాయి. నేరస్థులు చట్ట సభల్లోకి ప్రవేశించడం వల్ల మంచికన్నా కీడే ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి. ఈ విషయంలో ఇప్పుడిప్పుడే చైతన్యం వస్తోంది. దీనికి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓ పార్టీకి పోలైన ఓట్లే నిదర్శనం. రానున్న గ్రేటర్ ఎన్నిక్లో ఇది మరింత స్పష్టమయ్యే అవకాశముంది. ఇప్పటి వరకు కొంత మార్పు వచ్చినప్పటికీ రావల్సిన మార్పు ఇంకా చాలానే ఉంది. జనం తలచుకుంటే చట్టసభల్లో ప్రవేశించాలని భావిస్తున్న క్రిమినల్స్కు కళ్లెం పడుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అలాంటి వాతావరణం ఏర్పడితే పోలీసు యంత్రాంగంపై పడుతున్న భారం కొంతైనా తగ్గుతుంది. పోలీసుల మృతవీరుల దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నామో దాదాపు అందరికీ తెలిసిన విషయమే. దాదాపు ఐదు దశాబ్దాల క్రితం అనగా 1959 అక్టోబర్ 21న భారత్-చైనా సరిహద్దుల్లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడుతూ రిజర్వు పోలీసు ఫోర్సు (సిఆర్పిఎఫ్)కు చెందిన 10మంది పోలీసులు అమరులయినారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన ఈ మృత వీరుల జ్ఞాపకార్థంతో పాటు ఆ తర్వాత ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకోవటం ఆనవాయితి. గడచిన యాభై సంవత్సరాలల్లో వేలాదిమంది పోలీసులు విధినిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయారు. నాడు భారత్-చైనా సరిహద్దుల్లో సిఆర్పిఎఫ్ జవాన్లు విదీశీయుల చేతుల్లో దేశరక్షణ కోసం ప్రాణాలు అర్పిస్తే, నేడు వేలాదిమంది పోలీసులు సాటి భారతీయుని చేతిలో ప్రాణాలు కోల్పోతుండటం అత్యంత విచారకరం. సమాజంలో భాగంగా ఉంటూనే పోలీసుల ప్రాణాలకు ముప్పు తలపెట్టే వారిని గుర్తించడం కొంత ఇబ్బందితో కూడుకున్న పనే. ఈ కారణంగానే శాంతిభద్రతల స్థాపనలో ప్రజల పాత్ర ఎంతైనా ఉంది. పోలీసు సిబ్బందికి ప్రజల నుండి పూర్తి సహాయ సహకారాలు అందితే తప్ప ఇలాంటి వారిని గుర్తించండి సాధ్యం కాదు. ఇందుకోసం అనువైన వాతావరణం ఏర్పాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోలీసులు-ప్రజల మధ్య సంబంధాలు వృద్ధి చెందాలి. అందుకు ఎవరి వంతు ప్రయత్నం వారు చేయాల్సి ఉంది. మరణం ఎవరికైనా తప్పదు కానీ అకాల మరణం ఎవరికైనా కృంగదీస్తుంది. సమర్థవంతులైన పోలీసులకు అలాంటి అకాలమరణం సంభవిస్తే మాత్రం ఎక్కువగా నష్టపోయేది సామాన్య ప్రజానీకమే. ఈ ఐదు దశాబ్దాల కాలంలో భారత జాతి ఎంతో మంది అత్యంత సమర్థవంతులైన పోలీసు అధికారులను కోల్పోవడం బాధాకరం. క్లిష్టమైన కర్తవ్య బాధ్యతలను కూడా చిరునవ్వుతో నిర్వహిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం, దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను బలిదానం చేస్తూ ఎందరో పోలీసులు అమరులవుతున్నారు. తీవ్రవాదం, సంఘ విద్రోహక శక్తుల అరాచకాలు, దోపిడీలు, దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలలాంటి ఎన్నో నేరాలు, ఘోరాలను పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొని శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అకాల మృత్యువడిలో వీరమరణం పొందుతున్నారు. కర్తవ్యదీక్షలో వెనుకడుగు వేయకుండా దేశ ప్రజల శ్రేయస్సు కోసం ముందడుగు వేస్తూ ప్రజాసేవలో ప్రాణత్యాగాలకు సైతం వెనుకాడని పోలీసులకు మనమంతా సహకరించడమే అమరవీరులకు మనమిచ్చే అసలైన నివాళి!







అమరులైన పోలీసులను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-నాగోల్

శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడంలో ఎదుటి శతవులతో వీరోచితంగా పోరాడి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలి. వారి త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకొని దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు యేటా నివాళులర్పిస్తారు. నిరంతరం విధి నిర్వహణలో దేశానికి కాపాడేవారు సైనికులు అయితే, అంతర్గత శక్తుల నుంచి ప్రజలను కాపాడి వారి ధన, ప్రాణాలకు భద్రత కల్పించేది పోలీసులు. సామాజిక ఆస్తుల రక్షణ కూడా వారి బాధ్యతే పోలీసుల విధులు భిన్నంగా ఉంటాయి. ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. పని గంటలలో తేడా ఉంటుంది. మానసిక ఆరోగ్యం మీద ఒత్తిడి ప్రభావం చూపుతుంది. అనారోగ్యం సమస్యలు ఎదురవుతాయి. బందోబస్తు విధులో పాల్గొనేవారు విరామం లేకుండా విధులు నిర్వహిస్తారు. కొన్ని సందర్భాలలో సిబ్బంది కొరత కారణంగా పోలీసులకు సెలవు కూడా దొరకదు. అత్యవసర పరిస్థితులలోనూ విధి నిర్వహణలో ఉండాల్సి వస్తుంది. సీఆర్పీఎఫ్. బీఎస్ఎఫ్, ఐటీబీఎఫ్, డీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, సివిల్, ట్రాఫిక్, క్రైం విభాగాలలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సమగ్రతను, శాంతిభద్రతలను కాపాడుతున్నారు. అందుకే భారత ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు ఆయా రాష్ట్రాలలో సంక్షేమ నిధి కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ సంక్షేమ నిధి ద్వారా అమరు కుటుంబాల పిల్లలకు స్కాలర్షిప్, ఉచిత విద్యను అందించడం జరుగుతుంది. కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత సేవలు అందిస్తున్నారు.

పొంగిపొర్లుతున్న మురుగునీరు

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

నవతెలంగాణ-చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీ రోడ్ ఏ వన్ ఫ్యాబ్రికేషన్ వర్కర్స్ వద్ద డ్రయినేజీ పొంగిపొర్లుతుంది. రోడ్డు పొడవునా దుర్వాసన రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగరేణి కాలనీ రోడ్డు సంకేశ్వరం బజార్ వెళ్ళే రోడ్డు కావడంతో కాలనీ నుంచి వచ్చే పాదాచారులు, వాహన దారులు, బ్యాంకుకు వచ్చే కస్టమర్లు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 15 రోజుల నుండి డ్రయినేజీ మురుగు నీరు పొంగిపొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. డ్రయినేజీ సమస్యపై అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని బస్తీ వాసులు ఆరోపిస్తున్నారు. వాటర్ వర్కర్స్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో నిత్యం డ్రయినేజీ మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లుతూ ప్రవహిస్తున్నది. ప్రతిరోజు ధోబి ఘాట్ చౌరస్తా, సంతోష్ నగర్, ఐఎస్ సదన్, మాదన్న పేట్, సైదాబాద్, మలక్ పేట, కోటి, మహాత్మా గాంధీ బస్ స్టేషన్కు ప్రయాణికులు వేల సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఇకపోతే సమీపంలో ఉన్న పాఠశాలలు, దేవాలయాలు, చర్చిలకు వెళ్తున్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడు చూసినా అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, దీంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అయోమయంగా ఉందని ప్రజలు అంటున్నారు. కింది స్థాయి సిబ్బంది తమకు ఏమీ తెలియదని తప్పించుకుంటున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలు కురిస్తే వరదనీటితో పొంగిపొర్లి డ్రయినేజీ మ్యాన్ హెరీల్ మూతలు సైతం పోతాయని అలాంటి సమయములలో రాకపోకలు సాగించడానికి భయాందోళనలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించి తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారని, ప్రాణాలు పోతే తప్ప వాటర్ వర్కర్స్ అధికారులకు పట్టదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డ్రయినేజీ పొంగి పొర్లుతున్నడంతో పనులు నిలిచిపోయాయి. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్కర్స్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పొంగి పొర్లుతున్న డ్రయినేజీ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.



ప్రపంచం నిద్ర పోయినా మేల్కొనే వాడే పోలీస్...

నవతెలంగాణ- హయత్‌నగర్

ప్రపంచం అంతా నిద్రపోయి ఉన్నా మేల్కొని ఉండే వాడే పోలీస్. శాంతి భద్రతల కోసం నిరంతరం పహారా కస్తూ ఉంటాడు. ఎండా, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా కుటుంబ సభ్యులతో ఉండకుండా పండుగ, పబ్బాలను మరిచి ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసుల కుటుంబాలను గౌరవించడం మన అందరీ బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న విధి నిర్వహణలో స్ఫూర్తి నింపడానికి పోలీసుల అమరవీరుల దినోత్సవం జరుపుకోవడానికి ప్రధాన ఉద్దేశ్యం అని చెప్పవచ్చు. విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నదని, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల్లా కొన్ని గంటలు మాత్రమే పరిమితం కాదని 24గంటలూ కుటుంబం ఉన్నా కూడా విధులు నిర్వహించాల్సిందే.. పోలీసులు లేని సమాజాన్ని ఊహించడం చాలా కష్టం అని ప్రతి పౌరుడు అనుకునేలా వారి ఉద్యోగం ఉంటుంది. అన్ని పరిస్థితుల్లో, అన్ని వేళల్లో వారే ముందుంటారు. సంపన్నులు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి ఆపదలో సాయం పొందేది పోలీస్ నుండే. దండెత్తి వచ్చే వారి నుండి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులు అయితే... అంతర్గత శత్రువుల నుండి ప్రజలకు భద్రత, భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను రక్షించేది పోలీసులు. నిద్ర హారాలు మాని విధులు నిర్వహిస్తున్న పోలీసులు అంటే అటు తోటి ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు, ఇటు ప్రజలకు సైతం చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో చివాట్లు ఇలా ఎన్నో సమస్యలు పోలీసులు ఎదుర్కొంటున్నారు.

పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతీ పౌరుని బాధ్యత

నవతెలంగాణ- నాగోల్

తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశం, తమ ప్రాంత రక్షణే ప్రధాన కర్తవ్యం అంటూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ.. ప్రభుత్వ, ప్రజల ఆస్తులను కాపాడడంలో ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం ప్రతీ పౌరుని బాధ్యత.

నేడు పోలీసు అమరవీరుల దినోత్సవం. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరీ బాధ్యత.

పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.

అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 58ఏళ్లు.

పోలీసు అమరవీరుల దినోత్సవం జరుపుకోవడానికి కారణమేంటో తెలుసా?

పోలీసులు తమ విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని విధులు నిర్వహిస్తుంటారు. ధర్మాన్ని, సత్యాన్ని, న్యాయాన్ని కాపాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, వివిధ రకాల బందోబస్తులు, పెరుగుతున్న జనాభాతో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు, ఆస్తి కుటుంబ తగదాలు, హింసాత్మక ఘటనలు, లైంగిక దాడులు, సైబర్ నేరాలు, చోరీ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, మద్యం, డ్రగ్స్ నేరాలు, మత సంబంధ అల్లర్లు ఇలా రకరకాల సమస్యల మధ్యన విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు అమూల్యమైనవని మనం గుర్తించాలి.

ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రజలు పోలీసులకు సహకారం అందించాలి. కాలుష్యం బారినపడి చనిపోతున్నారు. సమాచార వ్యవస్థను రూపొందించాలి. పోలీసులు కూడా సుఖవంతమైన, సౌకర్యవంతమైన జీవితం గడిపే విధంగా చూడడమే మన కర్తవ్యం. విధి నిర్వహణలో అమరులైన పోలీసులందరికీ ఘన నివాళి.

పోలీసులు తమ విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని విధులు నిర్వహిస్తుంటారు. ధర్మాన్ని, సత్యాన్ని, న్యాయాన్ని కాపాడుతూ ధైర్యంగా శత్రువులను తిప్పి కొడతారు. తమ విధులలో భాగంగా రాత్రంతా మేల్కొని శాంతిభద్రతలను పరిరక్షిస్తారు. ఈ క్రమంలో అనేక మంది పోలీసులు వీర మరణం పొందారు. 1959 అక్టోబర్ 21న పంజాబ్ రాష్ట్రానికి చెందిన డీఎస్‌పీ కరమ్‌సింగ్ ఆధ్వర్యంలో 21 మందితో కూడిన సీఆర్‌పీఎఫ్ దళం భారత్-చైనా సరిహద్దులలో గస్తీ తిరుగుతోంది. ఇదే సమయంలో చైనా బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించాయి. మన సీఆర్‌పీఎఫ్ దళం వారిని ధీటుగా ఎదుర్కొంది. ఈ ఘర్షణలో పది మంది భారత జవానులు ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న 'పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.


ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలి. వారి త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకొని దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు ఏటా నివాళు లర్పిస్తారు. నిరంతరం విధి నిర్వహణలో దేశానికి కాపాడేవారు సైనికులు అయితే.. అంతర్గత శక్తుల నుంచి ప్రజలను కాపాడి వారి ధన, ప్రాణాలకు భద్రత కల్పించేది పోలీసులు. సామాజిక ఆస్తుల రక్షణ కూడా వారి బాధ్యతే. పోలీసుల విధులు భిన్నంగా ఉంటాయి. ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. పని గంటలలో తేడా ఉంటుంది. మానసిక ఆరోగ్యం మీద ఒత్తిడి ప్రభావం చూపుతుంది. అనారోగ్యం సమస్యలు ఎదురవుతాయి.

బందోబస్తు విధులో పాల్గొనేవారు విరామం లేకుండా విధులు నిర్వహిస్తారు. కొన్ని సందర్భాలలో సిబ్బంది కొరత కారణంగా పోలీసులకు సెలవు కూడా దొరకదు.

అత్యవసర పరిస్థితులలోనూ విధి నిర్వహణలో ఉండాల్సి వస్తుంది. సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీఎఫ్, డీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, సివిల్, ట్రాఫిక్, క్రైం విభాగాలలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సమగ్రతను, శాంతిభద్రతలను కాపాడుతున్నారు. అందుకే భారత ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు ఆయా రాష్ట్రాలలో సంక్షేమ నిధి కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ సంక్షేమ నిధి ద్వారా అమరు కుటుంబాల పిల్లలకు స్కాలర్‌షిప్, ఉచిత విద్యను అందించడం జరుగుతుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.

వారి సేవలు అమూల్యం

'తెలంగాణ పోలీసులు-వారి సేవలు' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీలు, ర్యాలీలు, స్మారక పరుగులు ఏర్పాటు చేస్తారు. ఇలాంటి కార్యక్రమాలు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో, వారి భాగస్వామ్యం ద్వారా నిర్వహించడం ద్వారా యువతలో దేశభక్తి, జాతీయ భావం, దేశ భద్రతపై అవగాహన కలుగుతుంది. శాంతిభద్రతల పరిరక్షణ, వివిధ రకాల బందోబస్తులు, పెరుగుతున్న జనాభాతో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలు, ఆస్తి కుటుంబ తగదాలు, హింసాత్మక ఘటనలు, లైంగిక దాడులు, సైబర్ నేరాలు, చోరీ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, మద్యం, డ్రగ్స్ నేరాలు, మత సంబంధ అల్లర్లు ఇలా రకరకాల సమస్యల మధ్యన విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు అమూల్యమైనవని మనం గుర్తించాలి. ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రజలు పోలీసులకు సహకారం అందించాలి. కాలుష్యం బారినపడి చనిపోతున్నారు. సమాచార వ్యవస్థను రూపొందించాలి. పోలీసులు కూడా సుఖవంతమైన, సౌకర్యవంతమైన జీవితం గడిపే విధంగా చూడడమే మన కర్తవ్యం. విధి నిర్వహణలో అమరులైన పోలీసులందరికీ ఘన నివాళి.





'పోలీస్ అమరుల త్యాగాలు గుర్తు చేసుకోవాలి'

నవతెలంగాణ-హయత్‌నగర్

పోలీస్ అమరుల త్యాగాలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనని, సమాజంలో చెడు అని తెలిసి...పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం కూడా నేరమేనని హితవు పలికారు. ప్రజలు హక్కులు కలిగి ఉండడం ఎంత ముఖ్యమో... బాధ్యతగా ఉండడం కూడా అంతే ముఖ్యం అనే విషయాన్ని గమనించాలన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు గంజాయి నివారణకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంట్లో వారి పిల్లలు ఎం చేస్తున్నారో మొదటగా వారి తల్లీదండ్రులే గమనించాలన్నారు. సమాజంలో పోలీసులను గౌరవించడం మనందరీ బాధ్యత అని, పోలీసులు ఉంటేనే సమాజం ఉన్నట్లు అని కొనియాడారు.

పోలీస్ అమరుల సేవలు మరువలేనివి

ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్



నవతెలంగాణ- హయత్‌నగర్

పోలీస్ అమరుల సేవలు మరువలేనివని హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ అన్నారు. చైనా బార్డర్ షియాచిన్ ప్రాంతంలో మన పోలీసులను ఒక చీకటి గదిలో బంధించగా కొందరు పోలీసులు ఆ సమయంలో అమరులైన ఘటనను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశ వ్యాప్తంగా పోలీసుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ఉండి అశువులు బాసిన పోలీసుల మరణానికి చిహ్నంగా వారికి నివాళులు అర్పిస్తామన్నారు. తదనంతరం వారు సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటామన్నారు. 24గంటలూ మన దేశ చట్టాలకు లోబడి ప్రజల ప్రాణ, మాన, ఆస్తిని కాపాడడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. దేశంలో ఎక్కడ లేని నూతన టెక్నాలజీ తెలంగాణలో ఉండడం వలన సుమారు 80శాతం కేసుల్లో నేరస్తులను పట్టుకుని వారికి శిక్షలు పడేలా చేస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కేవలం బాధితులకు మాత్రమేనని, నేరస్తులకు కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తేరుగాలన్నారు. హయత్ నగర్‌లో మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానీస కాకుండా ఉండాలంటే ప్రతి ఇంట్లో వారి పిల్లలపై తల్లీదండ్రుల నిఘా తప్పనిసరి అని, అదేవిధంగా ప్రజల సహకారంతో నేరాల నివారణకు ప్రతి కాలనీలో సీసీ కెమెరాల నిఘా ఉండాలన్నారు. ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనని, సమాజంలో చెడు అని తెలిసి పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం కూడా నేరమేనని హితవు పలికారు. ప్రజలు హక్కులు కలిగి ఉండడం ఎంత ముఖ్యమో బాధ్యతగా ఉండడం కూడా అంతే ముఖ్యం అనే విషయాన్ని గమనించాలన్నారు.













ఆ పోలీస్ వెనుక దాగివున్న శ్రమ


పోలీసు అమరులను
ఈ సమాజం ఎప్పటికీ మరవదు

- ఐదు నిమిషాలు విరామముండదు
- ఎండాకాలం, వానాకాలం తేడా లేదు
- గుర్తింపు మాత్రం అంతంత మాత్రమే
- దీర్ఘకాలిక రోగాలతో అనారోగ్యపాలవుతున్న ట్రాఫిక్ సిబ్బంది



(రత్నాకర్. ఇ)

ట్రాఫిక్ విభాగంలో ఎంతకష్టపడి పనిచేసినా గుర్తింపు మాత్రం అంతంత మాత్రమే. అంతేకాదు ట్రాఫిక్ కానిస్టేబుల్ పట్ల సమాజంలో ఓ చిన్న చూపు కనిపిస్తుంది. ఆ పోలీస్ 'తీరు' వెనుక ఎంతో శ్రమదా గివుంది. ఎండనకా, వాననకా విధులు నిర్వహించాల్సిందే. పద్మవ్యూహం లాంటి ట్రాఫిక్ విధుల నుంచి ఐదు నిమిషాలు పక్కకు జరిగారంటే చాలు ట్రాఫిక్ జామ్‌లు... హెూరెత్తే హారన్ల మోతలు.. రయ్‌రయ్ మంటూ వాహనాల శబ్దాలు... ఉదయం స్కూల్, సాయంత్రం ఆఫీస్ సమయాల్లో ఇక చెప్పనక్కర్లేదు.



ట్రాఫిక్ కానిస్టేబుల్ వృత్తి కత్తిమీద సాములాంటిది. చిన్న పొరపాటు జరిగినా ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికం. భానుడు భగ్గుమన్నా... వరుణుడు విజృంభించినా, చల్లి వణుకుపుట్టించినా వారు మాత్రం విధులు నిర్వహించాల్సిందే. లేదంటే గంటల తరబడి జనజీవనం అస్తవ్యస్తమవుతుంది. విధుల్లో ఎంత అప్రమత్తంగావున్నా కొన్ని సందర్భాలల్లో ట్రాఫిక్ జామైతే చాలు వాహనదారులు సహనం కోల్పోతారు. అన్ని మర్చిపోయిన కొందరు పోలీసులపైనే కోపాన్ని ప్రదర్శిస్తారు. అయినా సరే ట్రాఫిక్ విభాగం పోలీసులు విధులు నిర్వహిస్తారు.

వెంటాడుతున్న దీర్ఘకాలిక రోగాలు

జంటకమిషనరేట్ పరిధిల్లో పదేండ్లలో అధిక సంఖ్యలో ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు లక్షల సంఖ్యలో పెరిగిపోయాయి. ఎన్నోరేట్లు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. కాలుష్యం మూలంగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులు నిత్యం రోగాల బారిన పడుతున్నారు. దుమ్మూదూలి, పొగ కాలుష్యంతో వీరికి అధికంగా ఆరోగ్య సమస్యలు తలెత్తు తున్నాయి. కార్బోమో నాక్సైడ్ గాలిలో కలవడంతో చాతి, గుండెకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి. అంతేకాకుండా చూపు మంద గించడం, కీళ్ల సమస్యలు, శబ్దకా లుష్యంతో చెవిటితనం, చర్మవ్యాధులు, బీపీ, షుగర్ లాంటి రోగాల భారిన పడుతున్నారు. ఆయిల్ పొల్యూషన్ కారణంగా క్యాన్సర్, ఆస్తమాలాంటి భయంకరమైన రోగాలు వీరిని వెంబడిస్తున్నాయి. కొన్ని సమయాల్లో విధుల్లో వున్న పోలీసులు ప్రాణాలు సైతం గాలిలో కలుస్తున్నాయి. ఇక రోగాలకు గురైన వారిని బదిలీచేసినా రోగాలు మాత్రం జీవితాంతం వెంటాడుతూనే వున్నాయి.


31 పోలీస్ స్టేషన్లలో 2900 మంది ట్రాఫిక్ సిబ్బంది

ఢిల్లీ, ముంబయి తదితర నగరాలతో పోలిస్తే సిటీలో ట్రాఫిక్ సిబ్బంది సంఖ్య చాలా తక్కువగా ఉంది. హైదరాబాద్‌నగరంలో 31 పోలీస్ స్టేషన్లలో దాదాపు 2900 మంది ట్రాఫిక్ సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్న సిబ్బంద్దే అధిక సమయం పని చేయించాల్సి వస్తోంది. మొదటి షిఫ్ట్ ఉదయం 8గంటల నుంచి రెండు గంటల వరకు, రెండో షిఫ్ట్, 2 గంటల నుంచి రాత్రి 10 గంటలవరకు విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కోక షిఫ్టిలలో 1450 మంది వరకు విధులు నిర్వర్తిస్తుంటారు. 40 ఏండ్ల క్రితం నిర్ణయించిన నియమనిబంధనలనే నేటికీ కొనసాగిస్తున్నారు. దాదాపు 4000 మందికిపైగా సిబ్బంది అవసరమన్నారు. ఉన్నవారితోనే కాలం వెళ్లదీస్తున్నారే తప్పా సరిపడ సిబ్బందిని మాత్రం నియమించడం లేదు.

జాగ్రత్తలు పాటించాలి

ఇతర పోలీసుల మాదిరి ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్న వారికి విధుల మధ్యలో విరామం లభించదు. డ్యూటీకి వచ్చింది మొదలు పూర్తయ్యే వరకు నిలబడి ఉండాల్సిందే. రద్దీ వేళల్లో, వీవీఐపీల మూమెంట్ సమయంలో వీరి బాధలు వర్ణనాతీతం. దుమ్మూదూలీ, పొగా, గాలి కాలుష్యన్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు చాలా అవసరమని వైద్యులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ముక్కుకు మాస్కులు, తలకు హెల్మెట్ దరించాలి. ధూమపానం, మద్యం అలవాటున్నవారు మార్చుకోవాలి. పని గంటలు 8గంటల కంటే ఎక్కువగా మించకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పొగ తాగడం అలవాటు వున్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేస్తున్నారు. మాస్క్ లేకుండా డ్యూటీలు చేయడం ప్రమాద కరమన్నారు.

ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారు, ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ పబ్బాల్ని కూడా త్యజించి ప్రజల కోసం జీవించి మరణించే పోలీసులకు అందునా ప్రాణాలని ఫణంగా పెట్టి ప్రజల కోసం పోలీసులుచేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. భవిష్యత్‌లో పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకురాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశం.



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పోలీసులు వ్యాసరచన, షార్ట్ వీడియోస్ పై పోటీ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో పాల్గొనవలసిందిగా ఎక్స్ వేదికగా వారు కోరారు. పాల్గొనడానికి వ్యాసరచన, షార్ట్ వీడియోస్ అక్టోబర్ 27, 2024 లోపు సమర్పించాలని తెలిపారు.

పోలీసులుగా టాలీవుడ్ హీరోలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టాలీవుడ్‌లో పోలీస్ పాత్ర ఎవర్ గ్రీన్ ఫార్ములా. ఎంతో మంది నటులు ఒంటి మీద ఖాకీ డ్రెస్ వేసుకొని రఫ్ఫాడించారు. ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలుగు సినిమాల్లో పోలీస్ పాత్రలు చేసిన హీరోలపై ప్రత్యేక కథనం.

తెలుగులో ఒకప్పటి అగ్ర హీరోల నుంచి అప్ కమింగ్ హీరోల వరకు చాలా మంది ఖాకీ డ్రెస్ వేశారు.ముఖ్యంగా పోలీస్ స్టోరీ మవీలో సాయి కుమార్ చెప్పిన డైలాగులు ఎవరు మరిచిపోలేరు. అంతకు ముందు వేరే హీరోలకు డబ్బింగ్ చెబుతూ వచ్చిన సాయి కుమార్..ఈ మూవీతో ఓవర్ నైట్ స్టార్ స్టేటస్ దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఎన్నో సినిమాల్లో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించాడు.

మరోవైపు ఎన్టీఆర్ తోటి నటుడైన ఏఎన్నార్...ఆ తర్వాతి తరం నటులైన కృష్ణ, కృష్ణంరాజు, శోభన్ బాబు సహా చాలా మంది హీరోలు ఖాకీ డ్రెస్‌లో అదరగొట్టారు. ఆ తర్వాత తరం విషయానికొస్తే..పోలీస్ ఆఫీసర్ పాత్రలంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చే పేరు రాజశేఖర్. 'అంకుశం' సినిమాతో పోలీస్ అంటే ఇలాగే ఉండాలనే దానికి ఓ ఐకాన్‌గా మారాడు.

ఇక బాలకృష్ణ, చిరంజీవిలు 'రక్త సింధూరం', 'జ్వాలా', 'ప్రతి బంధ్' ఎస్.పి.పరశురామ్, ముగ్గురు మొనగాళ్లు వంటి సినిమాల్లో పోలీస్ ఆఫీసర్ పాత్రల్లో నటించారు. నాగార్జున కూడా 'నిర్ణయం', 'రక్షణ', 'శివమణి' ...రీసెంట్‌గా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో నటించిన 'ఆఫీసర్' మూవీలో పోలీస్ పాత్రల్లో నటించి నటుడిగా మిశ్రమ ఫలితాలను అందుకున్నాడు. వెంకటేశ్ కూడా 'సూర్య ఐపీఎస్', 'సూపర్ పోలీస్' 'ఘర్షణ' వంటి సినిమాల్లో పోలీస్ ఆఫీసర్ పాత్రల్లో నటించి మెప్పించారు.

ప్రెజెంట్ జనరేషన్ హీరోల విషయానికొస్తే...'కొమురం పులి' సినిమాలో పోలీస్ గెటప్లో కనిపించాడు పవన్ కళ్యాణ్.ఆ తరువాత పవన్ కళ్యాణ్.. హారిష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'గబ్బర్ సింగ్' మూవీ కోసం ఖాకీ డ్రెస్ వేసుకున్నాడు. ఈ సినిమా సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత 'గబ్బర్ సింగ్' మూవీకి సీక్వెల్‌గా తెరకెక్కిన 'సర్దార్ గబ్బర్ సింగ్' మూవీలో మరోసారి ఖాకీ డ్రెస్ వేశాడు ఇక 'పోకిరి' సినిమాకోసం తొలిసారిగా పోలీస్ డ్రెస్ వేసి హిట్ కొట్టాడు మహేశ్. ఆ తరువాత 'దూకుడు' సినిమా కోసం మరో సారి ఖాకీ డ్రెస్ వేసుకున్నాడు. ఈ రెండు సినిమాలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముచ్చటగా మూడో సారి మహేష్ . 'ఆగడు'లో ఖాకీ డ్రెస్ తొడిగాడు.

బాద్ షా'లో పోలీస్ డ్రెస్‌లో కనిపించిన హిట్ కొట్టాడు జూనియర్ ఎన్టీఆర్. ఆ తరువాత 'టెంపర్' లో మరో సారి ఖాకీ డ్రెస్ వేసి తన టెంపర్ ఏంటో చూపించాడు. 'వెంకీ సినిమాలో మొదటి సారి ఖాకీ డ్రెస్ వేసి హిట్ కొట్టాడు రవితేజ. ఆ తర్వాత 'విక్రమార్కుడు' సినిమాలో ఖాకీ డ్రెస్‌తో చెలరేగి పోయాడు. అల్లు అర్జున్ 'రేసుగుర్రం' సినిమాలో పోలీస్ డ్రెస్‌లో కనిపించాడు.

నవతెలంగాణ
పోలీసు అమరవీరుల
హైదరాబాద్ | సోమవారం 21, అక్టోబర్ - 2024 దినోత్సవ ప్రత్యేకం
TELANGANA STATE POLICE
Duty Honour Compassion

పర్యాటకం ఒక శక్తివంతమైన సాధనం

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఆసియా ప్రైమ్ మీడియా ప్రతిష్టాత్మక గ్లోబల్ టూరిజం అవార్డుల ప్రదానం



నవతెలంగాణ - బంజారాహిల్స్

శాంతిని పెంపొందించడానికి, సాంస్కృతిక అంత రాలను తొలగించడానికి పర్యాటకం ఒక శక్తివంతమైన సాధనమని తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగంలో శ్రేష్ఠత, వినూత్న ఆవిష్కరణలతో కృషి చేసిన సంస్థలు, వ్యక్తులను ఆసియా ప్రైమ్ మీడియా ప్రతిష్టాత్మక గ్లోబల్ టూరిజం అవార్డులతో సత్కరించిన అనంతరం బంజారాహిల్స్ లోని హెూటల్ తాజ్ డెక్కన్ వేదికగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ అవార్డులను థాయ్లాండ్, సింగపూర్, మలేషియా, నేపాల్, లక్షద్వీప్, మాల్దీవులు తదితర పర్యాటక సంస్థలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చార్మినార్, నాగార్జున సాగర్ డ్యామ్ యునెస్కో అవార్డు పొందిన రామప్ప దేవాలయం వంటి చారిత్రక ప్రదేశాలతో భారతదేశ పర్యాటక పటంలో తెలంగాణ వేగంగా ఆవిర్భవించడాన్ని హైలైట్ చేశారన్నారు. స్థానిక సంఘాలు ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూర్చే గ్రామీణ పర్యాటకం, ప్రాముఖ్యత గురించి గొప్పగా చెప్పారు. సేవలో బెంచ్‌మార్క్‌లను నెలకొల్పినందుకు తెలంగాణ ఆతిథ్య రంగాన్ని ప్రశంసించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అంత ర్జాతీయ సమావేశాలకు కేంద్రంగా మారిన తెలంగాణ రాష్ట్రం పాత్రను కొనియాడారు.

ఆసియా ప్రైమ్ మీడియా రీసెర్చ్ అండ్ నెట్వర్క్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దివ్య జయరామన్ మాట్లాడుతూ ఈ ఏడాది అవార్డుల కోసం థాయ్లాండ్, సింగపూర్, మలేషియా, నేపాల్, లక్షద్వీప్, మాల్దీవులతో సహా దక్షిణాసియా నుంచి దాదాపు 2500 నామినేషన్లు వచ్చాయని తెలిపారు. వాటిలో టూరిజంలో ఇన్నోవేషన్, సుస్థిరత వైపు కృషి చేసిన టాప్ 30 సంస్థలను అవార్డులతో సన్మానించినట్లు పేర్కొన్నారు. అవార్డులు స్వీకరించిన వారిలో నగరానికి చెందిన ఆర్ఎల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వ్యవస్థాపకురాలు అనురాధ చెట్టి, థాయిలాండ్‌కు చెందిన స్వాగతం కేఫ్, రెస్టారెంట్ వ్యవస్థాపకుడు మంజూర్ మహమ్మద్, నేపాల్‌కు చెందిన వెస్ట్రన్ హాస్పిటాలిటీ సీఈఓ షాలిక్ రామ్ అధికారి, మాల్దీవుల నుండి డ్రీమ్స్ గ్రాండ్ హెూటల్, శ్రీలంకకు చెందిన సెలెక్ట్ శ్రీలంక హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ కసున్ దమయంత, లక్షద్వీప్ కు చెందిన కనెక్ట్ లక్షద్వీప్ సీఈఓ మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్, పూణేకు చెందిన ఎంసీఎఫ్ అడ్వెంచరర్స్ వ్యవస్థాపకుడు గణేష్ భానుదాస్ బోరటే, కేరళకు చెందిన సీక్రెట్ రూట్స్ కయాకింగ్ మేనేజింగ్ పార్టనర్ సైపుద్దీన్ ఎన్ఎస్, తమిళనాడుకు చెందిన ఇల్లం హాస్పిటాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ విఘ్నేష్ కుమార్ శివశంకర్, హైదరాబాద్ కు చెందిన డాట్ హాలిడేస్ వ్యవస్థాపకులు శివసుంకర పి.వెంకట కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ శ్వేత బెత్త దినోత్సవం



నవతెలంగాణ సీటీబ్యూరో

ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంటల్ ఫర్ డిజేబుల్ అనే సంస్థ రాజ్ భవన్‌లోని సంస్కృతి హాల్‌లో అంతర్జాతీయ శ్వేత బెత్త దినోత్సవం ఇంటర్ నేషనల్ వైట్ కనే డే ఉత్సవాలను నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ బుర్ర వెంకటేశం పాల్గొని అందులను ఉద్దేశించి వైట్‌కానే డే యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వైట్‌కానే డే అందులకు ఎంతో ఉపకరి స్తుందని తెలియజేశారు. అందులో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను సన్మానించారు. బాలుర పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి కందాల రవీందర్ రెడ్డిని సన్మానించారు.

ఘనంగా ఎంకే చిట్ ఫండ్స్ 2వ వార్షికోత్సవం



నవతెలంగాణ చంపాపేట్

ఖర్మన్ ఘట్‌లో ఎంకే చిట్ ఫండ్స్ 2వ వార్షికోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ ముడుపు రాజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయ కులు రవి ముదిరాజ్, హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ చౌగొని మల్లేష్, గౌర శ్రీనివాస్ పార్టీలకు అతీతంగా హాజరైయ్యారు. గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ పొదుపు ప్రతి మానువుడికి అవసరం ఆ పొదుపు ఈ చిట్ ఫండ్‌లో చేయండి చిన్న ఉద్యోగాలు చేసే వారి నుండి పెద్ద ఉద్యోగం చేసే వారికి మంచి అవకాశమన్నారు. మేనేజర్ కుందేళ్ళ మహేష్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చిట్ ఫండ్ గవర్నమెంట్ సూచనల ప్రకారం మా చిట్ ఫండ్ పని చేస్తుందని కస్టమర్స్‌కి ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ వారి ఆశీర్వాదం తోటి రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పేద వారికి సామూహిక వివాహాలు చేసేందుకు నిర్ణయం

- అఖిల భారత సగర మహాసభ



నవతెలంగాణ-ముషీరాబాద్

సగర ఉప్పర కులంలో పేద వారికి సామూహిక వివాహాలు ఉచితంగా చేసేందుకు తమ కమిటీ నిర్ణయం తీసుకుందని అఖిల భారత సగర మహాసభ చైర్మెన్ గణపతి ఎస్.ప్రభాకర్‌రావు, సగర వైస్ చైర్మెన్ ముత్యాల హరికిషన్ సగరులు తెలిపారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సగర క్షత్రియ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత సగర మహాసభ సంయుక్త ఆధ్వ ర్యంలో వధువరుల ఉచిత వివాహ పరిచయ వేదిక జరిగింది. ఈ సందర్భంగా సుమారు 200ల మంది జంటలు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా వివాహాలు నిర్వహించడంతోపాటు సగరుల అభివృద్ధి కోసం ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర మహాసభ ప్రధాన కార్యదర్శి కొండల అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులు శ్రీరాల శ్రీరాములు, కోశాధికారి కమటం వేణుగోపాల్, ఉపాధ్యక్షులు తంగెడపల్లి శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పర శేఖర్ సగర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభాస్ పుట్టిన రోజు వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ 45వ పుట్టిన రోజును ముషీరాబాద్ నియోజ కవర్గం గాంధీ నగర్ ఘంటసాల ప్లే గ్రౌండ్‌లో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ.భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, ప్రభాస్ పర్సనల్ అసిస్టెంట్ రామకృష్ణ హాజరై టపాకాయలు పేల్చి అనంతరం 400 కిలోల బారి కేక్‌ని అభిమానుల మధ్యలో కట్ చేశారు. ఈ సందర్భంగా యువ నేత జైసింహ మాట్లాడుతూ టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ లో కూడా తనదంటూ శైలిని ప్రదర్శించిన రెబల్ స్టార్ ప్రభాస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఈ.సతీష్, సంఘం సభ్యులు వాసు, వినయ్, భారత్, వెంకట్, ప్రదీప్, సాయి, ప్రేమ్, మొనిత్, ఆనంద్, అజయ్, కాంగ్రెస్ నేతలు శ్రీశైలం యాదవ్, మద్దెల ప్రభాకర్, రమేష్ యాదవ్, మెడి సురేష్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, శేఖర్, భూషణం గౌడ్, పీటర్, నరసింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల మధ్య పిచ్చి మొక్కలు

నవతెలంగాణ చంపాపేట్



నగరంలోని ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గ భవాని నగర్ రోడ్డు నెంబర్ 7 పరిధిలోని రోడ్డు మధ్య ఖాళీ స్థలా లు వద్ద పిచ్చి మొక్కలు పెరిగాయి. పారిశుద్ధ కార్మికులు వైపు రాకపోవ డంతో అపరిశుభ్రంగా ఉండటంతో ఎలుకలు, పందికొక్కులు, పిచ్చి కుక్కలు సంచరిస్తున్నాయి. సాయంత్రం కాగానే కీటకాలు, దోమలు వస్తుండటంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకొని, పిచ్చి మొక్క లు తీసివేయాలని స్థానికులు వెంకటయ్య కోరుతున్నారు.

'కేబీఆర్ ప్రొమేనేడ్' విజయవంతం

నవతెలంగాణ-హైదరాబాద్









హైదరాబాద్ సంస్కృతి కళలను భావి తరాలకు స్ఫూర్తినివ్వడానికి నేడు అక్టోబర్ 20న జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కేబీఆర్ పార్కులో నిర్వహించిన ప్రజా సంభారాలు విజయవంతమయ్యాయి.కేబీఆర్ పార్కు ల్లో గల ముఖ ద్వారాల వద్ద పిల్లలకు పెద్దలకు ఒక్కొక్క గేటు వద్ద పెయింటింగ్, చిత్రలేఖనం, లైవ్ మ్యూజిక్ లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా పాలన కార్యక్రమం పురస్కరించుకొని ప్రభు త్వం ఆదేశాల మేరకు రాష్ట్ర సాంస్కృతి సంప్రదా యాలు భావి తరాలకు అందించాలనే సంకల్పంతో జీహెచ్ఎంసీ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ప్రోద్బలంతో జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి గతంలో ఎం.జె మార్కెట్ లో గజల్ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన పిదప కేబిఆర్ పార్కులో కేబీఆర్ పార్కులో కేబీఆర్ ప్రొమేనేడ్ (కేబీఆర్ ప్రోమేనేడ్) పేర ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు సాగిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. చిన్నపిల్లలతో పాటు పెద్దలు వృద్ధులకు కుటుంబంలోని సభ్యులు అందరూ పాల్గొనే విధంగా చాలా ప్రోగ్రాంలు ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ గా బదిలీ అయిన ఆమ్రపాలి కాట ప్రజా సంబరాలు కార్యక్రమాలను ప్రారంభించగా నూత నంగా వచ్చిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి కూడా కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. నగరానికి సెంటర్‌గా ఉన్న కేబిఆర్ పార్కు వద్ద ఆది వారం ప్రజా సంబరాలు కార్యక్రమాలను చేపట్టడం ఆశించిన ఫలితాలు వచ్చాయి. నగర ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జీహెచ్ఎంసీ సంకల్పానికి పూర్తి మద్దతు ఇచ్చినట్లు అయ్యింది. సంస్కృతి, కల్చర్ పునరుద్ధరించడం వలన భావితరాల వారికి అందించాలనే ఉద్దేశ్యంతో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రజా సంబరాలు నగర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నారు. ఒక్కొక్క జోన్ పరిధిలో ప్రాచుర్యం పొందిన పార్కుల్లో పదేశాలలో ఏర్పాటు చేయనున్నారు. సంగీతం, సెల్ఫీ ఫోటో, పిల్లలకు పెద్దలకు స్పోర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్, చిత్రలే ఖనంపై పోటీలు ఏర్పాటు చేసి వారిని గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ఏర్పాటు చేసిన కార్యక్రమాలను స్టాల్స్ లను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

'పరీక్షలు వాయిదా వేయబోమని సీఎం ప్రకటించడం దుర్మార్గం'

- గ్రూప్-1 పరీక్షల సమస్యలపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి మొండి వైఖరి మంచిది కాదు
- రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేయబోమని రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించడం దుర్మార్గమైన చర్యగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అభివర్ణించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ అధ్యక్షతన ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని, రిజర్వేషన్ల అమలులో అక్రమాలు జరిగాయని, దీనికి సంబంధించిన జీవో నెంబర్ 29ని ఎత్తివేసి ఈ కులాలకు న్యాయం చేయాలని గత 15 రోజులుగా నిరుద్యోగులు ఉద్యమాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మొండ గా వ్యవహరిస్తూ నిరుద్యోగులపై దారుణంగా లాఠీ చార్జీ చేయడం దుర్మార్గమ న్నారు. గ్రూప్-1 ఫిలిమినరీ పరీక్షలలో అన్యాయం జరిగిందని, గత మూడు నెలల క్రితమే దీన్ని మార్చాలని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరపకుండా ఉద్దేశపూర్వకంగానే ఈ కులాలకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు రావద్దనే కుట్రతోనే తప్పులను సరిచేయ డానికి ముందుకు రావడం లేదన్నారు. సుప్రీంకోర్టు 'రిటెన్ షా' అనే కేసులో 2004లోనే మొదట ఓపెన్ కాంపిటీషన్ ఫలితాలు ప్రకటించాలని, ఓపెన్ కాంపిటీషన్ లాస్ట్ కటాఫ్ ముగిసిన తర్వాతనే రిజర్వేషన్లు ప్రారంభించాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు అమలు చేసే విధానంపై సుప్రీం కోర్టు, వివిధ బీసీ కమిషన్లు స్పష్టమైన విధానం ప్రకటించాలన్నారు. మొదట మెరిట్ ఓపెన్ కాంపిటీషన్ లో వచ్చిన వారిని రిజర్వేషన్ల కింద లెక్కించరాద న్నారు. ఈ విధానం అన్ని స్థాయిలలో పాటించాలని కోర్టు తీర్పులు చెప్పాయని, కానీ గ్రూప్-1లో ఈ విధానం పాటించలేదన్నారు. మెరిట్‌లో వచ్చిన వారిని ఓపెన్ కాంపిటీషన్‌లో వచ్చిన వారిని రిజర్వేషన్ క్రింద లెక్కించి అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఈ విధానం వల్ల 10 వేల మందికి అన్యాయం జరిగిందన్నారు.ఈ విధానాన్ని సరిచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేసే జీవో నెంబర్ 55ను అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ 29ని తప్పని దేశమంతా గగ్గోలు పెడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి, అధికారులు మాత్రం వితండవాదం చేస్తూ నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే జీవో నెంబర్ 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠ పోకుండా తప్పులను సరిదిద్ది పరీక్షను వాయిదా వేస్తే తన ప్రతిష్ఠనే పెరుగుతుందని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, రాష్ట్ర నాయకులు రాందేవ్, మహేష్, శివకుమార్, నిఖిల్, బీసీ నేతలు సి.రాజేందర్, నందగోపాల్, రామ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాల లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-ముషీరాబాద్

బతుకమ్మ సంబరాల లక్కీ డ్రా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అడిక్ మెట్ డివిజన్ రాంనగర్ గుండు అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు లక్కీ డ్రా విజేతలకు ఆదివారం బహుతుల ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీడ్రా విజేత లకు బహుమతులు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పోటీలు వైభవంగా నిర్వహించడంతో పాటు కానుకలు అదించడం అభినంద నీయన్నారు. సంస్కృతి, సంప్రాదాయాలను వైభవంగా నిర్వహించడం ప్రసంశనీయన్నారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి సృజన, రెండవ బహుమతి బి. స్వప్న గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతిధులు నేత శ్రీనివాస్, కొండపల్లి మాధవ్, బి.శ్రీనివాస్ రెడ్డి, శ్యామసుందర్, విజయ్ యాదవ్, ర్యాగటి నరేష్, జగదీష్, కరణం సురేష్, గిరి, అస్లాం, సాయిప్రసన్న, బొట్టు శ్రీను, ఎ.శ్రీనివాస్, యాదగిరి నేత, గోపి, రామారావు, అంబిక శివలు తదితరులు పాల్గొన్నారు.

'అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విజయరెడ్డి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఖైరతాబాద్ నియోజకవర్గం, హిమాయత్ నగర్ డివిజన్‌లోని రాజ్ మొహల్లాలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయరెడ్డి పాల్గొని, అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



దీపాలతోనే 'దీపావళి' జరుపుకుందాం..

- పర్యావరణాన్ని కాపాడుకుందాం..
- ప్రముఖ మిమిక్రీ కళాకారులు సినీ దర్శకులు కళా రత్న మల్లం రమేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

సాంప్రదాయకంగా దీపాలతోనే దీపావళి జరుపుకుం దామని ప్రముఖ మిమిక్రీ కళాకారులు, సినీ దర్శకులు కళారత్న మల్లం రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (హెచ్‌సీఎఫ్) ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లం రమేష్ హాజరై మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి మనం మన సాంప్రదాయం ప్రకారం దీపాలతోనే దీపావళి జరుపుకుంటున్నామన్నారు. అజ్ఞానం మీద జ్ఞానం విజయం, చీకటి మీద వెలుగు విజయం కాబ ట్టి ఇది వెలుగుల పండుగ అని అన్నారు. ఈ టపాకాయల మధ్యలో వచ్చాయని, వీటిని మధ్యలోనే వదిలేద్దామన్నారు. పటాకులలో వాడే రసాయనాలు చాలా ప్రమాదకం మైవన్నారు. ప్రధాన కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ ప్రమాదకరమైన టపాకాయల వల్ల భారీ శబ్దాల వలన శబ్ద కాలుష్యం పెరిగి మెదడు సంబంధిత వ్యాధులకు, ఊపిరి తిత్తులకు, చర్మవ్యాధులకు, హైపర్ సెన్సిటివిటీ, క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. సాంప్రదాయంగా దీపాలతోనే దీపావళి జరుపుకుందాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జిందాబాద్ నాయకులు నాగేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, రాజమౌళి, సంగీత, లలిత, శ్రీవల్లి, మేఘన, శ్వేత, సైదులు, నాగేష్, గోపాల్, శంకర్, రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'కులగణన సర్వేలో విశ్వకర్మ కులంగా రాయించుకోవాలి'



- తెలంగాణ అఖిల భారతీయ విశ్వకర్మ మహా సభ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కుల గణన సర్వే కార్యక్రమంలో గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో జీవనం సాగిస్తున్న విశ్వ బ్రాహ్మణులందరూ కులగణన కోసం వచ్చిన అధికారులతో కులం పేరు 'విశ్వకర్మ' గా రాయించుకోవాలని తెలంగాణ అఖిల భారతీయ విశ్వకర్మ మహా సభ సూచించింది. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్వకర్మ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి, పట్నాల సావిత్రి తదితరులు మాట్లాడు తూ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణులుగా బీసీ-బీ 21 దేశంలో విశ్వకర్మగా ఓబీసీ 59 ఉన్నందున రాష్ట్రం, దేశంలో ఒకే రకంగా ఉండేందుకు విశ్వకర్మ కులంగా రాయించుకుంటే సరిపోతుందన్నారు. పిల్లల కుల సర్టిఫికెట్లపై విశ్వకర్మగా ప్రతిఒక్కరూ రాయించుకుని తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విశ్వ బ్రాహ్మణ సోదరి,సోదరీమణులు గమనించి కులగణనలో విశ్వకర్మ కులంగా మాత్రమే నమోదు చేసుకో వాలని వారు కోరారు. ఈ సమావేశంలో విశ్వకర్మ మహా సభ గౌరవ సలహాదారులు అదంకి కృష్ణమాచారి, కోశాధి కారి అవంచ మురళీధరచారి, అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి, యూత్ నాయకులు కౌలే అభిషేక్, మహిళా విభాగం నాయకులు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ కళలో శిక్షణ పొందాలి



- హైదరాబాద్ టైక్వాండో అధ్యక్షులు మాస్టర్ బి.కృష్ణ

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ కలలో శిక్షణ పొందాలని హైదరాబాద్ టైక్వాండో అధ్యక్షులు, మాస్టర్ బి.కృష్ణ అన్నారు. విద్యానగర్ టిఆర్టి కాలనీ జీహెచ్ఎంసీ,ప్లే గ్రౌండ్ భాగ్యనగర్ లోని టైక్వాండో అసోసియేషన్ ఆఫ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్, టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, రఘు ఆధ్వర్యంలో బెల్ట్, గ్రేడింగ్, కలర్ బెల్ట్, సర్టిఫికెట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ టైక్వాండో అధ్యక్షు లు మాస్టర్ బి.కృష్ణ హాజరై 60 మందికి కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. సర్టిఫికెట్ పొంది న వారిని అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఈ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే రక్షణ కొరకు ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు కూడా దీంట్లో శిక్షణ నేర్చుకుంటే చదువుతోపాటు ఆత్మ రక్షణ వల్ల ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎగ్జామినర్ మాస్టర్ కృష్ణ, లక్ష్మీ నారాయణ, కోచస్, మనీష్, స్వామి, రాకేష్, అనిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

భాషలు వేరైనా భావాలు ఒక్కటే

నవతెలంగాణ-ధూల్‌పేట్



భాషలు వేరైనా భావాలు ఒక్కటేనని కవి సమ్మేళనంలో సద్భావనా సౌరభాలు వెల్లివిరిస్తా యని సమ్మేళనంలో నలుమూలల నుంచి తరలి వచ్చిన కవులు తమ కవితా గానాన్ని వినిపిం చారు. పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్శిటీ సమావేశమందిరంలో ముహమ్మద్ ప్రవక్త శాంతి సందేశంపై జరిగిన కవి సమ్మేళనంలో కవులు తమ కవితా గానాన్ని వినిపించారు. ప్రముఖ కవి, అనువాదకులు, రచయిత అబ్దుల్ రషీద్ కన్వీనం గా వ్యవహరించారు. ముహమ్మద్ ప్రవక్త మాన వాళికి అందించిన మహోపకారాలను తమ కలాలలో లిఖించి గళాలద్వారా వినిపించిన తీరు ఆద్యంతం అద్భుతంగా సాగింది. అందరినీ శాలు వాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజే శారు. ప్రముఖ సినీ గేయరచయిత సాధనాల వెంకటస్వామి నాయుడు, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి, ప్రముఖ కవయిత్రి గిడుగు కృష్ణకాంతి, ప్రముఖ నవల రచయిత్రి అనురాధ తదితరుల చేతుల మీదుగా కవులకు శాలువా, మెమొంటోల తో సత్కరించారు. ఇదారె అదబె ఇస్లామీ సంస్థ నిర్వహించిన ఈ సమ్మేళనంలో ఆ సంస్థ అధ్యక్షులు షోయెబుల్ హఖ్ సభాధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా కవులు మాట్లాడుతూ.. భాషలు వేరైనా భావాలు ఒక్కటే అన్నారు. కవి సమ్మేళనంలో సద్భావనా సౌరభాలు వెల్లి విరిస్తాయన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

- డాక్టర్ పి. విద్యాసాగర్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్



పోస్టల్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానా న్ని కొనసాగించాలని చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ తెలంగాణ సర్కిల్ హైదరాబాద్ డాక్టర్ పి. విద్యాసాగర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ పోస్టుమాన్ అండ్ ఎంపీఎస్టీఆర్-సీ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే సర్కిల్ సమావేశాల ప్రారంభ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పి. విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ... 8వ వేతన సవరణ కమిటీని వేసి ఇప్పుడున్న ఆర్థిక విధానానికి అనుగుణంగా వేతనాలను పెంచాలని, కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖను ప్రయివేట్ పరం చేయాలని ఆలోచనను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమిస్తూ తమ సమస్యల పరిష్కా రానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐయూపీఈ సర్కిల్ సెక్రెటరీ ఎం. కృష్ణ. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్ నాయకులు జి. హైమావతి, వాసిరెడ్డి శివాజీ, జానాబ్నిసార్ ముజ్వార్, టీఎన్ రహేత్, బి. కృష్ణారావు, శంకర్, రిసపన కమిటీ చైర్మెన్ సిహెచ్ నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ యు. హనుమంతరావు, కార్యదర్శి ఎన్ శ్రీకాంత్, కోశాధికారి కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి'

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే బీసీల భవిష్యత్తుకు ప్రమాదం ఉందని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో రెండు శాతం లేని ఓసీ కులాల్లోని పేదల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో పార్లమెంట్‌లో బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేసి ఈ చట్టం చేశారని విమర్శిం చారు. విద్యా ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేస్తున్నా రని, దీని వల్ల ఓసీల్లోని సంపన్నులు సైతం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు సమర్పించి అవకాశా లను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. దీంతో అత్యధికంగా మార్కులు వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రావడం లేదన్నా రు. అతి తక్కువ మార్కులు వచ్చిన ఓసీల అవకాశాలు వారు తన్నుకు పోతు న్నారన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కేంద్ర సర్కార్, ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల ప్రకారమే కేంద్ర శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి డైరెక్షన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్, సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వేగవంతం చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీల అవకాశాలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం బీసీలు వెంటనే సామాజిక ఉద్యమం చేపట్టాలని ఆయన సూచించారు.

స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాలలో

గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్ప్రింగ్ హిల్స్ మోంటెస్సోరి పాఠశాల నందు " గ్రాండ్ పేరెంట్స్ డే "వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ డి.అరుణ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నాయనమ్మ, అమ్మమ్మ తాతయ్యలతో పాఠశాల ప్రాంగణం శనివారం కళకళలాడింది. విద్యార్థులు తమ గ్రాండ్ పేరెంట్‌లకు పాద పూజలు చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూసి తాతయ్యలు, నాన్నమ్మలు, అమ్మమ్మలు సంతోషం వ్యక్తం చేశారు.. పాఠశాలకు విచ్చేసిన విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్‌కి ఆటలు, వినోద భరితమైన కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ఇచ్చారు. ఈ సంధ్బంగా ప్రిన్సిపల్ డి అరుణ మాట్లాడుతూ..తమ పాఠశాలలో పిల్లలకు ఒత్తిడి లేని విద్యను అందించటమే తమ ధ్యేయమన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు తగ్గుతున్నాయన్నారు. చిన్నచిన్న కుటుంబాల్లో తాతయ్య, నానమ్మ, అమ్మమ్మలతో పేరెంట్స్‌కి దూరంగా జీవిస్తున్నారన్నారు. ఉమ్మడి కుటుంబంలో నానమ్మలు, తాతయ్యల అవసరాన్ని తల్లిదండ్రులు బాల్యంలోనే విద్యార్థులకు తెలియచేయాలని కోరారు. పిల్లలు వారి తాతయ్య, నాన్నమ్మల ప్రేమలో గడపలేకపోవడం వల్ల నైతికవిలువలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అధిగమించేందుకే తమ పాఠశాలలో కుటుంబ వ్యవస్థ గురించి తెలియ చేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. గ్రాండ్ పేరెంట్స్ తమ మనవళ్ళు, మనమరాళ్ళతో కొద్దిసేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాందాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

- **ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి**

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్



శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయం అని ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం. వారి సేవలు వెల కట్టలేనివి. నిరంతరం పోలీస్‌లు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. అబ్దుల్లాపూర్ మెట్ మండలం గ్రామాలు నగర శివారు ప్రాంతాలు కావడంతో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజా రక్షణలో పోలీసులు ఎల్లప్పుడు ప్రజల కోసం పనిచేస్తారు. యువత దుష్ప్రభాల వైపు వెళ్లకుండా అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నతాధికారులతో కలిసి అవగాహన శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది. మత్తు పదార్థాలను అరికట్టడం పాటు ప్రజా సేవయే ధ్యేయంగా ముందుకు వెళ్తాము. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరులకు జోహార్లు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

షవర్మా సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్‌లో పలు షవర్మా సెంటర్లపై జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో కాలం చెల్లిన పదార్థాలు, నిలువ చేసిన చికెన్ గుర్తించారు. ఈస్ట్ మారెడు పల్లిలోని ముజ్ తాబా గ్రిల్స్, ప్యారాడైజ్ మెట్రోస్టేషన్ షాషా షాందార్ షవర్మా ,రోల్స్ ఆన్ వీల్స్, సికింద్రాబాద్ మెట్రో సింక్షవర్మా సికింద్రాబాద్ ఏషియన్ చో,సింక్ షవర్మా సెంటర్లలో తనిఖీలు నిర్వహించిన అధికారులు ఈ సెంటర్లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని గుర్తిం చారు. షవర్మ తయారు చేసే చోటు పరిసరాలన్ని అపరిశుభ్రంగాఉన్నాయని పేర్కొన్నారు. షవర్మాలో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలుపుతున్నట్టు గుర్తించారు. షవర్మాకు ఉపయోగించే మాంసం చాలా రోజులుగా నిలువ ఉంచినట్టుగా గుర్తించిన అధికారులు అందులో వాడే పన్నీర్ కు ఎలాంటి లేబుల్స్ లేవని, గడువుతీరిన వాటిని స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు.అలాగే షవర్మా సెంటర్లలో వెజ్టేరియన్, నాన్ వెజ్టేరియన్ ఐటెమ్స్ ఒకే ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ముజ్ తాబా, రోల్స్‌ఆన్ వీల్స్ షవర్మా సెంటర్లకు లైసెన్స్‌లను డిస్ ప్లేచేయలేదని, షాందార్ షవర్మా సెంటర్‌కు ఎలాంటి లైసెన్స్ లేదనిఅధికారులు తెలిపారు.ఈ సెంటర్లను సీజ్ చేసినట్టు తెలిపారు.

మండల స్వామి మరణానికి తెలంగాణ సాహిత్య అకాడమీ నివాళి



నవతెలంగాణ-కల్చరల్

మండల స్వామి మరణంతో తెలుగు సాహిత్యానికి తీరని లోటని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మండల స్వామి కృషి మరువరానిదన్నారు. డాక్టర్ రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ సాహిత్యమే శ్వాస, ధ్యాసగా బతికిన మనిషిగా మండల స్వామిని పేర్కొంటూ తెలంగాణ సాహిత్య పరిషత్తు విద్యార్థిగా చెబుతూ పత్రికల్లో వారి రచనలు ఉన్నాయన్నారు. మండల స్వామి మరణానికి కార్యదర్శి బాలాచారి నివాళి అర్పిస్తూ తెలంగాణ సాహిత్య అకాడమి తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయం..



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- సిటీబ్యూరో

విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. విద్యార్థుల్లో సైన్స్ టెంపర్ పెంచేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. చెకుముకి పరీక్షలో హైదరాబాద్ విద్యార్థులు అందరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ.... గత 36 ఏండ్లుగా విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు పెంపొందించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏటా 10 లక్షల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని వివరించారు. చెకుముకి పరీక్షను నాలుగు దశల్లో నిర్వహిస్తామని చెప్పారు. పాఠశాల, మండల ,జిల్లా, రాష్ట్రస్థాయిలో ఈ పరీక్ష జరుగుతుందని చెప్పారు. 8, 9 ,10 వ తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనాలని కోరారు .వివిధ స్థాయి పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరంలోనూ 20,000 మంది విద్యార్థులు ప్రతి ఏటా చెకుముకి సైన్స్ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల వరప్రసాద్, సోషల్ సోషల్ మీడియా సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ లింగస్వామి, జెవివి హైదరాబాద్ నగర నాయకులు రవీంద్రబాబు, శ్రీనివాస్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలే సీపీఐ(ఎం) ఎజెండా

- నవంబర్ 30 నుంచి పార్టీ నగర 23వ మహాసభలు
- పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. శ్రీనివాస్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రజా సమస్యలపై పోరాటాలే సీపీఐ(ఎం) ఎజెండా అని పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ తెలిపారు. వెంగళరావు నగర్ డివిజన్ బ్రహ్మం టాలెంట్ స్కూల్లో 23వ హైదరాబాద్ నగర మహాసభల ఆహ్వాన సంఘం మీటింగ్ ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పార్టీ హైదరాబాద్ నగర 23వ మహాసభలు నవంబర్ 30, 31, డిసెంబర్ 1 తేదీలు అంటే మూడు రోజులు శ్రీనివాస్ నగర్ వెస్ట్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండా అని,పజా సమస్యలపై అజెండాగా పోరాడుతామని తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. నగరంలో ఈఎస్ఐ కుంభకోణాన్ని బయటపెట్టి పోరాడామని, ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడాలని, ఆర్టీసీ బస్సులు పెంచి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, మెట్రో ట్రైన్ మూడు కోచ్‌లను - ఆరు కోచ్‌లు చేయాలని, ఎంఎంటీఎస్ రైళ్ల పెంచాలని, సమయపాలన పాటించాలని పోరాడామని చెప్పారు. మూసీ ప్రాంతంలో నష్ట పోయే ప్రజలందరికీ నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు రూ. 26,000 ఇవ్వా లని, ఈఎస్ఐ పీఎఫ్ సమస్యల పైన, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాలు తగ్గించాలని అనేక పోరాటాలు నడిపిన సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మహాసభలు 200 మంది డెలిగేట్స్‌తో జరుగుతాయన్నారు. ఇందులో ప్రజా సమస్యలు చర్చించుకొని హైదరాబాద్ జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. పార్టీ సిటీ కార్యదర్శ వర్గ సభ్యులు ఎం వెంకటేష్, ఎం దశరథ్ కమిటీని ప్రకటించారు. ఆహ్వాన సంఘం చైర్మెన్‌గా సీహెచ్ చంద్రశేఖర రావు, ప్యాట్రన్స్‌గా పోసాని సుబ్బారావు హైకోర్టు అడ్వకేట్, రాజేష్ అడ్వకేట్, ఉపాధ్యక్షులుగా జి శ్యామల రాజన్ బాబు, టి.సాయి శేషగిరి రావు , స్వామి, పిట్టల లింగయ్య ,టీవీ కె ప్రసాద్. కార్యదర్శిగా రాపర్తి అశోక్, పాపారావు కె.యాదగిరి, వై.యాదగిరి, వందమంది పార్టీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

పూలే బీసీ విదేశీ విద్యానిధి పథకానికి నిధులు విడుదల చేయాలి



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ

పూలే విదేశీ విద్యా నిధికి విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పించినట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విదేశాలలో చదువుకునే మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున విదేశీ విద్యా నిధి పథకం అమలు చేస్తున్నదని, అది వస్తుందనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని తెలిపారు. అయితే గత రెండు సీజన్ ల నుంచి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారే గానీ ఆ తర్వాత వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. పూలే విదేశీ విద్యానిధి పథకానికి నిధుల విడుదల చేయాలని, అర్హులైన వారిని జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం జనవరి,ఆగస్టు మధ్యలో ఐదు వేల మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని, నెలలు గడుస్తున్నా అభ్యర్థులను ఖరారు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పూలే విదేశీ విద్యా నిధికి సంవత్సరానికి 300 మంది విద్యార్థులను ఎంపిక చేస్తున్నారని, ఆ సంఖ్యను 3,000 పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్, రవీందర్ పాల్గొన్నారు.

నార్త్ జోన్ పరిధిలో వరుస ఘటనలు బాధాకరం



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ఎంతో ప్రశాంతంగా ఉండే నార్త్ జోన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలు ఎంతో బాధను కలిగిస్తున్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన కార్యాలయం వద్ద సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయ పరిధిలోని బస్తీవాసులు, పలువురు ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పరిధిలోని ప్రజలు పలువురు పోలీసు బందోబస్తు, ఆందోళనల కారణంగా తాము పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసి వారం రోజులు కావస్తున్నదని, నేటి వరకు వివిధ రకాల ఆందోళనలు, నిరసనలతో ఆ ప్రాంతం మొత్తం ఒక భయానకమైన వాతావరణాన్ని తలపిస్తున్నదని తెలిపారు. దీనికి ముగింపు పలికి ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విగ్రహం ధ్వంసం, లాఠీ చార్జి వంటి ఘటనలు ఎంతో బాధాకరం అన్నారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతం, ఈ ప్రాంత ప్రజలతో ఉన్న సత్సంబంధాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ ఆందోళనలు మరింత అదుపు తప్పకుండ చూడాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. పరిష్కారం దిశగా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ కమిటీ బస్తీ వాసులతో సంప్రదింపులు జరుపుతుందని తెలిపారు. విగ్రహ ధ్వంసం జరిగిన ఆలయ సంప్రోక్షణ కు ఏం చేయాలనే విషయాలపై పండితుల సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. మంగళవారం బస్తీ ప్రజలు, ఆలయ కమిటీ, పండితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ లు టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, నామన శేషుకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, బస్తీకి చెందిన గబ్బర్ సింగ్ సాయి తదితరులు ఉన్నారు.

గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.కుమార్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో లైబ్రరీయన్‌గా సేవలు అందిస్తున్న బోయా కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2 రెవిన్యూ డివిజన్స్ 16 మండలాలు 55 ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన 3200 మంది సభ్యులతో కూడిన ఈ సంఘం ఎన్నికలు హైదరాబాద్ టీజీఓ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ ప్రస్తుతం ఓయూ గెజిటెడ్ ఉద్యోగుల నేతగా ఉన్నారు.కొన్ని సంవత్సరాలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సుదీర్ఘంగా పోరాటాలు చేశారు. పలువురు ఓయూ ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వీసీల ప్రకటనలో లంబాడి ప్రొఫెసర్లకు అన్యాయం

- గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రెగ్యులర్ వీసీలలో లంబాడి ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం కోసం లంబాడీలు ప్రముఖ పాత్ర పోషించారని అలాంటి పెద్ద సామాజిక వర్గం నుండి రెగ్యులర్ వీసీల ప్రకటనలో లంబాడి ప్రొఫెసర్లకు స్థానం ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి మిగతా రెగ్యులర్ వీసీల ప్రకటనలో కచ్చితంగా లంబాడి ప్రొఫెసర్లకు న్యాయం చేసే విధంగా ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు.

మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయండి



- డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి డా. పల్లెర్ల సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఓయూలో జరిగిన ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణను అమలు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయకుండా డి.ఎస్.సి నియామకాలు చేపట్టి, అలాగే త్వరలో నిర్వహించే గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగ నియామకాల్లో మాదిగ విద్యార్థి, నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్రోహం చేస్తున్నదని తెలిపారు. ఈ మోసానికి నిరసనగా ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 24 న వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర యూనివర్సిటీ ల మాదిగ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో ఉన్న అన్ని యూనివర్సిటీల మాదిగ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడిపల్లి రఘువరన్ మాదిగ , రాష్ట్ర నాయకులు ఏడెల్లి అజయ్ మాదిగ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు ఆదిత్య మాదిగ, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఈదుల రాజీవ్ ప్రదీప్ మాదిగ, జిల్లా కార్యదర్శి కొండూరి సుచేంద్ర మాదిగ, నాయకులు చిప్పలపల్లి ప్రశాంత్ మాదిగ, మహేందర్ మాదిగ,విజయ్ మాదిగ, వినయ్ మాదిగ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం ద్రోహమే



- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని.. ఎస్సీ వర్గీకరణ విషయం లో హర్యానా ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో తెలంగాణను మొదటి స్థానంలో నిలుపుతానని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి మాదిగ జాతిని దారుణంగా మోసం చేశాడని మండిపడ్డారు. కమిటీలు, కమిషన్ల పేరుతో అధ్యయనం చేయకుండా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకొచ్చి దేశంలోనే తొలి రాష్ట్రంగా నిలిచిన హర్యానా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గ మాదిగల ధర్మయుద్ధ సమాయత్త సదస్సు బౌద్ధనగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హల్ లో పార్సిగుట్ట నందు దప్పు మల్లిఖార్జున్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ మీద రేవంత్ రెడ్డి మాటలు చెప్పి కోతలరాయుడిగా మిగిలిపోయాడు కానీ హర్యానా సీఎం నయబ్ సింగ్ సైనీ ఎస్సీ వర్గీకరణను అమలు చేసి ఆచరణలో నిబద్ధతను చాటు కొని ప్రజా నాయకుడిగా మిగిలిపోయాడన్నారు.ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి అందుకు విరుద్ధంగా 11062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు.మరో రెండు నెలల్లో ఎస్సీ వర్గీకరణ లేకుండానే గ్రూప్ -1,2,3,4, వైద్య ఆరోగ్య శాఖలోని పోస్టులను భర్తీ చేయడానికి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని అన్నారు. మాలలకు తొత్తుగా మారిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలన్నీ నిలిపివే యాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 25 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల్లో మహాసభలు నిర్వహిస్తున్నామని, 30న హైదరాబాద్ లో నిర్వహించే సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరసింహారావు మాదిగ, రాష్ట్ర నాయకులు సికింద్రాబాద్ కోఆర్డినేటర్ నల్లిమెల విజయరావు మాదిగ, చెందేటి వేణుగోపాల్, హెూలీ దాసరి సంఘం నాయకులు కష్ణ హెూలీ దాసరి, దేవేందర్ మాదిగ, కొప్పుల సాయికుమార్ మాదిగ, మురళీధర్ మాదిగ, దప్పు మహేష్ మాదిగ, తదితర నాయకులు పాల్గొన్నారు.



చైర్మెన్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మెన్ ప్రొ.బాలకృష్ణ రెడ్డి, వైస్ చైర్మెన్‌ను యూటీఏసీటీఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ కాంట్రాక్ అధ్యాపకుల రాష్ట్ర ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ చైర్మెన్ మాట్లాడుతూ ఇటీవల కాంట్రాక్ట్ అధ్యాపకులు సుదీర్ఘ కాలంగా రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా యూనివర్సిటీ లను అభివృద్ధి పథంలో నడిపేందుకు పని చేస్తున్నారని తెలిపారు. వారికి అన్ని వసతులు, సదుపాయాలు లేనప్పటికీ ఎంతో ఓపికతో పని చేస్తున్నారన్నారు. కానీ మీడియాలో తాను అనని మాట లను తప్పుగా ప్రచారం చేశారని అన్నారు. తాను కాంట్రాక్ట్ అధ్యాప కుల పట్ల సానుకూల దక్పథం కలిగి ఉన్నట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ చెప్పారని కాంట్రాక్టు ప్రొఫెసర్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎ. పరశురాం, డా. భూమయ్య డా. జితేందర్ రెడ్డి, డా. రవి, శ్రీనివాస్, బాలకోటి, విజయ్ పాల్గొన్నారు.



టీఎన్జీఓఎస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి ఉద్యోగుల దీర్ఘకాలపు సమస్యలపై వినతి పత్రం అందించారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ.. అన్ని సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, నాలుగో తరగతి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.
నవతెలంగాణ- సిటీబ్యూరో

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన డాన్ హై స్కూల్ విద్యార్థి



నవతెలంగాణ- సిటీబ్యూరో

డాన్ హై స్కూల్ విద్యార్థి మొహమ్మద్ ఫాజిల్ రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికయ్యాడు. జిల్లా విద్యాశాఖధికారిని ఆర్ రోహిణి ఆదేశాల మేరకు జిల్లా సైన్స్ అధికారి సి ధర్మేందర్ రావ్ జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌ను అమీర్‌పేట్ మండలంలో సిస్టర్ నివేదిత హై స్కూల్‌లో నిర్వహించారు .జిల్లా లోని అన్ని పాఠశాల లో 8 నుంచి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు సైన్స్ సెమినార్‌లో పాల్గొన్నారు. సైదాబాద్ మండలం డాన్ హై స్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మొహమ్మద్ ఫాజిల్ జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికాయ్యాడు. ద్వితీయ స్థాయి అమీర్పేట్ మండలం సిస్టర్ నివేదిత స్కూల్ విద్యార్థి కీర్తన , తృతీయ స్థాయి అంబర్పేట్ మండలం భారతీయ విద్యా భవన్ శ్రీ నాగ హరి సాధించారు .

మొదటి స్థానం పొందిన విద్యార్థి 29 అక్టోబర్ 2024న రాష్ట్ర స్థాయిలో జరిగే సెమినార్ పాల్గొంటారు. అందులో అత్యుత్తమంగ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు 20 నవంబర్ 2024 ముంబైలో నెహ్రూ సైన్స్ సెంటర్ లో జరిగే జాతీయ స్థాయికి ఎంపికవుతారని జిల్లా సైన్స్ అధికారి సి ధర్మేందర్ రావ్ తెలిపారు

బ్రహ్మకుమారీస్ సేవలు విలువైనవి



- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎలాంటి స్వలాభం ఆశించకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారీస్ సేవలు ఎంతో విలువైనవని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లో బ్రహ్మకు మారీస్‌కు చెందిన నూతనంగా నిర్మించిన శాంతి భవన్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం సిక్ విలేజ్ లోని ఇంపీరియల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిత్యం అనేక పనులతో తీవ్ర ఒత్తిళ్లకు లోనయ్యే వారు రోజులో కొద్ది సమయం బ్రహ్మ కుమారీస్ కార్యక్రమాలలో పాల్గొంటే ఎంతో ఉపశమనం పొందుతారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. దేశ విదేశాలలో ఈ సంస్థ ద్వారా లక్షలాది మందికి విశేషమైన సేవలు అందిస్తూ మన్ననలను పొందుతున్నారని తెలిపారు సుమారు 20 విభాగాల ద్వారా అవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ మానవుడు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో పయనించాలనే సూక్తులతో చేస్తున్న కషి ఎనలేనిదని అన్నారు. భగవంతుడికి, భక్తుడికి మధ్య అనుసంధానంగా బ్రహ్మకుమారీలు వ్యవహరిస్తున్నారని, వారి జన్మ ఎంతో ధన్యమవుతుందని అన్నారు. బ్రహ్మ కుమరీస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు సహకారం, మద్దతు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యేను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి ఈశ్వరయ్య రాజయోగిని బీఆర్‌కే సంతోష్ దీదీ, రాజ్యోగిని బీఆర్‌కే కులదీప్, రాజ్యోగిని బీఆర్‌కే సరోజిని, నితీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

24న గీత రచయిత మైలవరపు గోపికి వంశీ సంస్థ స్వర నివాళి

నవతెలంగాణ- కల్చరల్

వొక వేణువు వినిపించెను అనురాగ గీతిక, ఎవరీ చక్కని వాడు, అంత చిక్కని వాడు, వంటి ప్రేమ పాటలు గాంధీ పుట్టిన దేశం, రాఘురాముడు ఏలిన రాజ్యం వంటి ప్రబోధ గీతలను రచించిన అలనాటి గీత రచయిత మైలవరపు గోపి సంస్మరణలో ఈ నెల 24 న రవీంద్ర భారతి లో వంశీ ఇంటర్నేషనల్ ఇండియా అమెరికా తెలుగు గాయని శారద ఆకునూరి నిర్వహణలో స్వర నీరాజనం అర్పిం చనున్నమని వంశీ రామ రాజు విలేకరులకు తెలిపారు. గోపి రచించిన గీతాలు శారద, రాము, రమణ, వేణు శ్రీరంగం, ఆలపిస్తారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. అలాగే సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, నృత్య దర్శకురాలు సుచిత్ర చంద్ర బోస్, మైలవరపు గోపి సోదరులు వెంకన్న అతిథులుగా హాజరు కానున్నారు



రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం,హైదరాబాద్ నగర ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడటం కోసం, బీఆర్ఎస్ పార్టీ సాగిస్తున్న పోరాటంలో తనదైన పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఈ సందర్భంగా కేసీఆర్ అభినందించారు.
నవతెలంగాణ- కూకట్‌పల్లి

ముదిరాజులు అన్ని రంగాల్లో ఎదగాలి

● ఎంపీ ఈటల, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో ముదిరాజులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత ఎదగాలని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు అన్నారు. కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చక్రిపురంలోని సిరి గార్డెన్‌లో నిర్వహించిన అలయ్- బలయ్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ముదిరాజుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ముదిరాజుల ఐక్యతే వారిని అభివృద్ధి దిశగా నడిపిస్తుందన్నారు. ముదిరాజుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి తమ వంతు సాయం చేస్తామన్నారు. స్థలాలు ఉంటే భవన నిర్మాణానికి నిధులను అందజేస్తామని వెల్లడించారు. ముదిరాజ్ విద్యార్థుల విద్య, వైద్యం తదితర సౌకర్యా ల కల్పనలో ముందుంటామన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చొప్పరి శంకర్, కాంగ్రెస్ నాయకుడు నీలం మధు, మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్, మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోర రవికాంత్ ముదిరాజ్ తదితరులు మాట్లాడుతూ... ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలన్నీ ముదిరాజులను విస్మరించాయని, రాజకీయంగా ఎలాంటి అవకాశం కల్పించలేదన్నారు. రాజ్యాధికారం కోసం ముదిరాజులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కీసర గుట్టలో రెండు ఎకరాల భూమిని, శాశ్వత భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులను ఇవ్వాలని కోరుతూ బండా ప్రకాష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. మూడేండ్లుగా అలయ్-బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కుషాయిగూడ ముదిరాజ్ సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ముదిరాజ్ సంఘం నాయకులు గణేష్, నగేష్, విజయ్, కుషాయిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగరాజు, గడ్డల పాండు, ప్రేమ్, శేఖర్, యాదగిరి, శ్రీకాంత్ తదితరులున్నారు.

ఆదాయం ఘనం.. అద్దెల భారం..!

● 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు.. నాలుగు ఆఫీసులకే సొంత భవనాలు
● అద్దె భవనంలోనే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం
● నెలకు రూ. 4.50 లక్షల వరకు అద్దెలు చెల్లింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూర్చి పెట్టడంలో రిజిస్ట్రేషన్ శాఖ ముందు వరుసలో ఉంటుంది. నెలకు రూ.కోట్లలో ఆదాయం తీసుకొస్తున్న ఈ శాఖకు నేటికీ సొంత భవనాల్లేవు. 60 శాతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇటీవల రాష్ట్ర రాజధాని నడిబొడ్డున నాంపల్లి రెడ్‌హిల్స్‌లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఆరు నెలలుగా అద్దె చెల్లించడం లేదనే కారణంతో కరెంట్ కట్ చేయడం చర్చనీయాంశమైంది. వెంటనే భవనం ఖాళీ చేయాలని యజమాని హుకుం జారీ చేశారు. ఈ నేపథ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అద్దె భవనాల్లో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిస్థితి ఏంటనే చర్చ మొదలైంది.

అరకొర వసతులు.. అద్దె భవనాలు..

ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తీసుకొస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో సొంత భవనాల్లేవు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా.. నాలుగింటికి మాత్రమే సొంత భవనాలున్నాయి. మిగిలిన 8 కార్యాలయాలన్నీ అరకొర సౌకర్యాల నడుమ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వీటి నిర్వహణకు ప్రతి నెలా రూ.4.50 లక్షల వరకు అద్దె రూపంలో ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం అద్దె తక్కువగా ఇస్తుండటంతో అంతంత మాత్రంగానే ఉన్న భవనాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగే కార్యాలయాలకు వచ్చే క్రయవిక్రయదారులు, ప్రజలు నిల్చునేందుకు కూడా కొన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసతుల్లేవు. ఇబ్బందులు ఎదురవుతున్నా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా భవనాల్లోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలను కొనసాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే స్థలాలు చూసినప్పటికీ భవన నిర్మాణాలకు అవసరమైన నిధులు లేకపోవడంతో ప్రక్రియ అక్కడే నిలిచిపోయింది.

ఏటా రూ.2వేల కోట్లకు పైగా ఆదాయం

ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకొచ్చే శాఖల్లో రిజిస్ట్రేషన్ శాఖ కీలకమైంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉంది. జిల్లా నుంచి ప్రతి ఏడాదీ దాదాపు రూ.2,500 కోట్ల వరకు ఆదాయం సర్కార్‌కు సమకూరుతుంది. ఇలా నిత్యం రూ.కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న ఈ శాఖలో ఏండ్ల తరబడి అద్దె భవనాల్లోనే కొనసాగుతూ ఉద్యోగులు పని చేస్తున్నారు. తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖకు దశాబ్దాల చరిత్ర ఉన్నా.. నేటికీ సొంత భవనాల్లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుం, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ రూపంలో ఆదాయాన్ని ఆర్జించే ఈ శాఖలో జిల్లాలోని 60శాతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సైతం అద్దె భవనంలోనే కొనసాగుతోంది. శాశ్వత భవనాల నిర్మాణాలకు స్థలాల కేటాయింపులు సక్రమంగా చేపట్టలేదు. ఇటీవల ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో మాట్లాడుతూ తక్షణమే సొంత భనాలు నిర్మించేందుకు ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని భరోసానిచ్చారు. ఇది జరిగి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా.. ఆ వైపుగా అడుగులు పడలేదు.

4 సొంతం, 8 అద్దె భవనాలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 12 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. మేడ్చల్‌లో జిల్లా ప్రధాన కార్యాలయం ఉంది. మల్కాజిగిరి, ఘట్‌కేసర్, కీసర, వల్లభనగర్, శామీర్‌పేట, మేడ్చల్, కూకట్‌పల్లి, ఉప్పల్, బాలానగర్, నారపల్లి, కాప్రా, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. వీటిలో మల్కాజిగిరి, ఘట్‌కేసర్, కీసర, వల్లభనగర్‌లో మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగతా 8 కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.

ఎలాంటి ఇబ్బందుల్లేవు

ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదు. ఇంటి యజమానుల నుంచి ఒత్తిళ్లు పెద్దగా ఏమీ రావడం లేదు. కొంచెం అటు, ఇటుగా అద్దెలు చెల్లిస్తూనే ఉన్నాం. మూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు ఉన్నాయి. వల్లభనగర్ కార్యాలయం ప్రభుత్వ బిల్డింగ్‌లోనే కొనసాగుతుంది. అద్దె కూడా తక్కువగానే ఉంది. మిగతా 8 భవనాలకు అద్దె చెల్లిస్తున్నాం.
-సీహెచ్.అశోక్‌కుమార్, జిల్లా రిజిస్ట్రార్, మేడ్చల్,మల్కాజిగిరి

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

నిరుద్యోగులు పలు కంపెనీలు ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని హెూలీ ఫైత్ గ్రామర్ హై స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో జాబ్ పొందిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు ఆమె అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇలాంటి మంచి అవకాశాలు కల్పిస్తుందుకు రుచిత అసోసియేట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. జాబ్ మేళాలో 62 మంది అప్లికేషన్ పెట్టుకోగా అందులో 45 మంది జాబ్ పొందారని చెప్పారు. వారికి ఎలక్ట్రానిక్‌కు సంబంధించిన శాఖలో ఉద్యోగం కల్పిస్తున్నామని, నెలసరి వేతనం రూ.15200 ఇస్తూ ఈఎస్ఐ, పీఎఫ్ బోను రూ.13వేలు అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కౌన్సిలర్ మేకల పద్మారావు నాయకులు ఎండీ సిరాజ్ , హెూలీ ఫైత్ స్కూల్ డైరెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

25న మాలల మహా పాదయాత్ర



నవతెలంగాణ-ఘట్కేసర్

ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు మాలల మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్టు జాతీయ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మాల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. పాదయాత్ర భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు సాగుతుందని తెలిపారు. ఉమ్మడి పాత ఏడు జిల్లాల మీదుగా 45 నియోజకవర్గాల్లో 1000 కిలోమీటర్లు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటీని రద్దు చేయాలని, మాలల మీద మందకృష్ణ విషం చిమ్మడం మానుకోవాలని కోరారు. పాదయాత్రను అక్టోబర్ 25న భద్రాచలంలో ప్రారంభి డిసెంబర్1న రవీంద్రభారతిలో ముగింపు సభ ఉంటుందని పేర్కొన్నారు.

125వ వారం జ్ఞానమాల కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చేపట్టే మహాత్మా జ్యోతిరావు పూలే, బీఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు సమర్పించే జ్ఞానమాల కార్యక్రమం 125వ వారానికి చేరింది. ఈ సందర్భంగా జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు నర్సింహ్మ చారి, రవి నాయక్, దయానంద్, అనిల్ కుమార్, వెంకటయ్య, నాగేష్ తదితరులు ఈ ఆదివారం మహనీయులకు పూల మాలవేసిన జ్ఞానమాల సమర్పించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

కమలానగర్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు, కాప్రా, ఏఎస్‌రావు నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమలానగర్‌లోని సీఐటీయూ ఆఫీసు వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లయన్ క్లబ్ ఆర్పీ సేఠ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సహకారంతో క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ వైద్య శిబిరంలో కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డా.అనిల్ బృందం కండ్ల పరీక్షలు, ట్రస్ట్ డాక్టర్లు దంతాల పరీక్షలతోపాటు, జనరల్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 141 మంది పాల్గొని అన్ని పరీక్షలు చేయించుకున్నారు. పేదలకు ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్ చనమోలు వరప్రసాద్, కార్యదర్శి ఉదయ్ భాస్కర్, కోశాధికారి చందన్ రాజు, ప్రవీణ, కార్తీక, మల్లేష్, ఉమా మహేశ్వర రావు, జివి రావుతో పాటు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి, కంతేటి విజయకుమార్, సునీల్, మోహన్, జీఎం రాజు సేవలందించారు.

అయప్ప స్వాములకు అన్నదానం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అయ్యప్ప మాల వేసుకున్న స్వాములకు కుషాయిగూడ పారిశ్రామికవాడలోని అన్నపూర్ణ ఎస్టేట్‌లో అయప్ప భక్త బృందం కుషాయిగూడ వారి ఆధ్వర్యంలో 30 ఏండ్లుగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం గురుస్వామి పి. శ్రీనివాసరావు(శేష) తన కుమారుడు నితిన్ యాదవ్ జన్మదినం సందర్భంగా అయప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి స్వాములకు అన్నం వడ్డించారు. కార్యక్రమంలో గురుస్వాములు వాసిరెడ్డి శివప్రసాద్, రఘు, ఎస్ఆర్ శ్రీనివాస్, గంగాదర్, సాంబశివరావు, మధుకర్ రెడ్డి, వీర శేఖర్, విష్ణుమోహన్, దాతలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావు బయోపిక్ సినిమాకు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-కాప్రా

భారత విద్యార్థి ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీస్ ఆవరణలో ప్రముఖ శాస్త్రవేత్త పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్‌రావు జీవితంపై తీసిన బయోపిక్ సినిమా 'మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు' సినిమాకు ఉత్తమ బయోపిక్ సినిమా అవార్డు వచ్చింది. అవార్డు రావడంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు, ప్రధాన కార్యదర్శి పి.బి చారిలను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ వారు భువనేశ్వర్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమంలో ఉత్తమ బయోపిక్ అవార్డు ప్రదానం చేశారని చెప్పారు. ఏఎస్ రావు దేశ స్వావలంబన కొరకు కృషి చేస్తూ ఈసీఐఎల్ నిర్మించారని అన్నారు. ఈ చిత్రాన్ని రూపొందించడంలో కర్త, కర్మ, క్రియ అన్ని తానై పిబీ చారి పని చేశారని చెప్పారు. అవార్డు రావడం తమను ఎంతో ప్రోత్సహించిందన్నారు. ప్రధాన కార్యదర్శి పి.బి చారి మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు ఒక వ్యక్తి కాదని ఆయన మహత్తర శక్తి అని అన్నారు. ఏఎస్‌రావు తినటానికి తిండి లేకపోయినా చదువు చదవాలని సంకల్ప బలంతో ఉన్నత చదువులు చదివారని, అమెరికాలో చదివి అక్కడే స్థిరపడకుండా భారతదేశానికి తరలివచ్చి దేశ స్వావలంబన కొరకు నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీని ఒప్పించి ఈసీఐఎల్ సంస్థను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని చెప్పారు. మొట్టమొదటి కలర్ టీవీ, కంప్యూటర్, ఈనాడు వాడుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను లాంటి అనేక ఉత్పత్తులు తయారీకి ఆయనే ప్రధాన సూత్రధారి అన్నారు. అటువంటి మహెూన్నతమైన వ్యక్తి జీవితంపై డాక్టర్ ఎఎస్ఆర్ విజ్ఞాన వేదిక నిర్మించటం, దానికి ఉత్తమ బయోపిక్ అవార్డు రావడం మాకెంతో గర్వకారణం అన్నారు. ఈ గౌరవం సమస్త కార్మిక వర్గానికి, శాస్త్ర సాంకేతిక రంగంపై కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ చెందుతుందన్నారు. అనంతరం గొడుగు యాదగిరిరావును పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు కోమటి రవి శాలువాతో సత్కరించారు. ప్రధాన కార్యదర్శి పి.బి చారిని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ శాలువాతో సత్కరించారు. అందరికీ సమన్వయంగా వ్యవహరించిన శ్రీమన్నారాయణను ఉదయ భాస్కర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కోమటి రవి, శ్రీమన్నారాయణ ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ కాప్రా కార్యదర్శి అరుణ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమానికి కాప్రా మండల అధ్యక్షులు శ్యామ్ రావు, కార్యదర్శి అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉదయ భాస్కర్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఉన్ని కృష్ణ, గౌస్య, శోభ, వెంకటేశ్వరరావు, బంగారు నర్సింగరావు, విద్యార్థి నాయకులు మనీష్, నికిత్, అనిల్, కుమార్, పండు, ప్రవీణ్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి : చిన్నారెడ్డి



నవతెలంగాణ - జవహర్‌నగర్

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన శ్రీబాలాజీ హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్‌లో పేదలు అధికంగా నివసిస్తారని తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి యజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లలిత యాదవ్, శారద మనోహర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కుతాడి శ్వేత ముఖేష్, హాస్పిటల్ యజమాన్యం, స్థానికులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఐద్వా తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా మల్కాజిగిరి మండల కార్యదర్శి పి. మంగ పిలుపునిచ్చారు. అక్టోబర్ 21వ తేదీన కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో మహిళా బహిరంగ సభ ఉంటుందన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ కాలనీలో ఐద్వా మల్కాజిగిరి మండల నాయకుల ఆధ్వర్యంలో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.మంగ మాట్లాడుతూ.. కొత్తగూడెంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్టు తెలిపారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన కర్తవ్యాలపై చర్చలు జరుగుతాయన్నారు. ఈ సభకు సీపీఐ(ఎం) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్ పాల్గొంటారని చెప్పారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఐద్వా మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు నాగమణి, రాజ్యలక్ష్మి, నరసమ్మ, దేవమ్మ, పుష్ప, మనమ్మ, పద్మ, లక్ష్మి, కుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-మేడ్చల్

రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని మేడ్చల్ మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44 అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే రైతులకు రూ.15 వేలు రైతు భరోసా కింద చెల్లిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి 11నెలలు గడుస్తున్నా అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని కోరారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అడుగడుగునా మంత్రులను, ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ సరైన సమయంలో బయటకు వచ్చి తన ఉగ్రరూపం చూపుతారని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సద్ది సురేష్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి, గణేష్, సంజీవ, జీవన్, కోల వెంకటేష్, కరుణాకర్, జీవన్, గణేష్, గోపాల్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, కౌన్సిలర్లు, నాయకులు డప్పు కృష్ణ, యూనిస్ పాషా, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మేడ్చల్

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీపీఐ(ఎం) నాయకులు హెచ్చరించారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలో సీపీఐ(ఎం) రెండో మహాసభలను స్ఫూర్తి జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అశోక్ హాజరై మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేసే పనిలో ఉందన్నారు. పేదల నడ్డి విరిచి ధనికులకు పంచి పెట్టే ప్రయత్నం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే పేరుతో కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎవరూ ప్రశ్నించకుండా ఉండడానికి అనేక రకాల అంశాలను ప్రజల ముందు తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలను పట్టించుకోకుండా హైడ్రా పేరుతో ప్రజలను డైవర్ట్ చేస్తుందన్నారు. చెరువులను కబ్జా చేసిన బడా వ్యాపారుల ఇండ్లను కూల్చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పేదలకు న్యాయం చేయాలన్నారు. లేదంటే పేదల తరఫున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. మేడ్చల్ మండలంలో సీపీఐ(ఎం) మూడేండ్లుగా చేసిన కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తులో చేసే కార్యక్రమాలను దిశా నిర్దేశం చేశారు. పార్టీ వృద్ధికోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ, ప్రజా సంఘాలను బలోపేతం చేసుకోవాలని, పార్టీలోకి యూవతను తీసుకురావడానికి కృషి చేయాలని ప్రతినిధులకు సూచించారు.

మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్



ఈ సందర్భంగా మేడ్చల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఎం. నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా రమేష్, నర్సింగ్ రావు, ప్రశాంత్, నర్సింగ్ రావు, కొమురయ్య, వసంత, జ్యోతిలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్టు తెలిపారు. నూతన కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారానికి కమిటీ పోరాటం చేస్తుందన్నారు. భవిష్యత్‌లో పార్టీని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి పుస్తె, మెట్టెలు అందజేత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరికి చెందిన మానవసేవే మాధవసేవ ప్రతినిధులు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. పేదింటి అమ్మాయికి అండగా నిలిచి ఆమె పెండ్లికి పుస్తె మెట్టలను అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో నివాసం ఉంటున్న పోతుగంటి రవీందర్ రమాదేవి దంపతులు పేదరికం వల్ల తమ కుమార్తె కావ్య వివాహానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మానవసేవే మాధవసేవ గ్రూప్ ప్రతినిధిరాలు అనిత సదరు విషయాన్ని అధ్యక్షులు కుమ్మరి రాజుకి తెలిపారు. ఆదివారం కావ్య వివాహానికి గ్రూప్ సభ్యులు ఉదారి లక్ష్మణ్ యాదవ్, మరికొంత మంది సభ్యుల సహకారంతో కావ్య తల్లి తండ్రికి పుస్తె, మెట్టలను అందజేశారు. తమ కూతురు వివాహానికి పుస్తే మెట్టెలు సహాయంగా అందించిన మానవసేవే మాధవసేవ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహమ్మద్ రషీద్, అనిత, పాల్గొన్నారు.

ఏఈఓల సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేస్తాం

ఏఈఓల అడహక్ కమిటీ చైర్మెన్ రాజ్ కుమార్



నవతెలంగాణ -శామిర్‌పేట

ఏఈఓల సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేస్తామని అడ హాక్ కమిటీ చైర్మెన్ రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని మొగుళ్ల రామకృష్ణారెడ్డి ఫంక్షన్‌హాల్లో రాష్ట్ర వ్యవసాయ విస్తరణాధికారులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయి ఏఈఓల సంఘం ఆడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. చైర్మెన్‌గా బి రాజ్ కుమార్, కన్వీనర్లుగా పంజాల రాజు, కల్లెపల్లి పరుశురాం, బందెల సుమన్, కల్యాణిలతోపాటు 32 జిల్లాల కమిటీ బాధ్యులను, కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. అనంతరం చైర్మెన్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... ఏఈఓలు రిక్రూట్ అయ్యి ఏడు ఏండు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖలో ప్రతి 5వేల ఎకరాలకు ఒకటి చొప్పున వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేసినట్టు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాస్తవాలు వేరేలా ఉన్నాయన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారులు నిరాశ నిస్పృహలతో పనిచేస్తున్నట్టుగా తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సూచనల మేరకు దేశంలో వ్యవసాయ విస్తరణ విజయవంతంగా ముందుకు వెళ్లాలంటే గ్రామస్థాయిలో ప్రతి 750 నుండి 1000 మందికి ఒకరి చొప్పున అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉండాలని కమిటీ సిఫార్సు చేసిందన్నారు. 8 నుండి 10 గ్రామాలలో సుమారు 49 రకాల విధులను నిర్వర్తిస్తూ ఒత్తిడికి లోనవుతున్నామని తెలిపారు. డిజిటల్ క్రాప్ సర్వే విషయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులతో శాంతియుత వాతావరణంలో చర్చలు జరిపి, డిజిటల్ క్రాప్ సర్వేను రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టుటలో సహకరించాలని కోరారు.

ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య


వినయ్ రాజ్ (ఫైల్)

నవతెలంగాణ-శామీర్‌పేట

ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాజీద్‌పూర్ లో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్ పేట మండలం మాజీద్‌పూర్ గ్రామానికి చెందిన వినయ్ రాజ్ (23) తమ వ్యవసాయ పొలంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు బీటెక్ పూర్తి చేశాడు. ఆదివారం ఉదయం 11:30నిమిషాలకు తన బైక్ పై ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకి వెళ్లిపోయాడు. మధ్యాహ్నం 12:30 గంటలకు మృతుడి తండ్రి తన వ్యవసాయ పొలం దగ్గరికి వెళ్లగా మృతునిడి బైక్ కనిపించింది. వెంటనే చుట్టు పక్కల ప్రాంతాలలో వెతకగా వినయ్‌రాజ్ హనుమల్లకుంట పక్కన ఉన్న చెట్టుకు కరెంట్ కేబుల్ వైర్‌తో ఉరివేసుకున్నాడు.వెంటనే మృతుడి తండ్రి పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | అక్టోబర్ 21, 2024 | www.navatelangana.com

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



- చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్ కుమార్

నవతెలంగాణ-చంపాపేట్

"పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అని చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ "దేశ రక్షణ, ప్రజా సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరుల స్ఫూర్తిగా పోలీసులు పనిచేయాలి. అక్టోబర్ 21న లఢఖ్‌లో గల హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో 1959లో చైనా సైనికుల ఆకస్మిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన సి.ఆర్.పి.ఎఫ్ జవానుల త్యాగాలకు గుర్తుగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నాం" అని అన్నారు.

సమాజంలో పోలీసుల పాత్ర కీలకం



- సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్

నవతెలంగాణ-చంపాపేట్

ప్రస్తుత సమాజంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని సైదాబాద్ ఏసీపీ డి వెంకన్న నాయక్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, సంఘవిద్రోహ శక్తులను అణిచివేయడంలో పోలీసులు చేస్తున్న కృషిని గొప్పదన్నారు. పోలీసులు విధి నిర్వహణలో ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరచుకొని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని గౌరవంగా పలకరించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను మాదక ద్రవ్యాల వైపు వెళ్లకుండా, స్మార్ట్ ఫోన్లలో అనవసరంగా యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోకుండా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్‌లో నెంబర్లు కొత్తవి వచ్చినవి అని వాటిని వెబ్‌సైట్‌లో చేర్పించినట్టు చెప్పారు. వాటిని తెలుసుకోవాలని సూచించారు.

ఉద్యమస్ఫూర్తితో
కులగణనను విజయవంతం చేద్దాం



- తెలంగాణ ఉద్యమ తరహాలోనే కులగణన సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం
- ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, బీసీ సంఘాల జేఏసీ అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ - బంజారా హిల్స్

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని గత ఆరు నెలలుగా రాజకీయ పార్టీల కచ్చితంగా చేస్తున్న పోరాటం విజయవంతం అయిందని, బీసీల సమిష్టి పోరాటం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ విడుదల 18 విడుదల చేయడానికి స్వాగతిస్తున్నట్లు అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు వెల్లడించారు. కులగణన కోసం ఏ విధంగా ఉద్యమించామో తెలంగాణ రాష్ట్రంలో కులగణన విజయవంతం కావడానికి కూడా ఉద్యమ స్ఫూర్తితోనే ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సమగ్ర కులగణనకు అఖిలపక్ష రాజకీయ పార్టీలుగా బాసటగా నిలబడతామని వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రకటించారు.

ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సమగ్ర కులగణనకు మద్దతుగా అఖిలపక్ష పార్టీల సమావేశమనికి అతిథులుగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు, మాజీ ఎంపీలు,కాంగ్రెస్ నేత వీహెచ్, బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ శాసనసభ పక్ష నేత మధుసూదనాచారి,శాసనమండలి ఉప సభాపతి బండ ప్రకాష్‌లు పాల్గొని ప్రసంగించారు...

తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం సమగ్ర కులగనణ చేపట్టాలని గత ఆరు నెలలుగా బీసీలు చేసిన పోరాటానికి స్పందించి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 విడుదల చేసిందని ఇప్పటికే రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ప్రారంభమైందన్నారు కులగణన విజయవంతం చేయడానికి రాష్ట్రంలో ప్రజల్లో విస్తృతమైన ప్రచారం చర్చ గావించడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీలు బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు కులగణన నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 70 వేల మంది ఉద్యోగులను నియమిస్తున్నప్పటికీ ఉద్యోగులతోనే కాకుండా రాజకీయ పార్టీల నేతలు ఇందులో పూర్తి భాగస్వామ్యం కాగలిగితేనే కులగణన సంపూర్ణంగా విజయవంతం జరుగుతుందన్నారు అఖిలపక్ష రాజకీయ పార్టీలు తక్షణమే రాష్ట్రస్థాయి విస్తృత సమవేశం ఏర్పాటు చేసి కులగణన ఉద్యమంలో భాగస్వాములు కావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇకపై రైతు ఉద్యమ తరహాలో దేశవ్యాప్తంగా కులగణన కోసం బీసీలు అఖిలపక్ష పార్టీలు ఉద్యమం చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కులగణన చేపట్టడానికి సీపీఐ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బీసీ కులాల లెక్కలు సంపూర్ణంగా చేరడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు ఇక దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం కులగణన చేపట్టాలని బీసీ అని చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ నిజమైన బీసీ అయితే కులగణన దేశవ్యాప్తంగా చేపట్టి బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

సిరికొండ మధుసూదన్ చారి,బండ ప్రకాష్ వి శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ.. సమగ్ర కులగణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 తీసుకురావడం పట్ల బీఆర్ఎస్ పార్టీ తరఫున స్వాగతిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే సమగ్ర కులగణనకు తమ పార్టీ తరపున సంపూర్ణంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జరిగే కులగణన ఇకపై దేశవ్యాప్తంగా బీసీ కులగనన చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంఘాలు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

కాంగ్రెస్ నేత మాజీ పీసీసీ అధ్యక్షులు వి హనుమంతరావు మాట్లాడుతూ.. కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు విడుదల చేసిందని ప్రణాళిక శాఖ ద్వారా ఇప్పటికే కులగణన ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. బీసీ కమిషన్ బీసీ రిజర్వేషన్లు పెంచడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. సమగ్ర కులగణన జరుగుతున్న ఈ 60 రోజుల్లో బీసీలంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, కులగణన ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే వారిని ముట్టడించాలని ఆయన పిలుపునిచ్చారు. కులగణన ద్వారా ఒక బీసీ వర్గాలకే కాకుండా ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేదల జనాభా లెక్కలు కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సర్వసిద్ధమై ఉండాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బీసీలు రాజకీయ అధికారం సాధించుకోవడానికి కులగణన ఏకైక పరిష్కార మార్గమని తెలిపారు. బీసీ కులాలంతా తప్పనిసరిగా తమ కులం పేరు నమోదు చేయించుకుని బీసీల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశానికి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మెన్ కుందారం గణేష్ చారి అధ్యక్షత వహించగా జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,వెంకన్నపాండు కురుమ,బాల మల్లేష్,శేఖర్ సగర,ఎస్ దుర్గ గౌడ్,ఎం చంద్రశేఖర్ గౌడ్, గొడుగు మహేష్ యాదవ్, తారకేశ్వరి, సంధ్య, జాజుల లింగం, గూడూరు భాస్కర్, సుంకరి సత్తయ్య గౌడ్,తన్నీరు రాంప్రభూ పాల్గొన్నారు.

పోలీసుల సేవలను, త్యాగాలను గుర్తు చేసుకోవాలి

- సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్



నవతెలంగాణ- చంపాపేట్

"అవును ఇది నిజం. ప్రపంచమంతా నిద్రపోయినా.. ప్రజలరక్షణకోసం, విధుల నిర్వహణలో మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్. నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా పోలీసుల సేవలను, త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజా రక్షణకోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ఎండనకా, వాననకా, రాత్రనకా, పగలనకా పనిచేస్తారు పోలీసులు. కుటుంబంతో కలిసి సంతోషంగా జరుపుకునే పండగలపూట కూడా ప్రజలకోసం రోడ్లపై గడిపే త్యాగశీలురు పోలీసులు ప్రజల కోసం జీవించి, తమ సంతోషాన్ని త్యాగం చేసే వారే పోలీసులు. పోలీసులు తమ విధి నిర్వహణలో కర్తవ్య నిర్వహణే లక్ష్యంగా ఉంటారు. అన్యాయాన్ని ఎదిరించి దుండగులు చేతిలో అసువులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి" అని సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు.

ప్రజల రక్షకోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, ఎల్లప్పుడూ ఆపదలో కాపాడటమే పోలీసులుగా తమ కర్తవ్యమని, ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చేయడం తమకు సంతృప్తినిస్తుందని తెలిపారు. అలాగే పోలీస్ సంస్మరణ దినోత్సవం జరుపుకోవడానికి 1959వ సంవత్సరంలో అక్టోబర్ 21న చైనా దురాక్రమణ సమయంలో ఇండియన్ ఆర్మీ ఎదురొడ్డి నిలిచి సమర్థంగా తిప్పికొట్టిన రోజు అని, ఆ పోరాటంలో ఎంతో మంది సైనికులు అమరులు అయ్యారు కాబట్టి ప్రతి ఏటా అక్టోబర్ 21న వారిని స్మరించుకుంటూ పోలీసుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. ప్రజల కోసం విశ్రాంతి లేకుండా శ్రమిస్తూ జీవించి, మరణించే పోలీసులకి, కొన్ని సందర్భాల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల కోసం చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం పౌరుల బాధ్యత. అని చెప్పారు. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో కొత్త ఉత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే, పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అని అన్నారు.



మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

- సీఐటీయూ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-హయత్ నగర్

మతతత్వ పార్టీ బీజేపీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని హయత్ నగర్ సర్కిల్ సీఐటీయూ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లెక్చరర్ కాలనీ శాఖ సమావేశం జక్కిడి అనిల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేస్తుందని.. ఈ చర్యలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు. హైడ్రాలో ప్రజలకు నష్టం చేసే విధానాలు కాకుండా వారికి తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ల పరిధిలోని శివారు కాలనీలలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సరఫరా తదితర సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, శివారు కాలనీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సర్కిల్ కమిటీ సభ్యులు కనకయ్య, శాఖ కార్యదర్శి దోనూరు కృష్ణారెడ్డి, సభ్యులు పిసాటి నర్సిరెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, శైలజ, భీమనపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

'ఓనస్ ఆస్పత్రి వైద్యులకు ఉత్తమ అవార్డులు'



నవతెలంగాణ-చంపాపేట్

ఓనస్ ఆస్పత్రి వైద్యులకు ఉత్తమ అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందని చంపాపేట్ ప్రధాన రహదారిలోని ఓనస్ రోబోటిక్ మరియు హార్ట్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బాలరాజు నాయుడు అన్నారు. ఆదివారం ఐబిజ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేల్లో ఓనస్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ముగ్గురు డాక్టర్లు రోబోటిక్ ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ బాలరాజ్ నాయుడు, సీనియర్ ఇంటర్వేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, సీనియర్ ఫోర్త్ జెన్ ఫిజీషియన్ డాక్టర్ రవి కిరణ్ ఉప్పలకు అవార్డులను ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవార్డులు ఇవ్వడం వల్ల మాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో అనేక అవార్డులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని వినతి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడలోని 24, 26వ డివిజన్ పరిధిలోని విశాఖ నగర్ నుండి శివాలయం వరకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైందని.. ఆ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరారు. ఆదివారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ దాదాపు రెండున్నర సంవత్సరం కిందట రోడ్డును వాటర్ పైపులైన్ కోసం తవ్వి వదిలివేశారని తెలిపారు. దీంతో కాలనీల ప్రజలు, అల్మాస్‌గూడ నుండి గుర్రంగూడ, బీఎన్ రెడ్డి నగర్ వెళ్లే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయంపై మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి స్పందించినట్లు తెలిపారు. త్వరలోనే కాంట్రాక్టర్‌ను సంప్రదించి..రోడ్డు బాగు చేయిస్తామని మేయర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.



సీఐ నాగరాజుకు ఘన సన్మానం

నవతెలంగాణ -చంపాపేట్

ఐఎస్‌సదన్ సీఐ జి.నాగరాజు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.. సంతోష్ నగర్, మాదన్నపేట్ పీస్ కమిటీ ఉపాధ్యక్షులు రాంచందర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ గోవింద్ సాగర్, సౌత్ జోన్ పీస్ కమిటీ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్, సంతోష్ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సలీం ఖాజా స్థానిక నాయకులు ఆదివారం సీఐని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు డి. విజయ్ కుమార్, అశోక్, బ్రహ్మచారి, మహిళా ఎస్ఐ రెమినా, మాజీ మండల కో ఆప్షన్ ఎండి ఖాజా, జర్నలిస్టు ముస్తఫా, పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దసరాకు నిలబెట్టారు...



నవతెలంగాణ-హయత్ నగర్

దసరా పండుగ నాడు మన్సూరాబాద్ పోచమ్మ గుడిలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కానీ అలంకారణ దీపాల కోసం ప్రధాన రహదారిపై కర్రలు రెండు వైపులా నిలబెట్టారు. దసరా ముగిసి వారం గడుస్తున్నా అట్టి కర్రలు రోడ్డుపై తొలగించక పోవడంతో అసలే రద్దీగా ఉన్న ఈ రోడ్ లో మరింత ట్రాఫిక్ సమస్యలతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇంటి నుండి వెళ్లిపోయిన భార్య..

నవతెలంగాణ -నాగోల్

భార్యాభర్తలు గొడవపడి భార్య ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన ఆదివారం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శివ నగ ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బండ్లగూడ ఆనంద్ నగర్ గల రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్లో డి బ్లాక్ 606 అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న పుతి స్వాతి ఈనెల 19న రాత్రి 9:30 గంటల ప్రాంతంలో భర్తతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయింది. శనివారం రాత్రి వెళ్ళిన తన భార్య తిరిగి ఇంటికి రాలేదని దీంతో తన భార్య ఆచూకీ కనుగొని తనకు న్యాయం చేయాలని కోరుతూ భర్త ప్రవీణ్ కుమార్ ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



23 నుంచి బంజారా ప్రీమియర్ లీగ్ సీజన్

నవతెలంగాణ-హయత్‌నగర్

ఈ నెల 23 నుండి బంజారా ప్రీమియర్ లీగ్ సీజన్ జరుగుతుందని కోచ్ వినోద్ కుమార్ తెలిపారు. క్రికెట్ చాంపియన్ టీమ్‌కు ఓనర్, స్పాన్సర్ గా చండూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ జగన్ నాయక్ ఆదివారం బంజారా కాలనీలో క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జట్టుకు సాగర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు.

యువత సమాజ సేవలో ముందుండాలి

- అడ్వకేట్ కిషన్ శర్మ

నవతెలంగాణ - చంపాపేట్

సమాజ సేవలో యువత ముందుండాలని అడ్వకేట్ కిషన్ శర్మ అన్నారు. ఆదివారం యాకత్‌పూర నియోజకవర్గంలో డివిజన్ పరిధిలోని ధర్మవత్ కళాశాల ఎదురుగా సంజరీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యుల పరిచయాల సమావేశాన్ని అడ్వకేట్ కిషన్ శర్మ, ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘజవుద్దీన్, సౌత్ జోన్ అధ్యక్షుల పీస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా.. సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఉత్సవాలకు పీస్ కమిటీ సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజ సేవలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, సంతోష్ నగర్, మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ గోవింద్ సాగర్, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ సభలో కార్యకర్తల పర్సులు మాయం

- సుమారు రూ.50వేలు అపహరించిన దొంగలు

నవతెలంగాణ-సిటీ బ్యూరో

మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీం పట్నం నియోజకవర్గ పరిధిలోని కొంగర కలాన్ వద్ద ఏర్పాటు చేసిన అలాయ్ బలాయ్ కార్యక్రమానికి విచ్చేసిన సభలో కొందరు కార్యకర్తల నుండి సుమారు 50వేల రూపాయల నగదు కలిగి ఉన్న పర్సును కొట్టేశారని బ్రాహ్మణ పల్లి మాజీ కౌన్సెలర్ వాపోయాడు.

పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ

పాటిల్ కాంతిలాల్ సుభాష్



నవతెలంగాణ - చంపాపేట్

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను ప్రజలు చిరస్మణీయంగా గుర్తుంచుకుంటారని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ అన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల కోసం త్యాగాలు చేస్తున్న పోలీసులకు సానుభూతి, గౌరవం చూపించడం మనందరీ బాధ్యత అని జీడిమెట్ల డీసీపీ కాంతిలాల్ సుభాష్ అన్నారు. పోలీసులుగా బాధ్యతలు నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 64 ఏండ్లు అవుతోంది. పోలీస్ అంటే ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైంది కాదన్నారు. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే.. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షిం చేది పోలీసులు అని కొనియాడారు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం, అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారన్నారు.

విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో క్యార్స్-2024



నవతెలంగాణ-సిటీబ్యూరో
ఘట్ కేసర్ మండలం లోని విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించిన క్యార్స్- 2024 ప్రోగ్రాం విజయవంతంగా ముగిసింది. ఇందులో పలు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఆశక్తికరంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి సర్టిఫికెట్‌తోపాటు నగదు బహుమతులను ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రోగ్రాం కన్వీనర్ ఏఐఎంఎల్ హెచ్ఓడీ డాక్టర్ శాంతిని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు.



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీలో గ్యార్మీ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, పరశురామ్ గౌడ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

డ్రగ్స్, మాదక ద్రవ్యాల బారిన పడొద్దు

- రాష్ట్ర యువతను కాపాడుకోవాలి
- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- సెక్రటేరియట్‌లో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో
యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాల బారిన పడకుండా రాష్ట్ర యువతను కాపాడుకోవాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

షాలోమ్ ఆఫ్ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ సిటీ సే నోటు డ్రగ్స్ పేరుతో నిర్వహించనున్న అవగాహనా సదస్సు పోస్టర్‌ను మంత్రి సెక్రటేరియట్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌ను రవాణా చేసే వారు, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసుపాదం థామస్, షాలోమ్ ఆఫ్ హెూప్ ఫౌండేషన్ సిబ్బంది ఆర్.ఎ.వినోద్ కుమార్, అశోక్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. యేసుపాదం థామస్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల బారినపడి మానసిక సమస్యలకు గురై, తల్లిదండ్రులకు దూరమై, అనారోగ్య సమస్యలకు గురై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించి యువత క్షేమం కోరడం అభినందనీయమన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, యువత డ్రగ్స్ బారిన పడకుండా షాలోమ్ ఆఫ్ హెూప్ ఫౌండేషన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసుపాదం థామస్ ఆధ్వర్యంలో.. రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీలు, స్కూలు విద్యార్థులకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తూ.. బస్టాండ్ కూడళ్ళలో పోస్టర్స్, ర్యాలీల ద్వారా అవగాహన కల్పించి యువతను డ్రగ్స్ బారిన పడకుండా చేయడమే తమ ధ్యేయం అన్నారు. షాలోమ్ ఆఫ్ హెూ ప్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఆర్.ఎ వినోద్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణంలో కాలేజీ విద్యార్థులు పెయింట్, హెయిర్ స్ప్రేలు, ఎంఎఎం, హెరాయిన్, మాదక ద్రవ్యాలు తీసుకుంటున్నట్టు సిటీ పోలీస్ కమిషనర్ నివేదికలో వెల్లడైనట్టు తెలుపుతూ.. చదువుకునే యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడటమే కాకుండా ఇతర విద్యార్థులకు కూడా అలవాటు చేసి వారి జీవితా లను నాశనం చేస్తున్నారని తెలిపారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ భాధ్యత తీసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎ.హితేష్, సీహెచ్. సురేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
షాపూర్ నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద వివిధ కాలనీలు బస్తీలకు చెందిన ప్రజలు సంక్షేమ సంఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌ని కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయించి.. బస్తీలలో మౌలిక సౌకర్యాలకు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలలో శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

విద్యా కమిషన్ జ్యోత్స్నా శివారెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే..
తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలిగా నియామకమైన కందాడి జ్యోత్స్నా శివారెడ్డి, ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ని కలిశారు. ఈ సందర్భంగా జ్యోత్స్నా శివారెడ్డికి, పీసీసీ కార్మిక విభాగం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సుదర్శన్ రెడ్డికి కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



గాలి కాలుష్యం నుంచి కాపాడాలి:
జగద్గిరిగుట్ట : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని సుభాష్ చంద్రబోస్ నగర్, 'ఏ' శ్రీరామ్ నగర్‌లో స్థానికంగా దుర్వాసనతో గాలి కాలుష్యం కారణంగా ఇబ్బంది పడుతున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దృష్టికి.. నవయుగ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను కలిసిన స్థానికులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన శ్రీశైలంగౌడ్ శ్రీరాంనగర్ కాలని, పోచమ్మగుడి ప్రాతంలోని హెచ్.యం.టి.మైదానంలో పర్యటించారు. కెమికల్ కంపెనీల నుంచి వచ్చే వేస్టేజ్‌ను కాలబెడుతున్నారని దీని కారణంగా దట్టమైన పొగలు వెలువడి గాలిలో కలిసి వ్యాపించడం వలన గాలి కలుషితం అవుతుందన్నారు.ఈ గాలిని పీల్చడం వలన విపరీతమైన జలుబు, దగ్గుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫ్యాక్టరీల నుండి తెచ్చే వ్యర్ధలను తగలబెటుతున్న పోచమ్మగుడి ప్రక్కనుంచి ఉన్న మార్గాన్ని మూసివేయాలని అధికారులను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన శ్రీశైలంగౌడ్ త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవయుగ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మెన్ జహంగీర్ హుసైన్, ప్రెసిడెంట్ బల్ రామ్, రాజు, సలీం కాంగ్రెస్ నాయకులు సిహెచ్. బుచ్చిరెడ్డి, పద్మ, మధు, అశోక్, నందు, నరేష్ గౌడ్, నరసింహ గౌడ్, యాదమ్మ, సావిత్రి, జమీర్, శ్రీనివాస్ గుప్తా, రఘు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం..



- కుత్బుల్లాపూర్ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు స్వాతి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్టోబర్ 21, 22, 23 తేదీలలో జరిగే ఐద్వా 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని షాపూర్ నగర్ సీఐటీయూ ఆఫీసులో ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు స్వాతి మాట్లాడుతూ...మహిళలపై జరిగే హత్యలు, హత్యాచారాలు నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రోజు రోజుకు మహిళలపై వృద్ధులపై చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా సంఘం నిర్వహించిన కార్యక్రమాలు సమీక్షించుకుని భవిష్యత్తులో సంఘం నిర్వహించవలసిన ఉద్యమాలు పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభల్లో ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి బృందా కారత్, వక్తలు ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పి.కె, ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, ఇంకా మరి కొంతమంది వక్తలు పాల్గొంటారని అన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కూడా ధర్నాలు, నిరసనలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహాలక్ష్మి పథకం ఒకటి మాత్రమే అమలు జరిగిందని.. మిగతా వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు ఇంకా ఇవ్వటం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ.. ఈ మహాసభ అనంతరం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యం సమానత్వం స్త్రీ విముక్తికై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ హింస లేని సమాజానికై పోరాడుతున్న ఐద్వా 4వ రాష్ట్ర మహాసభ భద్రాది కొత్తగూడెంలో జరగబోతున్నాయి ఈ మహాసభను జయప్రదం చేయడం కోసం అన్ని జిల్లాల నుండి మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి, కొమరమ్మ , ప్రణీత, రాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం (హెల్మెట్) పునర్జన్మనిస్తుంది



- బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల చైర్మెన్,కరస్పాండెంట్ వినోద్ జాదవ్
- 500 శిరస్త్రాణాలు అందజేత

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
శిరస్త్రాణం ధరిస్తే ప్రమాదాలు జరగకుండా పునర్జన్మనిస్తుందని బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ వినోద్ జాదవ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి రంగారెడ్డినగర్‌లో గల బ్రైట్ పాఠశాల క్యాంపస్‌లో 'ఐసీఐసీఐ లంబర్డ్ 'సౌజన్యంతో "ట్రాక్స్-ఎస్" సొసైటీ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులకు సు మారు 500 శిరస్త్రానాలు సంస్థ ప్రతినిధి ఆరాధన జైన్‌తో కలిసి అందజేశారు. ముందుగా రంగారెడ్డినగర్ ప్రధాన రోడుపై శిరస్త్రానాలు ధరించి వాహనాలు నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు శిరస్త్రాణాలు ధరించాలని ఇతరులకు కూడా దీని ప్రాధాన్యత చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలన్నారు. సృష్టిలో మనిషి ప్రాణం విలువ ఎంతో విలువైందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం ధరించక ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. తమ పాఠశాలలో ఇటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ట్రాక్స్'ఎస్'సొసైటీ ఎన్జీవో సంస్థ ప్రతినిధి ఆరాధన జైన్ మాట్లాడుతూ రోడ్లపై ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ముందు, వెనుక కూర్చున్నవారు తప్పక శిరస్త్రాణాలు ధరించాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో శిరస్త్రాణం కీలక భూమిక పోషిస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా(ట్రాక్స్'ఎస్'సొసైటీ ఎన్జీవో సంస్థ) ఆధ్వర్యంలో నగరంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు శిరస్త్రాణాలు అందజేశామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రైట్ యూరో కిడ్స్ ఇన్‌చార్జి వికాస్ జాదవ్, పాఠశాల ఇన్‌చార్జి ఆయేషాబేగం, ఉపాధ్యాయులు ప్రభు, అంబిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



గుంతల రోడ్డుతో తప్పని తిప్పలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి
గుంతల రోడ్డుతో ప్రతి నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు.. రోడ్డు గుంతలు ఏర్పడి గత కొన్ని నెలలుగా వాహనదారులు అవస్థలు పడుతున్నా.. అటు వైపు చూడనట్టు జీహెచ్ఎంసీ అధికారులు, వ్యవహరిస్తున్నారు. కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి డివిజన్, పాపారాయుడు నగర్‌లో వడ్డేపల్లి ఎంక్లెవ్ సమీపంలోని కూడలి వద్ద ఇరువైపులా రోడ్డు గుంతలు ఏర్పడటంతో.. ఆ గుంతల రోడ్డులో ప్రయాణించడంతో, అనేక మంది వాహనదారులు దవాఖానల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అదే విధంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయంటూ వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూకట్‌పల్లి నుంచి జగద్గిరిగుట్ట వైపు ప్రతి రోజు వేల సంఖ్యలో ప్రయాణిస్తారు. వడ్డేపల్లి ఎంక్లెవ్ నుంచి ప్రకాష్ నగర్ వరకు, ఉన్న రోడ్డు పరిస్థితి ఇదే విధంగా ఉండటంతో.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నామని...కాబట్టి అధికారులు సత్వరమే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

బాలానగర్ మండల 2వ మహాసభలు విజయవంతం..



- మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్ ఎన్నిక

నవతెలంగాణ-బాలానగర్
ప్రజా ఉద్యమాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే సీపీఐ(ఎం) ప్రధాన లక్ష్యమని జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలో సీపీఐ(ఎం) పార్టీ బాలానగర్ మండల మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణారావు హాజరయ్యారు. మహాసభలను సీనియర్ నాయకుడు చెన్నకేశవులు జండాను ఆవిష్కరించగా సీనియర్ నాయకుడు వెంకట నరసయ్య సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారూ సభను ఉద్దేశించి ముఖ్య అతిథులు పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణా రావు, సీపీఐ(ఎం) సీనియర్ బీఎస్ సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, మూసీ ప్రక్షాళనపై అఖిల పక్షం సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయాలను తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలానగర్ శోభన సెంటర్, శ్రీశ్రీ నగర్ ప్రాంతంలో పాదచారుల వంతెన నిర్మించాలని, ప్రధానంగా మండలల పరిధిలో యువత పారిశ్రామిక ప్రాంతాలలో విదాయరులు, కార్మికులను ఎంచుకుని ప్రమాదకర గుట్టు చప్పుడు కాకుండా కార్యకలాపాలు సాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయా ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అరికట్టాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఐలాపురం రాజశేఖర్, వెంకట్ నర్సయ్య కె.ఎస్. శర్మ ఎ.విజయ, శంకర్, మాధవ్, చైతన్య, దీపరాజ్ మండల సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సభకు పార్టీ సభ్యులు సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకుడు జగన్, సుగుణ, భాగ్యలక్ష్మి, భారతి, రాజ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



ఎంబీసీ (మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్) చైర్మెన్ జెరిపేటి జైపాల్ జన్మదినం సందర్భంగా.. వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, ఆయనను కలిసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొరపల్లి పరుశరాములు, నాగుల మల్లేష్, బోల్లం యాకయ్య పాల్గొన్నారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

వీఎస్ సెలూన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
131 - కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ ప్రధాన రహదారిపై సుబ్రమణ్యం ఆధ్వర్యంలో.. నూతనంగా ఏర్పాటు చేసిన వి.ఎస్.హెయిర్ సెలూన్‌ను ఆదివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని, ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ పై కాకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మురళీ, దేగ రాము, మక్సూద్ అలీ, ఇస్మాయిల్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

"గేమ్ టైం" బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ..
130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం నందు నూతనంగా ఏర్పాటు చేసిన "గేమ్ టైం" బాక్స్ క్రికెట్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, రాజ్ కుమార్, మక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-దుండిగల్
అడ్వాన్స్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మారయాని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్" ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ నేటి రోజులలో అడ్వాన్స్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మారాయన్నారు. చికిత్స పొందుతున్న వ్యక్తి కూడా వేగంగా రికవరీ అయ్యేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత మధుసూదన చారి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్, జయ శంకర్ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం జయ శంకర్ విగ్రహం వద్ద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో.. శ్రద్ధ గ్లోబల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించటం గొప్ప పరిణామం అని అభినందించారు.

డాక్టర్లు డి.వై.నాయుడు ఎంబీబీఎస్ ఏఎఫ్ఐహెచ్(మెడికల్ డైరెక్టర్), సౌమ్య(గైనకాలోజిస్ట్), ఉమా (ఫిజిషియన్), వెంకటకుమారి, విజయ్ భార్గవ్ (జనరల్ మెడిసియన్) స్టాఫ్ స్వప్న, సుధారాణి, సువర్ణ, అనిల్‌తో కలిసిప్రజలకుఈసీజి, బిపి, షుగర్, జనరల్ హెల్త్, గైనకలజిస్ట్, ఫిజీషియన్ సేవలు అందించారు. సుమారు 350 మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం.విగ్నేష్, జయ శంకర్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న తూము

నవతెలంగాణ-కూకట్‌పల్లి
మూసాపేట్ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, చైర్మెన్ ఎల్లేష్ యాదవ్, తూము సుధాకర్, వెంకటేష్ గౌడ్, తూము మనోజ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





పోలీసుల సేవలు వెలకట్టలేనివి

- నేరాలు అరికట్టడంలో పారదర్శకత : సీఐ అంజిరెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

నేర రహిత సమాజ నిర్మాణంలో పోలీసులు తనదైన బాధ్యతలు నిర్వర్తిస్తారని సీఐ అంజిరెడ్డి అన్నారు. ప్రజా రక్షణే ధ్యేయంగా ప్రాణాలను పణంగా పెట్టి ముందుకు సాగుతారు. తమ కుటుంబాలను కూడా పట్టించుకోకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేస్తారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం నగర శివారుప్రాంతం కావడంతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడడంలో పారదర్శకంగా ముందుకు వెళ్తాము. కొన్ని సందర్భాలల్లో విధుల్లో భాగంగా ప్రాణాలకు తెగించి అనేక సవాళ్లను ఎదుర్కోవడం జరుగుతుంది. శాంతి భద్రతలను కాపాడే విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరులకు జోహార్లు. వారి త్యాగాలు చరిత్ర పుటల్లో చిరస్మరణీయం. అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంజనీరింగ్, ఇతర విద్యా సంస్థల్లో వారంలో మూడు సార్లు డ్రగ్స్, ర్యాగింగ్, ఇతర నేరాలకు సంబంధించిన వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. నేరాలు అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలి. అసాంఘిక శక్తులను గుర్తించడంలో ప్రజలు బాధ్యతగా, అప్ర మత్తంగా ఉండాలి. శివారు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో నేరాలను గుర్తించడం సులువుగా ఉంది. క్రైం కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలి.



















పోలీసులకు అందని ఆరోగ్య భద్రత

నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రతి ఏటా అక్టోబర్21న విధుల్లో ఉన్నప్పుడు అమరులైన పోలీసుల త్యాగాలకు చిహ్నంగా వారు సమాజానికి చేసిన సేవలను కొనియాడతాం. అదేవిధంగా 24గంటలు ప్రజల భద్రతే ధ్యేయంగా పనిచేస్తున్న వారికి కష్టం వస్తే ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి. ప్రభుత్వంలో మిగతా అధికారులు, సిబ్బంది నిరసన తెలపడం, ధర్నాలు, చేయడం సమ్మెలు చేయడం, విధులు బహిష్కరించడం లాంటివి ప్రభుత్వ ఉద్యోగుల హక్కు.. సమాజం కోసం 24గంటలు పని చేస్తున్న పోలీసులకు ఆపద వస్తే ఎవరికి చెప్పుకోలేని దుస్థితి నెలకొంది. ముఖ్యంగా గత ప్రభుత్వం లో ప్రతి కానిస్టేబుల్ కు 4డీఏలు. ఒక్కొక్కరికి మూడు సరెండర్‌లు రావాలి. భద్రత లోన్స్ గత ఏడాది నుండి విడుదల కావడం లేదు. తమ జీతం నుండి ప్రతి నెల కట్ అవుతున్న ఆరోగ్య భద్రత కూడా అందడం లేదని ఈ ప్రభుత్వం తీరుస్తుందని ఆశ పడితే 9నెలలు గడుస్తున్నా అవి ఆశ గానే మిగిలాయని తమ సమస్యలపై పోలీస్ యూనియన్ నాయకులు సైతం నోరుమెదడం లేదని మండిపడుతున్నారు. ఈ ఏడాది లోపు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు విడుదల చేస్తారో లేదో..





ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రమిద కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబిత ఇంద్రారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్



నవతెలంగాణ-హయత్ నగర్

వాసవి క్లబ్ మన్సూరాబాద్ అధ్యక్షుడు మొరిశెట్టి సంతోష్ కుమార్ ఎస్ఎల్ఎం సహకారంతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు ట్రెజరర్ అంజిబాబు, సెక్రటరీ భాస్కర్, రక్తదాతలు శిరీష, స్వప్న, రాణి, రాజీవ్ కుమార్, చంద్రపాల్ రెడ్డి, విజయ్, విజయ్ కుమార్ గౌడ్, రాజీవ్ కుమార్ వాసవి క్లబ్ గవర్నర్ సూరిశెట్టి నరసింహ, వైస్ గవర్నర్ పరమేశ్వర్ గుప్తా, విజయ్, జెడ్ సి నాగేశ్వరరావు, ఆర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ మూసీ బాధితులకు అండగా ఉంటా



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్ మూసీ ఒడ్డున ఉన్న ఇండ్ల బాధితులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని జనప్రియ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి మేరకు ఆదివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉంటున్నామన్నారు. మా కాలనీ మూసీనది ఒడ్డు నుంచి దాదాపు 150 మీటర్ల దూరం ప్రహరీ గోడ ఉంటుందన్నారు. దాదాపు 280 కుటుంబాలు, 1000 మంది మధ్య తరగతి వారు నివసిస్తున్నారని తెలిపారు. అలాగే అన్ని రకాల అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. మేము ప్రభుత్వానికి ప్రాపర్టీ టాక్స్‌లు, కరెంటు బిల్లులు కడుతున్నట్టు పేర్కొన్నారు. అలాగే ఇప్పటికి కొన్ని ఇండ్ల మీద బ్యాంకు లోన్స్ కూడా కట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మా అపార్ట్మెంట్లు ఎఫ్.టీ.ఎల్ మరియు బఫర్ జోన్స్ నందు ఉన్నాయని.. ఈ అపార్ట్మెంట్లు కూల్చివేయడం జరుగుతుందని ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.

బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది...

బీఆర్ఎస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇక్కడ నివసించే కాలనీవాసులు ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని, ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందన్నారు.

నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని, నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసీ నీళ్లను తాగేవారని, రాను రాను మురికి కూపంగా మారిందని గుర్తుచేశారు. తాను ఎమ్మార్డీసీఎల్ చైర్మెన్‌గా ఉన్నప్పుడు మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020లో ప్రారంభించినట్టు తెలిపారు. మూసీ బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని, అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు .ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, ఉదయ్ గౌడ్, పులికంటి వెంకట్, పలువురు నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీజేపీ మతతత్వ రాజకీయాలను తిప్పికొట్టాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అబ్బాస్



నవతెలంగాణ- చంపాపేట్

బీజేపీ మతతత్వ రాజకీయాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి ఎండి.అబ్బాస్ సీపీఐ(ఎం) మలక్‌పేట్, యాకుత్ పుర జోన్ రెండో మహాసభ సీఐటీయూ కార్యాలయం (సంతోష్ నగర్)లో ఆదివారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి అబ్బాస్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బడా బాబుల కోసమే పని చేస్తున్నది తప్ప..పేదల కోసం ఏమీ చేయడం లేదని విమర్శించారు. మతం పేరుతో రాజకీయం చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని ఆరోపించారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకపోవడంతో గుణపాఠం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టితే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మర్చిపోతుందని విమర్శించారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో, మూసీ నది సుందరీకరణ పేరుతో పేద ప్రజలను నగరం బయటికి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థులకు స్కాలర్షిప్, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, రైతులకు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. అనంతరం మలక్‌పేట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఏం బాలు నాయక్, జోన్ కమిటీ సభ్యులుగా శ్రావణ్ కుమార్, జె. అరుణ్ అన్వర్ ఖాన్, ఎస్.స్వరూప, జి.యాదమ్మ, పి.దేవయ్య, ఎస్.యాదయ్య, అలీ అబ్బాస్, ఎం.బాలక్రిష్ణతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత వ్యాపారంలో రాణించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

నేటి సమాజంలో నిరుద్యోగ యువత వ్యాపారంలో రాణించి.. ఉపాధి అవకాశాలను కల్పించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ డివిజన్‌లోని సాయి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫొటో స్టూడియోని స్థానిక కార్పొరేటర్ బండారు మనోహర్‌తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా నిరుద్యోగ యువత వ్యాపారంలో రాణించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సాయి నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్‌తో ట్రాఫిక్ నియంత్రణకు విముక్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్పెషల్ డ్రైవ్‌తో ట్రాఫిక్ పోలీసుల పనితీరుతో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పడుతుందని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఎల్బీనగర్‌లో రోడ్లకు ఇరు వైపులా ఉన్న చిరు వ్యాపారాల వలన ప్రతి రోజు తీవ్రమైన ట్రాఫిక్ జామ్ అవుతుందని.. దానిని దృష్టి లో పెట్టుకొని స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. ఇది నిరంతరం కొనసాగుతుందని, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వ్యాపారులు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎండీ సర్వర్, ఎస్ఐ మధుసూదన్ పాల్గొన్నారు.

- విశ్వ మానవాళికి ప్రాణ వాయువు అందించేది చెట్లు
- కాంక్రీట్ జంగల్ రహిత నగరంగా అర్బన్ పార్కులకు శ్రీకారం
- మానవ ఇతిహాసంలోనే హరితహారం బృహత్తర కార్యక్రమం

ఆదరణకు నోచుకోని అర్బన్ పారెస్ట్ పార్కు



- 220 కోట్ల మొక్కలకు 5,900 కోట్ల నిధులు
- నాడు అర్బన్ ఫారెస్ట్ పార్కు ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి కేటీఆర్

కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం 2021లో రాష్ట వ్యాప్తంగా ఉన్న లక్ష అరవై వేల ఎకరాల పారెస్ట్ భూముల్లోని పట్టణ ప్రాంతాల్లో 129 అర్బన్ పారెస్ట్ పార్కుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. హరితహారంలో భాగంగా హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటి (హెచ్ఎండీఏ), తెలంగాణ అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల నిధులతో కేసీఆర్ ప్రభుత్వం మొక్కల పెంపకం, వాకర్స్, చిల్డ్రన్స్ ఆటల కోసం అర్బన్ పారెస్ట్ పార్కుల ఏర్పాటుకు నాడు ప్రణాళికలు తీసుకొచ్చింది.

విశ్వమానవాళికి ప్రాణవాయువు అందించే చెట్లని, మనిషి పుట్టుక నుంచి మరణించే వరకు అంతర్భాగామంటూ, భూమ్మీద జీవమున్న ప్రతీ ప్రాణి చెట్లతో ముడిపడి ఉందంటూ లక్షల మొక్కల పెంపకం కోసం విస్తృత కార్యక్రమం చేపట్టింది. నాడు కేసీఆర్ ప్రభుత్వం పచ్చదనం ప్రామాణికంగా పట్టణాలల్లో, గ్రామాల్లో అడవుల శాతం పెంచుటకు, పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేసింది. అందులో భాగంగా పెద్ద అంబర్‌పేట కలాన్ అర్బన్ పారెస్ట్ పార్కును ఏర్పాటు చేసింది. కానీ యేండ్లు గడుస్తున్నా ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో పాలకుల, అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. నేడు ఆదరణకు నోచుకోక వాకర్స్ లేక మూగబోయింది.

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్ద అంబర్ పేటుబలిజగూడ గ్రామ రహదారి పక్కన ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో చేపట్టిన అర్బన్ పారెస్ట్ పార్కు 2021 జులై 1న ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. ఏడవ విడత హరితహారం, మూడవ విడత పట్టణప్రగతి లో భాగంగా అర్బన్ పారెస్ట్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందని, సమిష్టిగా భవిష్యత్తు తరాలకు అందించే బృహత్తర కార్యక్రమం అని కేటీఆర్ కొనియాడారు. సీఎం కేసీఆర్ ముందు చూపు ఆలోచనతో 129 అర్బన్ పారెస్ట్ పార్కులను 650 కోట్లతో అభివృద్ధి చేయుటకు శ్రీకారం చుట్టారన్నారు. గ్రామాల్లో నర్సరీలను నెలకొల్పి హరితహారం ద్వారా పట్టణ/ పల్లె ప్రకృతి పేర్లతో మొక్కలు నాటే కార్యక్రమం ఓ గొప్ప కార్యక్రమని కొనియాడారు. నూతన మున్సిపల్, పంచాయతీ రాజ్ చట్టాలను తీసుకొచ్చి నాటిన మొక్కలు 85 శాతం పెంపకం బాధ్యత గ్రామ సర్పంచ్‌లు/ కౌన్సిలర్లదేనంటూ అంతకంటే తక్కువ శాతం నమోదు అయితే పదవుల నుంచి తొలగించే చట్టం శాసనసభ ద్వారా ఆమోదం తెచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 12, 7 69 గ్రామాల్లో నర్సరీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే గ్రామ పంచాయతీ నిధుల్లో గ్రీనరీ బడ్జెట్ ద్వారా 10 శాతం నిధులు మొక్కల పెంపకానికి వినియోగించుటకు వెసులుబాటు కల్పించిందన్నారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పార్కు ప్రజలకు పూర్తి స్థాయిలో ఆచరణలోకి రాక పోవడానికి అధికారుల నిర్లక్షమా, పాలకులదా అనేది స్పష్టత లేదు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించా లని స్థానికులు కోరుతున్నారు. యేండ్లు గడుస్తున్నా వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లల గేమ్స్ వస్తువులు, ఇతర మౌలిక వసతులు లేవని స్థానికులు వాపోతున్నారు. కానీ అందుకు విరుద్ధంగా హెచ్ఎండీఏ అధికారులు మాత్రం వాకర్స్ వస్తున్నారు. ప్రతి రోజు పార్కు ఓపెన్ చేసి ఉంటుందని చెప్పడం గమనార్హం..

అట్టహాసంగా ప్రారంభం

జులై 1, 2021న అర్బన్ పారెస్ట్ పార్కును నాటి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఎంతో హట్టహాసంగా నిర్వహించిన కార్యక్రమంలో నాటి అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, వాణీదేవి, శంభీపూర్ రాజు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్, అటవీ, పురపాలక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కానీ అర్బన్ పారెస్ట్ ప్రారభించినప్పటికీ అందుకు తగ్గట్టుగా పార్కు అభివృద్ధికి నోచుకోలేదు. వాకర్స్‌ను ఆకర్శించడంలో లోపం దాపురించిందని విమర్శలు ఉన్నాయి. ఎంతో గొప్పగా చెప్పుకున్న పార్కు నేడు ఆదరణను కోల్పోయిందని కొందరు విమర్శిస్తున్నారు.

పార్కును ప్రజలకు అందుబాటులోకి తేవాలి



అర్బన్ పారెస్ట్ పార్కులు ఏర్పాటు చేయడం వల్ల పట్టణ ప్రగతితోపాటు , పచ్చదనంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఓ ఆర్ఆర్ సమీపంలో అర్బన్ పారెస్ట్ పార్కు ఏర్పాటు చేయడం హర్షనీయం. ఇలాంటి పార్కుల వలన ప్రజలకు మంచి ఆహ్లాద కరమైన వాతావరణం చోటు చేసుకుంటుంది. పెద్ద అంబర్‌పేట కలాన్ అర్బన్ పారెస్ట్ పార్కు ఓపెన్ చేసి సుమారుగా నాలుగు సంవత్సరాలు కావస్తుంది. కానీ ఇప్పటికి వాకర్స్‌కు చిన్న పిల్లలకు అందుబాటులోకి రాలేదు. సరియైన వసతులు లేవు. పార్కు గురించి తెలుసుకుందామంటే సంబంధిత అధికారులు ఎవ్వరో తెలియదు. ఎప్పుడు చూసినా గేటుకు తాళం వేసే ఉంటుంది. పార్కు అభివృద్ధికి నిధుల ఇబ్బందిగా ఉంటే ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి ప్రజలకు త్వరగా పార్కును అందుబాటులోకి తేవాలి.

\- విద్యా విజేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్

పార్కుకు ఎప్పుడూ తాళం వేసి ఉంటుంది



ఎంతో అట్టహాసంగా ప్రారంభమైన అర్బన్ పారెస్ట్ పార్కు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో రాకపోవడంతో ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎప్పుడు తాళం వేసి ఉండడంతో ఎవ్వరిని అడగాలో కూడా తెలియదు. ఓ ఆర్ ఆర్ సమీపంలో అర్బన్ ఫారెస్ట్ పార్కు రావడంతో సమీప ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ అంతలోనే ఆసంతోషం ఆవిరైపోయింది. ప్రారంభమై నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి పార్కు అందుబాటులోకి రాలేదు. పార్కు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే చిన్నపిల్లలకు, వాకర్స్ కు పెద్దలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇలాంటి పార్క్ ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉంది. అధికారులు ఇప్పటికైనా పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తారని ఆశిస్తున్నాను.



\- బల్లెపు సతీష్ కుమార్, బలిజగూడ వాసి

రీ పబ్లిసిటి చేసి ఓపెన్ చేస్తాం

గతంలోనే పార్కును ఓపెన్ చేయడం జరిగింది. ఎక్కువగా విజిటర్స్ రావడం లేదు. మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాము. హెచ్ఎండీఏ వారు ప్లాంటేషన్ చేస్తామని చెప్పారు. పార్కు స్థలంతో పాటు ఒక బ్లాక్ ను ఇవ్వడం జరిగింది. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశాకా మరొకసారి పబ్లిసిటి చేసి వచ్చే నవంబర్ నెలలో ప్రజలకు అందుబాటులో కి తెస్తాము.

\- సాయి ప్రకాష్ (ఎఫ్ఆర్ఓ)

జనాలు వస్తున్నారు

పార్క్ ఓపెనింగ్ నుంచి జనాలు వస్తున్నారు. మా సిబ్బంది అక్కడే ఉంటున్నారు. నేను మీటింగ్‌లో ఉన్నాను, ఏదైనా సమాచారం కావాలంటే మా సిబ్బందికి ఫోన్ చేయండి అంటూ సమాధానం చెప్పారు.

\- భారతి అధికారిని (హెచ్ఎండీఏ)

కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

కాలనీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రజలందరూ కలసి మెలసి జీవించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 19వ డివిజన్‌లో ఉన్న మల్లికార్జుననగర్ కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారితో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తునట్లు తెలిపారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న అన్ని డివిజన్ల పరిధిలో ప్రజా ప్రతినిధుల, అధికారుల సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయటం జరిగిందన్నారు. అనంతరం కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే రోడ్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టాలి





సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య

నవతెలంగాణ-తుర్కయంజాల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టాలని సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం రాగన్నగూడలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో తుర్కయంజాల్ సెంటర్ శాఖ ప్రథమ మహాసభ నిర్వహించారు. సీపీఐ(ఎం) పార్టీ తుర్కయంజాల్ సెంటర్ శాఖ కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది కాంబ్లేకార్ అరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముందుగా మహాసభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు కుంచెం వెంకటకృష్ణ ఆవిష్కరించగా.. పార్టీ శ్రేణులు అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్‌లు మాట్లాడారు. ఈ వ్యవస్థలో దోపిడి, పేదరికం, నిరుద్యోగం, అసమానతలు ఉన్నంత కాలం ప్రజా పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. అలాంటి పోరాటాలకు కమ్యూనిస్టులు నాయకత్వం వహించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కమ్యూనిస్టు శ్రేణులు నిరంతరం ఆందోళన, పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతం హైదరాబాద్‌లో భాగమైన నేపథ్యంలో ఇక్కడ పెద్ద ఎత్తున జనాభా పెరిగి ఇక్కడి భూముల రేట్లు పేదలు అందుకోలేని స్థాయికి వెళ్లాయని అన్నారు. అనేక మంది ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపున ఇక్కడున్నటువంటి ప్రభుత్వ భూములను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మరియు రియల్ ఎస్టేట్ సంస్థలు, రాజకీయ నాయకులు కుమ్మక్కై కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రతి పేదోడికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలే ధ్యేయంగా కమ్యూనిస్టులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ఏం. సత్యనారాయణ, కొండిగారి శంకర్, కె.అరుణ్ కుమార్, జె. ఆశీర్వాదం, కె.వెంకటకృష్ణ, కే.శ్రీరామ్ మూర్తి, డి శ్రీధర్, ఏ.జగన్, ఎండి.జాఫర్, ఏ.మాధవరెడ్డి పగిల్ల మధుడి ప్రేమాజీ తోడే,కృష్ణకుమార్ ఎస్.యాదగిరి, రవికుమార్, పారిజాత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేం

- నాగోల్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్



నవతెలంగాణ -నాగోల్

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలను కోల్పోయిన ఎంతో మంది పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేని నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివనాగ ప్రసాద్ అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ప్రపంచమంతటా జరుపుకుంటామని తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ..ఎండ, వాన, పగలు, రాత్రి, వాతావరణం మార్పులు అనే తేడా లేకుండా కుటుంబాలతో కలిసి జరుపుకునే పండుగలను సైతం వదులుకొని ప్రజల రక్షణ, ప్రజల ఆస్తులతో పాటు ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో ముందుంటారని అన్నారు. పోలీస్ అంటే కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైన ఉద్యోగం కాదని, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో ముందు ఉంటారని అన్నారు. సంపన్నులను మొదలుకొని సామాన్యుల వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికి సహాయాన్ని కోరేది పోలీసులనేనని తెలిపారు. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే అంతర్గత శత్రువుల నుండి ప్రజలను కాపాడి భద్రత, భరోసా ఇచ్చేది సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసు లేనని అన్నారు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాలను నియంత్రించడం పోలీసుల కర్తవ్యంగా భావిస్తూ అంతర్గత భద్రతను కాపాడే పనిలో ఎంతో మంది పోలీసులు ప్రాణాలను సైతం అర్పిస్తున్నారని తెలిపారు. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడంలో ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతన ఉత్తేజాన్ని స్ఫూర్తిని నింపడమే పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశం అని అన్నారు.

101వ వసంతంలోకి అడుగిడిన వియస్ అచ్యుతానందన్

- సీఎం విజయన్ సహా పలువురి శుభాకాంక్షలు



తిరువనంతపురం : సీపీఐ(ఎం) సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి వియస్ అచ్యుతానందన్ ఆదివారం 101 వ పుట్టిన రోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో సహా పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నా ప్రియ మిత్రుడు వియస్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు అని పినరయి విజయన్ తన సందేశంలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు, మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఆయనకు ఫేస్‌బుక్‌లో శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధాప్యం లో వచ్చే ఆరోగ్య సమస్యల కారణంగా తిరువనంతపురంలోని బార్టన్ హిల్‌లో తన కుమారుడు వి ఎ అరుణ్ కుమార్ ఇంట్లో వియస్ విశ్రాంతి తీసుకుంటున్నారు. అచ్యుతానందన్ 1923 అక్టోబరు 20న అలప్పుజాలోని పున్నప్రవేంటల తరవీట్‌లో శంకరన్, అక్కమ్మ దంపతులకు అచ్యుతానందన్ జన్మించారు. 1939లో స్టేట్ కాంగ్రెస్‌లో చేరిన వియస్ 1940లో అంటే పదిహేడేళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. పున్నప్రవాయలార్ పోరాటంలో పాల్గొన్న యోధుల్లో ఆయన ఒకరు.

బిజినెస్

హైదరాబాద్ యమహా ట్రాక్ డే ఈవెంట్ విజయవంతం

నవతెలంగాణ హైదరాబాద్: ఇండియా యమహా మోటార్ (ఐవైఎం) ప్రైవేట్ లిమిటెడ్ అక్టోబర్ 20, 2024న తెలంగాణలోని హైదరాబాద్లోని చికేన్ సర్క్యూట్లో తన కస్టమర్ల కోసం ఒక విలక్షణమైన ట్రాక్ డే సందర్భాన్ని నిర్వహించింది. డైనమిక్ 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారంలో కీలకమైన ఈ ఈవెంట్, కోయంబత్తూర్, దాని పరిసర ప్రాంతాల నుండి 300కి పైగా అత్యంత ఆసక్తి కలిగిన యమహా ఔత్సాహికులు, 120 కంటే ఎక్కువ యమహా యజమానులు ఉత్సాహంగా పాల్గొనడంతో, ఇది అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ ట్రాక్ ఈవెంట్ యమహా యజమానులకు తమ సొంత యమహా మోటార్ సైకిళ్లను ట్రాక్పై నడిపే థ్రిల్ను అనుభవించే అద్భుతమైన అవకాశాన్ని అందించింది. పాల్గొనేవారు లీన్ యాంగిల్స్, హై-స్పీడ్ కార్నరింగ్, ఖచ్చితమైన బ్రేకింగ్, బాడీ మూవ్మెంట్ డైనమిక్స్ను అన్వేషించే అవకాశాన్ని పొందారు.

సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్లో 400 మంది విద్యార్థులు

నవతెలంగాణ హైదరాబాద్: సామ్‌సంగ్ ఇండియా ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ ప్రోగ్రామ్, సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్, ఉత్తరప్రదేశ్లోని గ్రేటర్ నోయిడాలో ఉన్న గౌతమ బుద్ధ విశ్వవిద్యాలయంలో 400 మంది విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సును ముగించింది. ఇది దేశానికి బలమైన భాగస్వామిగా ఉండాలనే బ్రాండ్ నిబద్ధతను పునరుద్ఘాటించింది. దేశంలోని యువతను నైపుణ్యం అందించటం, డిజిటల్ ఇండియాను శక్తివంతం చేయడం అనే దాని మిషన్లో భాగంగా ప్రభుత్వంతో కలిసి పని చేస్తోంది. గౌతమ్ బుద్ధ విశ్వవిద్యాలయం, వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఆర్.కె సిన్హాతోపాటు సామ్సంగ్, ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు హాజరైన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.

1 కోటి యూనిట్ల ఉత్పత్తి చేసిన మారుతి సుజుకి

నవతెలంగాణ హైదరాబాద్: మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ తన మానేసర్ ఫెసిలిటీలో 1 కోటి సంచి త ఉత్పత్తి మైలురాయిని దాటినట్లు ప్రకటించింది. దీనితో, మనేసర్ సదుపాయం సుజుకి యొక్క గ్లోబల్ ఆటోమొబైల్ తయారీ సౌకర్యాలలో అత్యంత వేగంగా, కేవలం 18 సంవత్సరాలలో మైలురాయిని చేరు కుంది. ఈ మైలురాయిని చేరుకోవడంపై, మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సిఇఒ మిస్టర్ హిసాషి టేకుచి మాటా డుతూ, "మేము ఈ ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నప్పుడు, మా కస్టమర్లు మాపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు. వారి నిరంతర మద్దతు కోసం మా ఉద్యోగులు, వ్యాపార సహచరులు మరియు భారత ప్రభుత్వానికి కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నానఅని అన్నారు. "మా మనేసర్ ఫెసిలిటీలో 1 కోటి సంచిత ఉత్పత్తి మార్కును దాటడం భారతదేశ తయారీ సామర్థ్యానికి మరియు 'మేక్ ఇన్ ఇండియా' యొక్క పెద్ద జాతీయ లక్ష్యం పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. స్థానిక భాగాల తయారీపై బలమైన దృష్టితో, ప్రారంభం నుండి, కంపెనీ భారతదేశంలో విస్తారమైన సరఫరా గొలుసును ఏర్పాటు చేయగలిగింది. మా పెద్ద-స్థాయి తయారీ సౌకర్యాల ద్వారా, మేము లక్షలాది మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధిని అందించగలిగాము. మా సరఫరా గొలుసు భాగస్వాములతో పాటు, భారతదేశంలో ఆటోమొబైల్ పరిశ్రమను స్వావలంబనగా మరియు ప్రపంచ "వ్యాప్తంగా పోటీగా మార్చడానికి మేము సహకరిస్తామన్నారు.

5 ఏండ్లలో 25-30% వార్షిక అప్లికేషన్ వృద్ధి లేహై యూనివర్శిటీ లక్ష్యం

నవతెలంగాణ హైదరాబాద్: యునైటెడ్ స్టేట్స్, పెన్సిల్వేనియాలోని బెత్లెహెమ్‌లోని ఒక ప్రైవేట్ రీసెర్చ్ యూనివర్శిటీ అయిన లెహై యూనివర్సిటీ, ప్రపంచంలోనే మొట్టమొదటి ఎడ్-ఫిన్‌టెక్ ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్ అయిన గ్రాడ్ రైట్ తో కలిసి నెక్స్ట్‌ఇన్‌టెక్ తొలి ఎడిష న్‌ను నిర్వహించాయి. ఈ కార్యక్రమం, భారతదేశంలో సాంకేతిక రంగాన్ని తీర్చిదిద్దటంలో నేటి ఔత్సాహిక గ్రాడ్యుయేట్ విద్యార్థుల వినూత్న స్ఫూర్తిని గుర్తించి, వేడుక చేసింది. దాదాపు 200 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల అధికంగా పాల్గొన్నారు. బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ లో తమ నైపుణ్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నర్సాపూర్, సిబిఐటి, బిట్స్ -హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విఎన్ఆర్విజెఐఈటి, మహీంద్రా యూనివర్సిటీతో సహా 20కి పైగా భారతీయ విశ్వవిద్యాలయాలు సైతం పాల్గొన్నాయి. 2024-2025 విద్యా సంవత్సరానికి నమోదు చేసుకున్న విద్యార్థులలో 10-15% పెరుగుదలతో పాటు తెలంగాణా నుండి విద్యార్థుల దరఖాస్తులలో 25-30% పెరుగుదలను లేహై విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకుందని లెహై యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ ఎడ్యుకేషన్‌కు డిప్యూటీ ప్రోవోస్ట్ మరియు నెక్స్ట్‌ఇన్‌టెక్ హోస్ట్ సబ్రినా జెడ్లికా అన్నారు.

మారుతి సుజుకి యుపిలో 12 అదనపు డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్లు

నవతెలంగాణ హైదరాబాద్: మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్) రాష్ట్రవ్యాప్తంగా 12 అదనపు డ్రై వింగ్ లైసెన్స్ టెస్ట్ ట్రాక్లను ఆటోమేట్ చేయడా నికి ఉత్తరప్రదేశ్ రవాణా శాఖతో ఒప్పందం కుదుర్చుకుంది. డిసెంబర్ 2023లో సంతకం చేసిన మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్లో భాగంగా రా ష్ట్రంలో ఇప్పటికే ఐదు టెస్ట్ ట్రాక్లలు ఆటోమేటెడ్ చేశారు. యుపి మంత్రి దయాశంకర్ సింగ్ మా రుతీ సుజుకీ కృషిని అభినందించారు. కంపెనీ కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాహుల్ భారతి మాట్లాడుతూ, ఈ ముఖ్యమైన రహ దారి భద్రతా ప్రాజెక్ట్ను కంపెనీకి అప్పగించినం దుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

వాహన ఎగుమతుల్లో 14 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన కాలంలో భారత వాహన ఎగుమతులు 14 వాతం పెరిగి 25,28,248 యూనిట్లకు చేరినట్టు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మానుఫాక్చరర్స్ (సియామ్) వెల్లడించింది. గతేడాది ఇదే కాలంలో 22,11,457 యూనిట్ల ఎగుమతులు జరిగాయని తెలిపింది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో కొంత మందగమనం చోటు చేసుకున్నప్పటికీ తిరిగి పుంజుకోనున్నాయని సియోమ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర పేర్కొన్నారు. పలు ఆఫ్రికన్ దేశాలు కరెన్సీ పతన సవాళ్లను ఎదుర్కొంటున్నాయని.. ఇవి వాహన సరఫరాలపై ప్రభావం చూపుతోందన్నారు. గడిచిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 45 లక్షల యూనిట్ల ఎగుమతులు జరిగాయి.

నిరాహార దీక్షలో హక్కుల కార్యకర్తలు

- కోర్టులో హాజరు పరచకుండా పోలీసుల తాత్సారం
- ఎస్కార్ట్ సిబ్బంది లేరంటూ కుంటిసాకులు
- ఎల్గర్ పరిషత్ కేసులో సుదీర్ఘ జైలు జీవితం



ముంబయి : ఎల్గర్ పరిషత్ కేసులో విచారణను ఎదుర్కొంటూ జైలులో మగ్గుతున్న పలువురు మానవ హక్కుల కార్యకర్తలు శుక్రవారం నిరాహార దీక్షకు దిగారు. గతంలో ఈ కేసు విచారణకు వచ్చిన మూడు సందర్భాలలోనూ పోలీసులు హక్కుల కార్యకర్తలను న్యాయస్థానం ముందు హాజరు పరచలేదు. ప్రస్తుతం తలోజా కేంద్ర కారాగారంలో ఉన్న వీరిని తగిన ఎస్కార్టుతో దక్షిణ ముంబయిలోని ప్రత్యేక జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కోర్టుకు తీసుకురావాలని న్యాయస్థానం ఆదేశించినప్పటికీ నవీ ముంబయి పోలీసులు శుక్రవారం జరిగిన విచారణకు వారిని హాజరు పరచలేదు. దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన హక్కుల కార్యకర్తలు చివరికి నిరాహార దీక్షకు పూనుకున్నారు.

జైలులో మగ్గుతున్నది వీరే

ఎల్గర్ పరిషత్ కేసులో మొత్తం 16 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో కొందరికి బెయిల్ వచ్చింది. ఒకరు చనిపోయారు. ఏడుగురు పురుషులు, ఒక మహిళ ఇప్పటికీ జైలులోనే కాలం గడుపుతున్నారు. జైలు జీవితం గడుపుతున్న వారిలో హక్కుల న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ హనీ బాబు, ఖైదీల హక్కుల కార్యకర్త రోనా విల్సన్, సాంస్కృతిక కార్యకర్తలు సాగర్ గోర్ఖే, రమేష్ గైచర్, విద్రోహి మ్యాగజైన్ సంపాదకుడు, రచయిత సుధీర్ ధావలే, గిరిజన హక్కుల కార్యకర్త మహేష్ రౌత్ ఉన్నారు. ఈ కేసులో అరెస్టయి బైకుల్లా మహిళా జైలులో ఉన్న హక్కుల కార్యకర్త జ్యోతి జగ్తప్‌ను కోర్టులో హాజరు పరిచారు.

జైలులో ఉన్న వారిని చాలా కాలంగా కోర్టుకు హాజరు పరచడం లేదని, ఖైదీలను జైలు నుంచి కోర్టుకు తరలించేందుకు అవసరమైన ఎస్కార్ట్ బృందాన్ని నియమించడం లేదని న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పడుతోందని మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. పోలీసు సిబ్బంది నియామకంపై ప్రభుత్వం కొన్ని

వైఫల్యాన్ని అంగీకరించిన మహారాష్ట్ర ప్రభుత్వం

సంవత్సరాల క్రితమే ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఎలాంటి మార్పు రాలేదు.కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు మాత్రమే ఖైదీలను అనుమతిస్తారు. కోర్టులో హాజరు పరచడానికి తీసుకెళ్లేటప్పుడు, తిరిగి జైలుకు తీసుకొచ్చేటప్పుడు కొన్ని గంటల పాటు మాత్రమే వారు బాహ్య ప్రపంచాన్ని చూడగలుగుతారు.

కోర్టు ఆదేశాలు బేఖాతరు

ఈ 16 మందిపై 'అర్బన్ నక్సల్స్' అనే ముద్ర వేసి క్రూరమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టంలోని పలు కఠిన నిబంధనల కింద కేసులు పెట్టారు. పండుగలు, ఎన్నికలు, వీఐపీల సందర్శనలను సాకుగా చూపి నిందితులను భద్రతా సిబ్బంది కోర్టుకు లేదా ఆస్పత్రికి తీసుకెళ్లలేకపోతున్నారని అధికారులు వివరణ ఇస్తుంటారు. ఇప్పటికీ జైలులో ఉన్న వారిలో గాడ్లింగ్ తన కేసును తానే వాదించుకుంటున్నారు.

ఆయనను కోర్టులో హాజరు పరచకపోవడంతో న్యాయస్థానంలో పిటిషన్‌ను సమర్పించలేదు. కోర్టులో వాదనలూ వినిపించలేదు. చివరిసారిగా జరిగిన విచారణ సందర్భంగా గాడ్లింగ్, ఇతర నిందితులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో కేసులో అరెస్టయిన వారందరినీ శుక్రవారం తన ఎదుట హాజరు పరచాలని న్యాయస్థానం ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలను పోలీసులు బేఖాతరు చేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో అంతరాయాలు

కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ సేవలకు సాంకేతిక పరమైన అంతరాయం ఏర్పడడంతో హక్కుల కార్యకర్తలను ఆన్‌లైన్ ద్వారా కూడా హాజరు పరచలేదు. వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం విఫలమవడం భారత న్యాయ వ్యవస్థలో నిత్యకృతమై పోయింది. అయినా నిందితులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారానే హాజరు పరుస్తామని అనేక రాష్ట్రాలు చెబుతున్నాయి. 'మా నాన్నగారు నాకు ఫోన్ చేశారు. కోర్టు ఆదేశాలను పోలీసులు ఉల్లంఘించినందుకు, విచారణకు తమను హాజరు పరిచేందుకు నిరాకరించినందుకు నిరసనగా తామంతా నిరాహార దీక్షకు దిగుతున్నామని ఆయన చెప్పారు' అని గాడ్లింగ్ కుమారుడు, యువ న్యాయవాది సుమిత్ చెప్పారు. కాగా నిరాహార దీక్ష వార్త విని హనీ బాబు భార్య, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆందోళన వ్యక్తం చేశారు.

నేటికీ మొదలవని విచారణ

ఎల్గర్ పరిషత్ కేసు విషయానికి వస్తే హక్కుల కార్యకర్తలు అనేక సంవత్సరాలుగా జైలు నాలుగు గోడల మధ్యే కాలం గడుపుతున్నారు. కొందరైతే 2018 మధ్య నుంచి జైలులోనే ఉన్నారు. వారి దరఖాస్తులు అనేకం అపరిష్కృతంగా ఉన్నాయి. తమకు ఈ కేసు నుంచి విముక్తి కల్పించాల్సిందిగా నిందితులు న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే వాటికి నేటికీ అతీగతీ లేదు. ఈ కేసులో రచయిత వరవరరావు, విద్యావేత్తలు ఆనంద్ తెల్తుంబ్డే, షోమా సేన్, పాత్రికేయుడు గౌతమ్ నవలఖ, న్యాయవాదులు సుధా భరద్వాజ్, అరుణ్ ఫెరైరా, హక్కుల కార్యకర్త వెర్నన్ గొన్సాల్వ్‌కు బెయిల్ లభించింది. ఈ కేసులో అరెస్టయిన 84 సంవత్సరాల క్రైస్తవ మత బోధకుడు స్టాన్ స్వామి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణకు రాకముందే ప్రాణాలు కోల్పోయారు. స్టాన్ స్వామికి కోవిడ్ సోకినప్పుడు ప్రభుత్వం సకాలంలో తగిన వైద్య సాయం అందించలేదని ఆయన న్యాయవాదులు ఆరోపించారు. అండర్ ట్రయల్స్‌గా ఉన్న హక్కుల కార్యకర్తలు సంవత్సరాల తరబడి జైళ్లలో మగ్గుతున్నప్పటికీ ఈ కేసులో నేటికీ విచారణ ప్రారంభం కాలేదు.

ఇజ్రాయిల్ దాడులపై అమెరికాకు ఇరాన్ హెచ్చరిక

ఇస్లామిక్ రిపబ్లిక్‌పై భారీ దాడులు చేస్తామని ఇజ్రాయిల్ బెదిరింపులకు పాల్పడితే అమెరికాను భాగస్వామిగా చూస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ హెచ్చరించాడు. అక్టోబరు 1 న ఇరాన్ క్షిపణి బారేజీకి ప్రతీకారంగా వాషింగ్టన్ సన్నిహిత మిడిల్ ఈస్ట్ మిత్రుడు ఏమి చేయగలడు?, ఇజ్రాయిల్ 'వాస్తవానికి ఇరాన్‌కు ప్రతిస్పందిస్తుందా' అనే దానిపై 'మంచి అవగాహన' ఉందా అని శుక్రవారంనాడు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను జర్నలిస్టులు అడిగినప్పుడు ఆయన 'అవును' అని బదులిచ్చాడు. కానీ మరిన్ని వివరాలను అందించడానికి నిరాకరించాడు.



'ఇజ్రాయిల్ ఇరాన్‌పై ఎలా, ఎప్పుడు దాడి చేస్తుంది?' అటువంటి మూర్ఖత్వానికి మద్దతును అందించడం గురించి జ్ఞానం లేదా అవగాహన ఉన్న ఎవరైనా, ఏదైనా సాధ్యమయ్యే కారణానికి తార్కికంగా జవాబుదారీగా ఉండాలని ఆరాఘ్చి శనివారం ఎక్స్ కి నొక్కి చెప్పాడు'. ఇరాన్ విదేశాంగ మంత్రి తన సందేశంలో నేరుగా వాషింగ్టన్ పేరును ప్రస్తావించలేదు. కానీ అతని పోస్ట్‌లో ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకునే ఇజ్రాయిల్ ప్రణాళికల గురించి తనకు తెలుసునని రాయిటర్స్ కథనాన్ని బైడెన్ ధ్రువీకరించాడు.

ఇరాన్‌పై సాధ్యమయ్యే దాడులకు ఇజ్రాయిల్ సన్నాహాలపై అత్యంత రహస్య గూఢచార నివేదికలు ఆన్‌లైన్‌లో లీక్ అయిన తర్వాత అమెరికా దర్యాప్తు ప్రారంభించిందని మూడు సమాచార వనరులను ఉటంకిస్తూ సీఎన్ఎన్ శనివారంనాడు రిపోర్ట్ చేసింది. శుక్రవారంనాడు టెలిగ్రామ్‌లో పోస్ట్ చేయబడిన రెండు పత్రాల్లో ఒకటి స్పష్టంగా పెంటగాన్ నేషనల్ జియోస్పేషియల్-ఇంటెలిజెన్స్ ఏజెన్సీచే తయారు చేయబడింది. ఇజ్రాయిల్ మిలిటరీ 'అక్టోబర్ 16న ఇరాన్‌పై దాడి కోసం దాదాపు కచ్చితంగా కీలకమైన సాయుధ సన్నాహాలు, రహస్య యూఏవీ కార్యకలాపాలను కొనసాగించింది' అని చెప్పింది.

రెండవ ఫైల్‌లో అక్టోబర్ 15, 16 తేదీల్లో ఇజ్రాయిలీ వైమానిక దళం నిర్వహించిన భారీ విన్యాసం గురించి వివరణ ఉంది. గత నెల్లో హమాస్, హిజ్‌బుల్లా నాయకులు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ జనరల్ హత్యలకు ప్రతిస్పందనగా అక్టోబరు 1న ఇరాన్ ఇజ్రాయిల్‌పై దాదాపు 200 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అప్పటి నుంచి, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ 'ప్రాణాంతకమైన, ఖచ్చితమైన, ఆశ్చర్యకరమైన' ప్రతీకారాన్ని అందిస్తానని బెదిరించాడు. అయితే కొంతమంది ఇజ్రాయిల్ అధికారులు అణు సౌకర్యాలతో సహా ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులకు పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం గురువారం మాట్లాడుతూ, 'మన జాతీయ ప్రయోజనాల ఆధారంగా' ప్రతీకార చర్యకు సంబంధించి దేశం 'చివరి నిర్ణయాలు' తీసుకుంటుందని అన్నాడు.

'విద్యుత్ యుగం' అగ్రగామిగా చైనా

నివేదిక

ప్రపంచ ఇంధన మార్కెట్ చైనా నేతృత్వంలోని కొత్త 'విద్యుత్ యుగం'లోకి ప్రవేశిస్తోందని, దశాబ్దం చివరి నాటికి శిలాజ ఇంధన డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) తెలిపింది. పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్ల ద్వారా బ్యాటరీలు, సోలార్ ప్యానెల్‌ల ఉత్పత్తి పెరగడంతో స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి 'అపూర్వమైన వేగం'తో పురోగమిస్తున్నదని బుధవారం ప్రచురించిన వార్షిక వరల్డ్ ఎనర్జీ ఔట్‌లుక్‌లో ఐఈఏ పేర్కొంది.

ప్రపంచంలోని అగ్ర చమురు వినియోగదారుల్లో ఒకరిగా మిగిలిపోయినప్పటికీ, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా వ్యవస్థాపించిన మొత్తం పునరుత్పాదక శక్తి సామర్థ్యంలో చైనా దాదాపు 60 శాతం వాటాను కలిగి ఉంటుందని ఐఈఏ పేర్కొంది. చైనా సౌర ఉత్పత్తి మాత్రమే రాబోయే దశాబ్దం నాటికి అమెరికా మొత్తం విద్యుత్ డిమాండ్‌ను అధిగమించే అవకాశం ఉంది. ఐఈఏ ప్రకారం, ఉక్రెయిన్, మధ్యప్రాచ్యంలోని సంఘర్షణలు ప్రపంచ ఇంధన వ్యవస్థపై ఒత్తిడిని పెంచటం వల్ల 'క్లీనర్, మరింత సురక్షితమైన సాంకేతికతల' అభివృద్ధిని వేగవంతం చేయడానికి పెట్టుబడి అవసరాన్ని బహిర్గతం చేశాయి.

"ఇందన చరిత్రలో, మేము బొగ్గు యుగం, చమురు యుగాన్ని చూశాం" అని ఐఈఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్ వివరించాడు. 'మేము ఇప్పుడు విద్యుత్ యుగంలోకి వేగంగా కదులుతున్నాం. ఇది ప్రపంచ ఇంధన వ్యవస్థ ముందుకు సాగడాన్ని నిర్వచిస్తుంది. ఇది ఎక్కువగా విద్యుత్తు స్వచ్ఛమైన వనరులపై ఆధారపడి ఉంటుంది' అని ఆయన చెప్పాడు.



గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 560 గిగావాట్ల (జిడబ్ల్యూ) కంటే ఎక్కువ పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో సహా, రికార్డు స్థాయిలో క్లీన్ ఎనర్జీ వచ్చిందని ఐఈఏ తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏటా దాదాపు 2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారని, శిలాజ ఇంధనాలపై పెట్టుబడి పెట్టే మొత్తం దాదాపు రెట్టింపు అవుతుందని పారిస్ ఆధారిత సంస్థ తెలిపింది.

"అనేక దేశాల్లో ఆసక్తిని పెంచుతున్న అణుశక్తితో కలిసి, తక్కువ ఉద్గారాల మూలాలు 2030కి ముందు ప్రపంచంలోని విద్యుత్‌లో సగానికి పైగా ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి" అని నివేదిక పేర్కొంది. అదే సమయంలో, ఐఈఏ ప్రకారం, శిలాజ ఇంధనాల కోసం డిమాండ్ ఇప్పటికీ దశాబ్దం చివరి నాటికి గరిష్ట స్థాయికి చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఎందుకంటే స్వచ్ఛమైన శక్తి విస్తరణ, సాంకేతికతలు దేశాల్లో ఏకరీతిగా లేదు.' 'క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్స్ వెనుక పెరుగుతున్న మొమెంటం' ఉన్నప్పటికీ, 2050 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారాలనే లక్ష్యంతో సాగుతున్న ప్రపంచం 'ఆ సదిశకు ఇంకా చాలా దూరంలో ఉంది' అని ఐఈఏ తెలిపింది.

నల్లబారుతున్న పత్తి రైతు

అసలే ప్రకృతి వైపరీత్యాలు

- దిగుబడిపై దిగులు
- వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న పంట
- ప్రారంభానికి నోచని సీసీఐ కేంద్రాలు
- ధర పెంచినట్టు చెప్పినా సవాలక్ష కొర్రీలు
- తక్కువ ధరకే కొంటున్న దళారులు



పత్తి రైతు బతుకు ఏటికేడు ఛిద్రం అవుతోంది. తెల్ల బంగారం పండించిన రైతు బతుకు నల్ల బారుతోంది. ఒకవైపు రైతును ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతుండగా, మరోవైపు పండించిన పంటకు ప్రభుత్వాలు మద్దతు ధర కల్పించడం లేదు. మద్దతు ధర పెంచినట్టు చూపుతున్నా.. సవాలక్ష కొర్రీలతో రైతులకు అందే పరిస్థితి కనిపించడం లేదు. సీసీఐ కేంద్రాలను ప్రారంభించ కపోవడంతో చేతికొచ్చిన కొద్దిపాటి పంటను కూడా దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దాంతో పెట్టుబడి రాకపోగా చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితి నెలకొంది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి/విలేకరులు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 3 లక్షలా 50 వేల ఎకరాలలో పత్తి సాగు చేశారు. రంగారెడ్డి జిల్లాలో లక్షా 76 వేలా 174 ఎకరాలు, వికారాబాద్ జిల్లాలో లక్షా 80 వేల ఎకరాల్లో పత్తి సాగైంది. పత్తి ఏడాదికి ఒక పంట మాత్రమే వస్తుంది. ఈ ఏడాది పంట నష్టం వాటిల్లితే మళ్లీ ఏడాది వరకు ప్రత్యామ్నాయం లేని పరిస్థితి. ప్రతియేటా లాభ, నష్టాలను చవిచూస్తున్నప్పటికీ రైతులు మాత్రం తాము నమ్ముకున్న వ్యవసాయాన్ని విడిచిపెట్టే పరిస్థితి లేదు. చావో-రేవో ఈ భూమినే నమ్ముకుని బతుకుతున్న వారిని అటు ప్రకృతి.. ఇటు ప్రభుత్వాలు వెక్కిరిస్తున్నాయి. పత్తి గింజలు విత్తే సమయంలో సకాలంలో వర్షాలు కురువకపోవడంతో భూమిలో విత్తిన గింజలు మొలకెత్తకుండా మాడిపోయాయి. దాంతో రెండు, మూడు సార్లు విత్తనాలు విత్తాల్సిన పరిస్థితి వచ్చింది. పంట చేతికొచ్చే సయమానికి వర్షాలతో నేలరాలుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి నేలరాలడంతో పాటు చెట్టుకున్న పత్తి ఎర్రబారి రంగు మారిపోయింది.

కరీంనగర్ జిల్లాలో 42,730 ఎకరాల్లో పత్తి సాగైంది. ఎకరాకు 9 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా 3,84,570 క్వింటాళ్లు (38.45వేల మెట్రిక్‌టన్నులు) రావచ్చని అధికారులు అంచనా గట్టారు. ఈ మేరకు జిల్లాలో 9 కేంద్రాల్లో కొనుగోళ్లు జరపాలని సీసీఐ నిర్ణయించింది. అయితే ఇంతవరకూ ఎక్కడా కేంద్రాలను ప్రారంభించలేదు. సీసీఐ ముందుకు రాకపోవడంతో రైతులు దళారులకు తెగనమ్ముకుం టున్నారు. జనగామలో ప్రయివేటు మిల్లుల యజమానులు పలు సాకులు చూపుతూ రూ. 500 నుంచి రూ.1000 తక్కువకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఆదిలాబాద్ జిల్లాలో పత్తి తీసి ఇండ్లలోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

మద్దతు ధర కరువు

ప్రభుత్వం పత్తికి మద్దతు ధర కింద క్వింటాలుకు రూ.7,521 నిర్ణయించింది. కానీ ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో రైతుల నుంచి దళారులు కేవలం రూ.5500కే కొనుగోలు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో దళారులు గరిష్టంగా రూ.6500, కనిష్టంగా రూ.6 వేలకే కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతుల నుంచి పత్తి సేకరించాల్సి ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభించలేదు. ఏటా పత్తి దిగుబడి ప్రారంభమయ్యే నాటికి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి ఉంచాల్సిన బాధ్యత కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులపై ఉంటుంది. ఈ ఏడాది పత్తి సీజన్ ప్రారంభమైనా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పట్ల సీసీఐ నిర్లక్ష్యం వహిస్తోంది. అక్కడక్కడ ఒకట్రెండు సెంటర్లు ప్రారంభించినప్పటికీ స్పిన్నింగ్ మిల్లర్స్ యాజమాన్యం చెప్పిన ధర తప్ప, ప్రభుత్వ మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జనగామ జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. ఇది పత్తి మిల్లుల యజమానులకు వరంగా మారింది. మరోవైపు సీసీఐ నిబంధనలూ కఠినతరంగానే ఉన్నాయి. 8శాతం తేమ ఉండి పింజ 30.5 నుంచి 29ఎంఎం ఉంటేనే కనీస మద్దతు ధర కింటాకు రూ.7521 చెల్లిస్తుంది. తేమశాతం 12గా ఉండి పత్తికి 28.5 నుంచి 27.5 ఎంఎం ఉన్న పింజకు రూ.7124 చెల్లిస్తామని చెప్పింది.తేమ ఒక శాతం పెరిగితే ఎమ్మెస్పీలో ఒక శాతం అంటే రూ.75.21 తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలో సీసీఐ కేంద్రాల్లో కనీస మద్దతు దొరికే పరిస్థితిలేదు. ప్రస్తుతం పత్తిలో 25 నుంచి 30శాతం తేమ వస్తుండగా.. సీసీఐ కూడా దీపావళి తరువాతనే కొనుగోళ్లు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. దీంతో సీసీఐ లెక్కలజోలికి పోకుండా వచ్చిన కాడికి సై అన్నట్టుగా నష్టానికి అయినా దళారులిచ్చే తక్కువ ధరకే రైతులు అమ్ముకుంటున్నారు.

పెట్టుబడి వచ్చేట్టు లేదు..

పంట సాగుకు పెట్టిన పెట్టుబడి వచ్చేట్టు లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక ఎకరా పత్తి సాగుకు సుమారు రూ.30వేల నుంచి 35 వేల వరకు అవుతోంది. ఒక ఎకరాకు పత్తి దిగుబడి 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. మంచి ధర పలికితే రూ.70 వేల నుంచి 80 వేల వరకు ఆదాయం వస్తోంది. పెట్టుబడి పోను ఎకరాకు రూ. 30 వేలు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. కానీ ఈ ఏడాది పెట్టుబడి అధికం.. దిగుబడి తక్కువ. దీనికి తోడు ధర పలుకకపోవడంతో పత్తి రైతులకు దిక్కుతోచడం లేదు. లాభాలు పక్కనబెడితే కనీసం పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే సీసీఐ కేంద్రాలు ప్రారంభించి మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఈ యేడూ అగమే..

ఎనిమిది ఎకరాలు పత్తి పంట చేసిన. మొదట్లో వానలు లేక పెట్టిన విత్తనాలు మొలకలు రాలే. రెండు, మూడు సార్లు విత్తనాలు పెట్టా ల్సి వచ్చింది. ఇక గిప్పుడేమో దినాం వర్షం కురుస్తోంది. దాంతో చేతికి వచ్చిన పత్తి నేలపాలు అవుతోంది. ఆ పత్తి తీస్తే తీసిన కూలీ లకు కూడా డబ్బులు రావు. ఏమీ చేయాలో దిక్కు తోచడం లేదు. పంట సాగుకు తెచ్చిన పెట్టుబడి తీర్చేదెట్లా. ఈ యేడూ కూడా ఆగమే అయ్యేటట్టు ఉంది. ప్రభుత్వమే నన్ను ఆదుకోవాలి.



\- రాజమోని శ్రీను, పత్తి రైతు